

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS



ఆంధ్రపత్రిక



Regd. No. H/ 506 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 194

విజయవాడ, ఆదివారం 16-10-1966 THE ANDHRA PATRIKA MORNING *** 10 పుటలు : 15 పైసలు

నాగార్జున సాగర్ కు కేంద్రం చే మరో 2 కోట్ల ఋణం మంజూరు

శ్రీ హరిబాబు పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఎన్నిక

ఏలూరు, అక్టోబర్ 15 : పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడుగా శ్రీహరిబాబు అనే రామజోగయ్య నేడు ఎన్నికయ్యారు. శ్రీహరిబాబుకు 24 ఓట్లు రాగా, ప్రత్యర్థి శ్రీ మృత్యుంజయరావుకు 20 ఓట్లు వచ్చాయి.

శ్రీహరిబాబును అభినందిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఒక

(మిగతా 2 వ పేజీలో)



ఏమి జీవితం?

"ఏముంది? విద్యార్థులూ తప్పు చేశారు. పోలీసులూ తప్పు చేశారు. ప్రభుత్వమూ కొంత సహేతుకంగా ప్రవర్తించలేదు. కొంత..."

'హిందూస్తాన్ టైమ్స్' సౌజన్యంతో

ప్రస్తుతానికి ప్రాజెక్టు పనులు ఆటంకం లేకుండా కొనసాగే అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 :

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరి రెండు కోట్ల రూపాయల ఋణాన్ని మంజూరు చేసింది.

దీనితో 1966—67 సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మంజూరు అయిన ఋణాల మొత్తం 9.24 కోట్ల రూపాయలు అయింది.

1955—56 నుంచి యిస్తున్న ఋణం ప్రస్తుతం ఋణంలో కలసి 111.45 కోట్ల రూపాయలకు పెరిగింది.

యిప్పటి ఋణానికి పాలుకు 5.75 శాతం వడ్డీ వుంటుంది.

ఇటీవల నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు సమావేశమై వెంటనే కేంద్రంనుండి ధనసహాయం అందకపోతే నవంబర్ 1 నుండి ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోవలసి వస్తుందని హెచ్చరించిన సంగతి విదితమే. ధనాభావంవల్ల ప్రాజెక్టు పనికి అంతరాయం కలిగే యెడల ప్రాజెక్టులో పనిచేసే కార్మికులను తగ్గించడానికి దశలవారీగా కార్యక్రమాన్ని రూపొందించడంకూడా జరిగింది.

ఇప్పుడీ రెండు కోట్ల రూపాయల ఋణాన్ని ఇవ్వడంవల్ల ప్రాజెక్టు పనిని ఎలాంటి అంతరాయం కలగకుండా కొనసాగించడానికి వీలవుతుంది.

ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శికి ఎన్నికల టికెట్ లభించని స్థితి

హుబ్లీ, అక్టోబర్ 15 : ప్రధానమంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా ఉన్న కుమారి (డా) సరోజినీమహిషికి లోక్‌సభకు పోటీ చేయటానికి అనుమతి లభించకపోవచ్చు.

గత ఎన్నికలలో ఆమె ధార్వార్ ఉత్తర నియోజకవర్గంనుండి అత్యధిక మెజారిటీతో ఎన్నికైంది. దేశంలో అత్యధిక మెజారిటీ వచ్చిన వారిలో ఈమె ఒకరు.

ధార్వార్ జిల్లా కాంగ్రెసు ఎన్నికల సంఘం ఈమె పేరును ధార్వార్ దక్షిణ నియోజకవర్గంనుండి పోటీచేసే వారి పేర్ల వరుస క్రమంలో ఐదవ పేరుగా పేర్కొన్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం
అసిస్టెంట్ రిజిస్ట్రార్ సస్పెన్షన్

విశాఖపట్నం, అక్టోబరు 15 : ఆంధ్రవిశ్వకళాపరిషత్తు అసిస్టెంట్‌రిజిస్ట్రారు (ఎకౌంట్స్) శ్రీ జి. సూర్యారావును ఈ నెల 11వ తేదీన విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్షులు సస్పెండ్ చేశారు.

విశ్వకళాపరిషత్తు సొమ్ము వ్యవహారాలలో లోటుపాట్లు కనబడ్డాయనే ఆరోపణపై పూర్తిగా విచారణ జరుగుతుందని రిజిస్ట్రారు ఆఫీసు వర్గంవారు భావిస్తున్నారు. (స్వ.వి.)

విజయవాడకు బియ్యం సరఫరా
ఈ నెల 16 నుంచి ప్రారంభం

బందరు, అక్టోబరు 15 : కృష్ణాజిల్లా ఆహార సలహా సంఘంచేసిన తీర్మానం ప్రకారం విజయవాడలో డిపోలకు బియ్యంసరఫరా ఈనెల 16 నుండి మిల్లులద్వారా జరుపబడుతుందని ఇది లోగడ జరిగిన పాత పద్ధతిలోనే ఉంటుందని జిల్లా సరఫరాల అధికారి శ్రీ ఎస్. బాలాజీ సింగ్ తెలియజేశారు.

ధాన్యం పట్టివేత

ఘంటసాలనుండి గుంటూరు జిల్లాకు దొంగరవాణాకు ఉద్దేశించిన 26 బస్తాల ధాన్యంను కొడాలివద్ద జిల్లా సప్లయి అధికారి పట్టుకుని అక్కడ ఒక రైస్ మిల్లుకు అప్పగించారు. (స్వ.వి.)

మెజగాన్ కేంద్రంలో తొలి యుద్ధ నౌక నిర్మాణానికి ప్రారంభం

బొంబాయి, అక్టోబర్ 15 :

ప్రభుత్వ రంగంలోవున్న మెజగాన్ నౌకా కేంద్రంలో మొట్టమొదటి భారతీయ యుద్ధ నౌక నిర్మాణానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అంకురార్పణ చేశారు.

ఈ ఉత్సవాన్ని, రక్షణమంత్రి శ్రీ చవాను జరుపవలసి ఉన్నది. అయితే ఆయన అస్వస్థత వలన రాలేని కారణంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం నిర్వహించారు.

భారతదేశానికి యుద్ధాలపట్ల ఆసక్తి లేదనీ, అయితే తనను తాను రక్షించుకునేందుకు సక్రమ చర్యలు తీసుకోవలసివున్నదని తమ ప్రసంగంలో శ్రీ నాయక్ అన్నారు. ఈ కారణంచేత 3000 మైళ్ళ తీర ప్రాంతాన్ని రక్షించుకోవటానికై పటిష్ఠమైన నౌకాదళం ఉండాలని ఆయన పేర్కొన్నారు.

స్వయం పోషకత్వ పథకంలో భారత్ యుద్ధ నౌకా నిర్మాణాన్ని ప్రారంభించటం అతి ముఖ్య ఘట్టం. యుద్ధ నౌకలను అమూల్యమైన విదేశీమారకమును ఖర్చుపెట్టి తెప్పించుకొనవలసివచ్చేది. అదీగాక దేశావసరాలకై విదేశాలపై ఆధారపడటం జరుగుతోందని ఆయన అన్నారు.

యుద్ధ నౌక నిర్మాణం కేవలము స్వదేశీ వస్తువులతోనే సాధ్యమౌతుందని తమకు తెలుసునని, అయితే ఇప్పుడు దిగుమతి చేయదలచిన వస్తువుల స్వరూప స్వభావాలు అందజేయగలిగితే మహారాష్ట్ర పారిశ్రామికవేత్తలు వాటిని ఇక్కడే నిర్మించగలరని శ్రీ నాయక్ హామీ ఇచ్చారు.

మెజగాన్ నౌకా కేంద్రం చరిత్రలో ఈ అంకురార్పణ ఉత్సవం ప్రత్యేక ఘట్టమని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ థామస్ తమ ప్రసంగంలో అన్నారు.

జలాంతర్గాముల దాడిని, విమానాల దాడిని యుద్ధ నౌకలు సమర్థంగా ఎదుర్కొనగలవు అని ఆయనవెబుతూ, మెజగాన్ నౌకా కేంద్రం చేపట్టిన విస్తృత కార్యక్రమాల గురించి వివరించారు.

భారత నౌకాదళంకొరకు మెజగాన్ నౌకా కేంద్రంలో నిర్మింపబడుతున్న మూడవ యుద్ధ నౌకలు బ్రిటిష్ నమూనాలో ఉన్న యుద్ధనౌకల స్థాయికి చెందినవని శ్రీ థామస్ అన్నారు.

ప్రస్తుతం నిర్మింపబడుతున్న యుద్ధ నౌక పొడవు 372 అడుగులు, వెడల్పు 43 అడుగులు కలిగి 30000 హార్స్‌పవర్ కలిగి ఉంటుంది.

1968 అక్టోబరులో ఈ యుద్ధనౌకనిర్మాణం పూర్తి కాగలదు. ఆ తరువాత దీనిలో వివిధ పరికరాలు అమరుస్తారు. వివిధ పరీక్షలు జరిపిన అనంతరము 1971లో ఇది భారత నౌకాదళములో చేరుతుంది.

యుద్ధనౌకల నిర్మాణానికి అవసరమైన పరికరాలను తయారుచేయటానికై ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివలన విదేశీమారకం ఆదా కావటమేగాక స్వయం సమృద్ధికికూడా వీలుకలుగుతుంది. దీనివలన భవిష్యత్తులో యుద్ధ నౌకల నిర్మాణం తేలికవుతుంది.

ఢిల్లీకి చాగ్లా రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 15 : నెల రోజుల పాటు బొంబాయిలో విశ్రాంతిపొందిన అనంతరము కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు. ఆయన ఉల్లాసంగా, ఉత్సాహంగా కనిపించారు.

న్యూఢిల్లీ రైల్వేస్టేషనులో ఆయనకు ఉన్నతాధికారులు, మిత్రులు అనేకమంది స్వాగతం ఇచ్చారు.


ప్రజల సమస్యల పరిష్కారంలో తోడ్పాటు
కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రధాని విజ్ఞప్తి: ప్రభుత్వ ఇబ్బందులు అవగాహన చేసుకోవాలని సూచన


ముజాఫర్‌పూర్, అక్టోబర్ 15 :

ప్రభుత్వం ఇబ్బందులను కాంగ్రెస్ కార్యకర్తలు అవగాహన చేసుకొని, ప్రజలుకూడా వాటిని గుర్తించేటట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విజ్ఞప్తి చేశారు.

కాగా ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి మార్గం కనుగొనడంలో కూడా చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఆమె కోరారు.

ఇక్కడ ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయ మహాసభకు ప్రధాన మంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ, సమస్యలకు ప్రభుత్వం పరిష్కారంకోసం కాంగ్రెస్ కార్యకర్తలు వేచి వుండరాదని, తమకు పట్టనట్లు వూరకొనరాదని అన్నారు. సమస్యలు ఆందోళన రూపం ధరించి, తమ వద్దకు రాయబారాలు రావడానికి ముందే ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ కార్యకర్తలు మార్గదర్శకత్వం వహించాలని ఆమె ఉద్బోధించారు.





ఆంధ్ర చేనేత పరిశ్రమ దుస్థితి
కేంద్ర మంత్రి మనూభాయ్‌షాకు నివేదన

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సహకారసంఘాల ప్రతినిధులతోను, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల కాంగ్రెస్ ప్రతినిధులతోనుకూడిన ఒక రాయబారవర్గం నిన్న ఇక్కడ కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి శ్రీ మనూభాయ్‌షాను కలుసుకొని రాష్ట్రంలో చేనేత వస్త్రాలు నిల్వలు పేరుకొనిపోవడంవల్ల లక్షలాది చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోయినదని పేర్కొంటూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

దాదాపు 10 కోట్ల రూపాయల విలువ గల్గిన చేనేతవస్త్రాలు నిల్వవున్నాయని, తమ ఆర్థిక వనరులన్నీ వీటికే సరిపోవడంచేత ఉత్పత్తిని నిలిపివేయవలసిందిగా సహకారసంఘాలు, మాస్టర్‌వీవర్లు ఒత్తిడి చేస్తున్నారని వినతిపత్రంలో తెలియజేశారు.

ముడిసరకుల ధరలు, ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్ల 5 లక్షల చేనేత కార్మికుల కుటుంబాలు పనిలేక తిండిలేక అవస్థ పడుతున్నారని వినతిపత్రంలో నివేదించారు.

వియత్నాంలో అమెరికా సేన హెచ్చింపు లేదు
రక్షణ మంత్రి మెక్ నమారా ప్రకటన

వాషింగ్టన్, అక్టోబరు 15 :

దక్షిణ వియత్నాంలోని అమెరికా సేనను తగినంతగా పెంచవలసిన అవసరం తనకేమీ కన్పించలేదని అమెరికా రక్షణ మంత్రి శ్రీ రాబర్టు మెక్‌నమారా నిన్న ఇక్కడ అన్నారు.


దక్షిణ వియత్నాంలో ఆరురోజులపాటు పర్యటన జరిపివచ్చిన అధ్యక్షుడు జాన్సన్‌తో సమావేశమైన వెంటనే శ్రీ మెక్‌నమారా పై ప్రకటన చేశారు.

వచ్చే కొంది నెలలలో వియత్నాంలో అమెరికా సేనలసంఖ్య గణనీయంగా పెరగగలదన్న వార్తలు నిరాధారమని ఆయన అన్నారు.

వియత్నాంలో ప్రస్తుతం 328000 మంది అమెరికన్ సైనికులు వున్నారని, కొరియా యుద్ధం సమయంలో కొరియాలో 327000 మంది అమెరికన్ సైనికులు వున్నారని ఆయన చెప్పారు.

అధ్యక్షుడు జాన్సన్ విలేఖరులతో మాట్లాడుతూ, వియత్నాంలో సైనికకృషి సక్రమంగా కొనసాగుతున్న దన్నారు. వియత్నాం దేశంలో శాంతిసాధన కృషిని ప్రారంభించాలంటే పరిస్థితి ఇంకా మెరుగుపడవలసి వున్నదన్నారు.

నిత్యం వీట్‌కాంగ్ దాడులకు గురిఅవుతున్న గ్రామాల రక్షణ ఎలా అన్నదే సమస్యగా వున్న దన్నారు.



ఏమి జీవితం?

"శాసనసభ్యులేనా ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు అబ్బాయి! నాయకులేనా హైకమాండ్ ఎన్నుకున్న ప్రతినిధులు!"

'హిందూస్తాన్ టైమ్స్' సౌజన్యంతో

మొదటి బాలట్ లోనే మండలికి భారత్ ఎన్నికయ్యే అవకాశం
ప్రత్యర్థులుగా పాకిస్తాన్, సిరియాల పోటీ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 15:

ఐక్యరాజ్యసమితికి చెందిన భద్రతామండలిలో స్థానానికి నెలాఖరులో జరిగే ఎన్నికలో మొదటి బాలట్ లోనే భారత్ గెలుపొందవచ్చునని భావిస్తున్నారు.

భద్రతామండలిలోని పది శాశ్వితేతర స్థానాలలో అయిదింటికి ఈ ఏడాది ఎన్నికలు జరుగవలసి ఉన్నది. జోర్డాన్ ఖాళీ చేసిన ఆసియన్ స్థానానికి భారత్‌కు ప్రత్యర్థులుగా సిరియా, పాకిస్తాన్‌లు పోటీచేస్తున్నవి.

గత డిసెంబరులో తాను మండలికి పోటీ చేయనున్నట్లు భారత్ ప్రకటించి, అప్పటి నుంచి ఐక్యరాజ్యసమితిలోను, ప్రపంచ రాజధానులలోను తీవ్ర ప్రచారం సాగిస్తున్నది. ఇంతవరకు పశ్చిమ, లాటిన్ అమెరికన్లు, ఆఫ్రికన్లు, ఆసియన్లు భారత్‌కు మద్దతు ఇవ్వగలమని ఇచ్చిన హామీనిబట్టి మొదటి బాలట్‌లోనే గెలుపొందే అవకాశం కనపడుతున్నది.

ఇజ్రాయిల్‌తో తనకుగల సమస్య కారణంగా తన అభ్యర్థిత్వాన్ని బలపరచవలసి ఉందని సిరియా ప్రచారం చేస్తున్నది. భద్రతా మండలిలో ఎప్పుడూ అరబ్‌దేశాల ప్రతినిధి ఒకరు ఉండాలన్న నిర్ణయంకూడా చేయబడినట్లు సిరియా వాదిస్తున్నది.

అయితే ఈ విషయం నిజంకాదు. తాము ప్రాంతీయ వర్గాలకు ప్రాతినిధ్యం వహించడంలేదన్న ప్రాతిపదికపై బ్రిటిష్ కామన్వెల్తు అరబ్‌వర్గాల వాదాలను ఆఫ్రికన్లు ప్రత్యేకంగా త్రోసిపుచ్చారు.

భారత్ ఇంతవరకు రెండుసార్లు భద్రతా మండలిలో సభ్యత్వం కలిగివున్నదని పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నది. ఇదికూడా నిజంకాదు. మొదటి బాలట్‌లోనే పాకిస్తాన్ అభ్యర్థిత్వం తొలగించివేయబడగలదన్న సూచన కానవస్తున్నది.

ఒక దశలో భారత్, ఇతర దేశాల ప్రతినిధులకు హర్షం కలిగించే విధంగా ఒక సూచన చేసింది. పాకిస్తాన్ కనుక ఈసారి పోటీనుంచి తప్పుకుని భారత్‌ను బలపరిస్తే, మరోసారి పాకిస్తాన్‌ను భారత్ బలపరచగలదన్నది ఈ సూచన. కాని పాకిస్తాన్ ఇందుకు తిరస్కరించింది.

సమితి సర్వప్రతినిధి సభలో రహస్య బాలట్ పద్ధతిపై ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలలో అభ్యర్థి గెలుపొందడానికి మూడింట రెండు వంతులు మెజారిటీ రావాలి. సర్వప్రతినిధి సభలో 121 మంది సభ్యులు ఉన్నారు. సభ్యులంతా హాజరయి వోటు చేసినట్లయితే భారత్ గెలుపొందడానికి 81 వోట్లు రావలసి ఉంది. ఇంతవరకు వచ్చిన వాగ్దానాలనుబట్టి భారత్ మొదటి బాలట్‌లోనే గెలుపొందగలదని విశ్వసిస్తున్నారు. అయితే ఆయా దేశాలనుంచి ఈ ప్రతినిధులకు వచ్చే ఆదేశాలపై ఈ వూహాగానాలు ఆధారపడి ఉన్నాయి. కాని లోగడ పెక్కుమంది ప్రతినిధులు తమకు వచ్చిన ఆదేశాలను ఖాతరుచేయక రహస్య బాలట్‌లో తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన సంఘటనలు జరిగాయి.

మొదటి బాలట్‌లో భారత్ గెలుపొందక పోయినా, తర్వాత వచ్చే వోట్లలోనయినా తేలికగా గెలుపొందగలదని దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా భారత్ ఇంకా తన తీవ్ర ప్రచారాన్ని కొనసాగిస్తున్నది.

శ్రీనగర్, అక్టోబర్ 15: కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుడుగా మాజీ ముఖ్య మంత్రి శ్రీ షంషుద్దీన్ నేడు ఎన్నికయ్యారు.

ఒరిస్సా కాంగ్రెసు వివాదాలు
సంజీవరెడ్డి చర్చలు ఇంతవరకు ఎట్టి ఫలితాలు సాధించ లేదట

భువనేశ్వర్, అక్టోబర్ 15 : కాంగ్రెసు అధ్యక్షుడు దూతగా ఒరిస్సా వచ్చిన శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో జరిపిన చర్చల ఫలితంగా మంత్రివర్గ ప్రతిష్టంభన తొలగించేందుకు ఎట్టి పరిష్కారమార్గం ఇంతవరకు కనుగొనబడలేదు.

పరదీప్ రేవునుసందర్శించేందుకు శ్రీసంజీవరెడ్డి నేడు బయలుదేరి వెళ్ళారు. ఆయన తిరిగివచ్చిన అనంతరము రేపు చర్చలు కొనసాగిస్తారు.


ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బీరేన్ మిత్రాతో శ్రీ రెడ్డి గంటన్నరసేపు చర్చలు జరిపారు. తదనంతరము ఇరువురు నాయకులు గవర్నరు శ్రీ ఖోస్లాను కలుసుకున్నారు.

ఆ తర్వాత ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు విజయకుమార్ పాణితో శ్రీ సంజీవరెడ్డి అరగంటసేపు సంభాషణలు జరిపారు. ఆ వెంటనే శ్రీపాణి ముఖ్యమంత్రి నివాసభవనానికి వెళ్లి శ్రీత్రిపాటీతో చర్చలు జరిపారు. సెప్టెంబరు 3వ తేదీన ఉన్న శాఖలను యథాతథంగా అట్టిపెడితే ప్రతిష్టంభన తొలగగల దన్న సూచన గురించి శ్రీ పాణి ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చించారని తెలుస్తున్నది.

ఈ సూచనపై శ్రీ త్రిపాటీ వెల్లడించిన అభిప్రాయాలను శ్రీ పాణి ఆ తర్వాత శ్రీ సంజీవరెడ్డికి తెలియజేశారు.

పరదీప్ రేవుకుబయలుదేరేముందు శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలోని అసమ్మతి నాయకుడు శ్రీ నీలమణి రవుత్రాయ్‌ని కలుసుకున్నారు. నేడు కొందరు ఉపమంత్రులుకూడా శ్రీ సంజీవరెడ్డితో చర్చలు జరిపారు.

గతరాత్రి భోజన సమయంలో ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ త్రిపాటీ శ్రీ సంజీవరెడ్డితో రెండున్నర గంటలపాటు చర్చలు జరిపారు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ వేలము ప్రకటన

ముందుమూలముగా యావన్మందికి తెలియ జేయుడమేమనగా కర్నూలు ఫారెస్టు డివిజను (ఆం. ప్ర) వెదురు కూపుల వేలములు 1966 వ వం. అక్టోబరునెల పందొమ్మిదవ (19—10—66) తేదీ బుధవారమునాడు ఉదయం 11 గంటలకు, కర్నూలుజిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణలో జరుపబడును

వివరములు జిల్లా అటవీ అధికారి, కర్నూలు నుండి తెలుసుకొనవచ్చును

టి.యన్ సూర్యనారాయణ,

కర్నూలు, 6—10—66 } జిల్లా అటవీ అధికారి, కర్నూలు

డి రాజమండ్రి కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

రాజమండ్రి :: ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు

(మరల పిలువబడినది)

రాజమండ్రినందు స్పిన్నింగు మిల్సుకు భవనములు కట్టుటకై, ఇండియా ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, [illegible]

తెలంగాణా అసెంబ్లీ సీట్లకు కాంగ్రెసు దరఖాస్తుదారులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 15 వచ్చే శాసన సభ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిత్వాలకు కోరుతూ తెలంగాణా నుంచి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసుకార్యాలయానికి దరఖాస్తు చేసిన వారి పేర్లు ఇవి

నల్గొండ జిల్లా

1 తుంగతుర్తి శ్రీయుతులు ఆది రెడ్డి రంగారెడ్డి, కనర్తి మదన్ మోహన్ రెడ్డి, ఎలిమినేని రామనరసయ్య, 2 సూర్యాపేట శ్రీయుతులు ఎరవంగు మాణయ్య, పెద్ద సంగ ప్రసంగి, వి నరసయ్య, పి గోపాలు, బొమ్మిద్దు వెంకటరాములు, 3 హుజూర్ నగర్ శ్రీయుతులు ముంద్ర నాగేశ్వరరావు, లక్కరాజు వాసుదేవరావు, 4 మిర్యాలగూడ శ్రీయుతులు గోరు లింగయ్య, చిన్న చినకృష్ణారెడ్డి [illegible]

శ్రీయుతులు ఈగూరు విస్సప్ప, ఎ దేవేంద్ర సత్తార్ రంగయ్య, బి రాఘవేంద్రరావు, కె అచ్యుతరెడ్డి, ను హమ్మద్ ఇబ్రహీం అలీ ఎం దామోదర రెడ్డి 7 వనపర్తి—శ్రీయుతులు జె కుముదినిదేవి, వి రామచంద్రారెడ్డి 8 అలంపూర్—శ్రీయుతులు జి కె [illegible] రెడ్డి, శ్రీమతి టి లక్ష్మీ సరోజినీదేవి, శ్రీ కె శ్రీనివాసరెడ్డి, బి తిమ్మారెడ్డి, టి చంద్రశేఖరరెడ్డి, జి గోవిందరెడ్డి, చల్లా రామభూపాల్ రెడ్డి, 9 కొల్లాపూర్—శ్రీయుతులు వి నరసింహారెడ్డి, కె రంగదాస్, వి వెంకటరెడ్డి, 10 గద్వాల్—శ్రీయుతులు పి ఎస్ మూర్తి, డి కె సత్యారెడ్డి, వి సదాశివరెడ్డి, 11 అమరచింత—శ్రీయుతులు [illegible] ఆదం, టి మురళీధరరెడ్డి, జయలక్ష్మీ దేవమ్మ 12 ముక్తాల్ శ్రీయుతులు [illegible] 13 కడంగల్ శ్రీయుతులు పి రాజమల్లయ్య, [illegible]

హుసేన్, సయ్యద్ రహీమ్ అలీ, మహమ్మద్ అబ్దుల్ షుకూర్ మీర్ అహమ్మదాలీఖాన్

(15) ఎల్లారెడ్డి అన్నం విశ్వనాథరావు, బి సరోజినీదేవి పుల్లారెడ్డి, కె కొండారెడ్డి, కె ఎస్ నారాయణ, ఎస్ ఆర్ వెంకటేశం, [illegible] పుల్లయ్య

(16) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బి దేవరాజన్, ఎమ్ ఆర్ శ్యామ్ రావు, టి ఎస్ సదాలక్ష్మి, పి నారాయణ, జి ఎస్ స్వామి, జె హెచ్ కృష్ణమూర్తి

(17) మేడిచల్ ఎమ్ రత్నం, సుమిత్రా దేవి, వి రామారావు, [illegible] ఆకాదేవి, డాక్టర్ ఎ ఎస్ ముత్తుస్వామి ఎమ్ శాయప్ప

ఆదిలాబాద్ జిల్లా

(1) ముధోల్ రంగారావు పట్వికర్ భీమారావుకడం, గోపిడి గంగారెడ్డి

(2) నిర్మల్ పి నరసారెడ్డి, ఎ వెంకట [illegible]

వరంగల్లు జిల్లా

ఖమ్మం జిల్లా

విజామాబాద్ జిల్లా

మహబూబ్ నగర్ జిల్లా

హైదరాబాద్ జిల్లా

కరీంనగర్ జిల్లా

మెదక్ జిల్లా

[illegible]

భారత్ కు లక్షటన్నుల గోధుమల సప్లయికి అమెరికా సమ్మతి

వాషింగ్టన్, అక్టోబర 15

ప్రస్తుతం అమలులోవున్న శాంతి కోసం ఆహారం ఒప్పందం క్రింద 65 లక్షల డాలర్ల విలువగల లక్ష మెట్రిక్ టన్నుల అమెరికా తెల్ల గోధుమలను కొనుగోలు చేసుకునేందుకు భారత్ కు అమెరికా వ్యవసాయశాఖ అనుమతి ఇచ్చింది

సవరించిన ఒప్పందాన్ని అనుసరించి 130 లక్షల టన్నుల విలువగల 2 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను భారత్ కు అమెరికా సప్లయి చేస్తుంది నేడు లభించిన అనుమతివల్ల లక్ష మెట్రిక్ టన్నులు సప్లయి అవుతాయి మిగతా లక్ష మెట్రిక్ టన్నులు కొనుగోలుకు అనుమతిని తర్వాత ప్రకటిస్తారు ఈ సవరణకు సంబంధించిన అధికారపూర్వకమైన వివరాలు ఇంకా అందలేదు ఈ వారాంతంలో గా ఈమేరకు ఒక ప్రకటన వెలువడవచ్చునని తెలుస్తోంది

—o o—

నరసింహారెడ్డి, వేలకొండ శ్రీపతిరావు, అల్లి రెడ్డి కృష్ణారెడ్డి

(9) [illegible] బండరు రాములు, ఎ మోహనరెడ్డి, అంబళ్ళ రాజారాం, ఎ నారాయణరెడ్డి, వేలకొండ శ్రీపతిరావు

(10) జగిత్యాల కసుగంటి లక్ష్మీనరసింహారావు

[illegible]

అక్టోబర్ 28 న రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల ప్రదర్శన

శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

[illegible]

రాజకీయ కుట్ర

తిమ్మారెడ్డి హెచ్చరిక

[illegible]

అక్టోబర్ 26 న తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం సమావేశం

[illegible]

గవర్నర్ కార్యదర్శి

[illegible]

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షపదవి

(1 వ పేజీ తరువాయి)

[illegible]

మాదిరెడ్డి సీతారామయ్య మృతి

[illegible]

ఆకాశవాణి

[illegible]

విజయవాడ మునిసిపాలిటీ ఉద్యోగులు కావలెను

[illegible]

(సం) బి రవీంద్రనాథ్, కార్యదర్శి

ఫుడ్ ప్రాసెసర్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ సస్పెన్షన్

హైదరాబాద్, అక్టోబర్ 14: [illegible] వద్ద జరిగిన రైలు ప్రమాదానికి బాధ్యులు [illegible] అని విచారణలో బయటపడినట్లు కనిపిస్తున్నదని, రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ చెప్పారు.

నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ శ్యామ్‌నాథ్, రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ ఎం. ఎ. రావుతో కలసి ప్రమాదస్థలాన్ని సందర్శించారు.

ప్రమాదం జరిగిన సమయంలో డ్యూటీలో వున్న అసిస్టెంట్ స్టేషనుమాస్టర్‌ను, ఇద్దరు కాబిన్‌మెనును సస్పెండ్ చేయటం జరిగిందని శ్రీ శ్యామ్‌నాథ్ చెప్పారు.

పరికరాలలో లోపంవల్ల ప్రమాదం జరగలేదని, ప్రాథమిక పరిశోధనలవల్ల తేలిందని, శ్రీ ఎం. ఎ. రావు చెప్పారు.

ఈ ప్రమాదంలో మరణించిన ఇద్దరిని గుర్తించారు. వీరిలో ఒకరు శ్రీ ఎం. కోటేశ్వరరావు, విజయనగర వాస్తవ్యుడు.

రెండవవారు మహమద్ అహ్మద్ హుస్సేన్ కుమార్, సికింద్రాబాదు వాసి.

లోక్‌సభకు 23 మంది నిమ్నజాతి అభ్యర్థులు


పి. సి. సి. కి దరఖాస్తులు దాఖలు

హైదరాబాదు, అక్టోబర్ 14: ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్ సభకు ఎన్నికకు వచ్చిన 189 దరఖాస్తుల 23 నిమ్నజాతులు, అటవిక కొండజాతులు, ఏనిమిది ముస్లిం[illegible] [illegible] మంది స్త్రీలు, 26 మంది యువకులు [illegible] ఉన్నారు.

[illegible] 1100 మంది అభ్యర్థులు 1306 దరఖాస్తులు చేశారు. అందులో 249 మంది నిమ్నజాతి, 28 కొండజాతులు, 51 ముస్లింలు, 51 మంది స్త్రీలు ఉన్నారు. 215 మంది కాంగ్రెస్ [illegible] 133 [illegible]

[illegible]

11 [illegible], మిర్యాలగూడ, ఆలేరు, ముషీరాబాద్, [illegible], జహీరాబాదు నుంచి ఏది దరఖాస్తులు వచ్చినవి. 39 విధాన సభా స్థానాలకు ఇద్దరు చొప్పున దరఖాస్తులు చేశారు.



తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకాలో ఉచ్చిలి పంపింగ్ స్కీముకు ఈ నెల 6 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం.

స్థానిక సంస్థలలో ఉద్యోగ పరిస్థితులు

దర్యాప్తు సంఘం నియామకం

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 14: రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో ఉద్యోగ పరిస్థితులను గురించి పరిశీలన జరిపి [illegible] జీతాల [illegible] వేతనాల [illegible] విషయంలో ప్రభుత్వానికి తగు సలహాలను ఇచ్చేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది.

(1) స్వతంత్ర సభ్యులు: శ్రీయుతులు జె. చొక్కారావు, (కరీంనగర్‌జిల్లా పరిషత్ అధ్యక్షుడు), పి. వీరభద్రరావు (శాసనసభ్యుడు రాజమండ్రి) వేద ప్రకాశ్ టపరియా (హైదరాబాద్ మాజీ మేయర్).

(2) యజమానుల ప్రతినిధులు: శ్రీయుతులు ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు (తూర్పు గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షుడు), డాక్టర్ నరసింహారెడ్డి (కడప జిల్లాపరిషత్ అధ్యక్షుడు) డి. వెంకయ్య (శాసన సభ్యుడు, మధిర పంచాయతీ సమితి అధ్యక్షుడు).

(3) ఉద్యోగుల ప్రతినిధులు: శ్రీయుతులు కోటగిరి వీరయ్య (ఆంధ్రా మునిసిపల్, స్థానిక సంస్థల జాతీయ కార్మిక సంఘం) పి. వి. ఆర్. రావు (ఆంధ్రప్రదేశ్ మునిసిపల్, పంచాయత్ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు), ఎ. సర్దార్ సింగ్ (మునిసిపల్ పనివారల మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షుడు సికింద్రాబాద్).

శ్రీ జె. చొక్కారావు ఈ సంఘానికి అధ్యక్షులుగాను విజయవాడలోని జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టర్ ఎక్స్ అఫిషియో కార్యదర్శిగాను వ్యవహరిస్తారు. ఈ సంఘం ప్రధాన కార్యాలయం హైదరాబాదులో ఉంటుంది. సంఘం ఏర్పాటైన మూడు నెలలలోగా నివేదికను సమర్పించవలసి ఉంటుంది.

వివిధ ప్రాంతాలలో భీమా ఏజంట్ల నిరాహార దీక్ష

బందరు, అక్టోబర్ 14: జీవిత భీమా ఏజంట్లు అఖిల భారత స్థాయిని తలపెట్టిన 'నిరాహారదీక్ష' నేడిక్కడ డివిజనల్ (యల్. ఐ. సి) కార్యాలయము ముందు జరిగింది.

ఉదయం 8 గం. నుండి రాత్రి 7 గం. వరకు సాగే ఈ దీక్షలో ఏజంట్లు వంద మంది పాల్గొన్నారు. వీరిలో బందరు, విజయవాడ, కాకినాడ, నర్సపూర్, భీమవరం, గుడివాడ, ఏలూరు, గుంటూరు, విజయనగరం, రాజమండ్రి, తణుకు, పాలకొల్లు, తెనాలి, అమలాపురం ఏజంట్లు ఉన్నారు.

హైదరాబాదు, తెనాలి, కాకినాడ, రాజమండ్రి మొదలైన వివిధ పట్టణాలలో కూడా ఏజంట్లు నేడు నిరాహార దీక్ష చేశారు.

అస్సాంలోకి భారీఎత్తున పాకిస్తానీల ప్రవేశం

రాష్ట్ర భద్రతకు ముప్పు: ప్రభుత్వ ప్రకటన

షిల్లాంగ్, అక్టోబరు 14: అస్సాంలోకి పాకిస్తానీయులు పెద్ద ఎత్తున చొచ్చుకుని వస్తున్నారని వచ్చిన వార్తలను అస్సాం ప్రభుత్వం నేడు ధృవీకరించింది.

అస్సాం ప్రభుత్వం నేడు ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ప్రభుత్వానికి అందిన వార్తలు, గత కొద్ది వారాల్లో సరిహద్దుల్లో జరుగుతున్న సంఘటనలను బట్టి చూడగా, విదేశీయులుగా దేశంనుంచి పంపివేయబడే వ్యక్తులను అస్సాంలోనికి ప్రవేశ పెట్టటానికి పాక్ అధికారులు ఒక క్రమబద్ధమైన కార్యక్రమం రూపొందించినట్లు గోచరిస్తున్నదని పేర్కొన్నది.

పూర్తిగా న్యాయ విరుద్ధమూ, అనామోదనీయమూ అయిన ఈ చర్యలను కొనసాగించడానికి పాకిస్తాన్‌లో జరుగుతున్న సన్నాహాల ప్రవర్తనం, గత కొద్ది వారాలుగా జరిపిన అక్రమ ప్రవేశాలు, దేశ భద్రతకు తీవ్ర పరిణామాలు కలుగజేయటానికై ఉద్దేశించబడినట్లు విస్పందేహంగా ప్రభుత్వానికి బుజువైనదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఆ ప్రకటనలో యింకా యిలా ఉంది: ''ఈ పరిస్థితుల్లో, మన రాష్ట్రంలోకి అక్రమంగా చొచ్చుకు వచ్చే వారికి ఏరూపంలోనైనా ఆశ్రయం, సహాయం లభించ జేయ నిరాకరించటం ప్రజల కర్తవ్యమని ప్రభుత్వం పరిహద్దు ప్రజలకు గుర్తు చేస్తున్నది. అక్రమ ప్రవేశం జరిగినట్లు గాని, ఆ ప్రయత్నం జరుగుతున్నట్లు గాని, లేక అలాంటి వారికి ఆశ్రయం ఇవ్వబడినట్లు గాని సమాచారం తెలిసిన వారు వెంటనే అధికారులకు తెలియ జేయాలి. అలా చేయకపోతే దాన్ని తీవ్రమైన నేరంగా పరిగణించి, దేశ వ్యతిరేక చర్యగా భావించి తీవ్రచర్య గైకొనటం జరుగుతుంది.

గోల్పారా జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించటానికి ప్రయత్నించిన పెద్ద బృందాలను అస్సాం సరిహద్దు గస్తీ దళం గత కొద్ది రోజులలో అటకాయించిందని అధికార పూర్వకంగా తెలియ వచ్చింది.

అస్సాం మంత్రివర్గ వ్యవహారాలు

కామరాజ్‌తో చాలిహా సంప్రదింపులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలిసికొని, ఒక గంటసేపు సంప్రదింపులు జరిపారు.

అనంతరం శ్రీ కామరాజు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, శ్రీ చాలిహా వైఖరిలో మార్పు ఏమీ లేదని చెప్పారు.

తర్వాతి చర్య ఏమిటని ప్రశ్నించగా, నేడు శ్రీ చాలిహా ప్రధాన మంత్రిని కలిసికొంటూ న్నారని, అంత వరకు వేచి ఉండ వలసిందని శ్రీ కామరాజు అన్నారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ డి. కె. బారువాతో తమకు గల విభేదాలను శ్రీ చాలిహా వివరించి, శ్రీ బారువాను మంత్రి వర్గం నుంచి తొలగించాలన్న తమ నిర్ణయాన్ని పునరుద్ఘాటించారని తెలుస్తోంది. ఇందుకు అధిష్ఠానవర్గం అంగీకరించని పక్షంలో, ముఖ్యమంత్రి పదవికి తామే రాజీనామా ఇవ్వనున్నట్లు కూడా శ్రీ చాలిహా తెలిపారు.

వర్షపాతానికి 15 మంది మృతి

జపాన్‌లో దుర్ఘటన

టోక్యో, అక్టోబర్ 14: ఉత్తర జపాన్‌లో నిన్న రాత్రి, నేటి ఉదయం కుండపోతగా కురిసిన వర్షాలకు 15 మంది మరణించారనీ ఎనిమిది మంది జాడ తెలియటం లేదనీ, నేడిక్కడ ప్రకటించబడింది.

వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబరు 14: 1966వ సంవత్సరానికి వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి నేడు ఇరువురు అమెరికన్ ప్రొఫెసరులు శ్రీయుతులు పేటన్ రూస్, చార్లెస్ బి. హగిన్స్‌లకు సమర్పించబడింది.

మండిపోతున్న మిరపకాయల ధర

వీశె ఖరీదు రు. 4 నుంచి రు. 12 కు పెరుగుదల

సర్పవరం, అక్టోబర్ 14: మిరపకాయల ధర [illegible] విపరీతంగా పెరిగిపోయింది. వీశె మిరపకాయల ధర ఏప్రిల్‌లో నాల్గు రూపాయలు ఉండగా యిప్పుడు 12 రూపాయలకు పెరిగింది.

[illegible] ఇంకా రెండు రూపాయలు పెరుగవచ్చును [illegible]. ప్రభుత్వం వెంటనే పరిస్థితిని చేతుల్లో తీసుకొని రాకపోతే సామాన్య ప్రజానీకం ఇబ్బందులకు గురి అవుతుంది.

(స్వ. వి)

గుంటూరుజిల్లా అభ్యర్థుల పరిశీలన

ఈనెల 20 న జిల్లా కాంగ్రెస్ సమావేశం

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

గుంటూరు, అక్టోబర్ 14: గుంటూరు జిల్లాలో లోక్ సభ శాసన సభ నియోజక వర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించేందుకు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం ఈ నెల 20వ తేదీన ఇక్కడ సమావేశ మవుతుందని డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కొండా నాగరెడ్డి తెలియజేశారు.

జిల్లాలోని 3 లోక్ సభ 24 శాసన సభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని కోరుతూ 150 మందికి పైగా దరఖాస్తు చేసిన విషయం చదువరులకు విదితమే. ఈ దరఖాస్తులను జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలించి ఆయా నియోజక వర్గాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రదేశ్ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేస్తుంది.

—o:o—

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, అక్టోబర్ 14: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబర్ 16 వ తేదీన, నాల్గవ పంచవర్ష ప్రణాళికలో విశాఖపట్నంలో ఉక్కుకర్మాగారం స్థాపనావశ్యకతను గురించి కేంద్రప్రభుత్వానికి నచ్చజెప్పడానికి వినూత్నంలో ఢిల్లీ వెళుతున్నారు. 18 వ తేదీన ఆయన తిరిగి హైదరాబాద్ వస్తారు.

ఉభయగోదావరి జిల్లాల దరఖాస్తుదారులు

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 14—ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీ చేయడానికి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి ఈ క్రిందివారు పి. సి. సి. కి దరఖాస్తులు దాఖలు చేశారు.

పెద్దాపురం:—ఏలేటి పద్మారావు, మహమ్మద్ ఇస్మాయిల్, కొండపల్లి కృష్ణమూర్తి.

ప్రత్తిపాడు:—తోట సూరిరాజు, వై. బాపిరాజు.

పిఠాపురం:—చెరుకువాడ వెంకటరత్నం, మల్లిపూడి శ్రీ రామ సంజీవరావు, రావు వెంకట భావనారాయణ, సీతారామస్వామి, అనే భావన్న అల్లుపల్లి నారాయణ, ముళ్ల సూర్యనారాయణమూర్తి, దొడ్డి సూర్యనారాయణ.

సంపర:—రామెళ్ల తిరుపతిరావు చెరుకువాడ వెంకటరత్నం మద్దాల సూర్యారావు స్వామి మల్లాడి దాట్ల వెంకట సూర్యనారాయణమూర్తి అప్పయ్యశాస్త్రి కొండపల్లి కృష్ణమూర్తి దొడ్డి సూర్యనారాయణ.

కాకినాడ:—దంటు భాస్కరరావు స్వామి మల్లాడి సంగాబత్తుల సత్యనారాయణమూర్తి సలగి పార్థసారథి పాడుపూడి రామమోహనరావు.

తాళ్లరేవు:—గంటిసూరమ్మ ఈతకోట సత్యనారాయణమ్మ యార్లగడ్డ రాజరత్నం యార్లగడ్డ జనార్దనరావు చంద్రమౌళీశ్వరాజా, కొప్పుఅప్పారావు రెడ్డి కోపయ్య మద్దాల సూర్యారావు ఈవివాడపల్లి సరవాల సత్తిరాజు.

అనపర్తి:—పడాల సత్యనారాయణరెడ్డి, పల్నాటి రామకృష్ణ చౌదరి మల్లిడి రామిరెడ్డి నేమూరి వెంకట సుబ్బారావు, ద్వారపూడి రాధాకృష్ణారెడ్డి.

రామచంద్రాపురం:—సంగినీడి సత్యనారాయణరావు వట్టిముచి పట్టాభిరామన్న పల్నాటి రామకృష్ణ చౌదరి మల్లిడి రామారెడ్డి, రాజా బి. రామచంద్ర రాజా చేనిపూడి బసవదేవి నాగేశ్వర వెంకటరావు.

ఆలమూరు:— ఎస్. బి. పి. పట్టాభిరామారావు, పల్నాటి రామకృష్ణ చౌదరి నరసింహేశ్వరరావు.

చెయ్యేరు:— సంగిపల్లి రామభద్రరాజా పల్లా వెంకటరావు స్వామి మల్లాడి చింతలపాటి బుచ్చి కృష్ణంరాజు.

అల్లవరం:—చికిలిగంగిసెట్టి పులుసు సంటి పెద్దనాథం. గ్రాతు వెంకన్న, యార్లగడ్డ జనార్దనరావు, బొబ్బా అప్పలస్వామి, సుబ్రాల చంద్రయ్య, పసుపులేటి వీర రాఘవులు.

అమలాపురం:— జె. సూర్యనారాయణ కుడుపూడి ప్రభాకరరావు, వాద్రేవు జగ్గరాజు, కిడుం రామచంద్రరావు, అడెప్ప సత్యనారాయణమూర్తి.

కొత్తపేట:—ముంటెన వెంకట సూర్య సుబ్బరాజు, పెనుమత్స సత్యనారాయణరాజు, వాద్రేవు జగ్గరాజు.

నగరం:— ఉండ్రు కృష్ణారావు, ఉండ్రు సుబ్బారావు, సిరిపల్లి భీమయ్య, ఉండ్రు గోపాలరావు, గద్దం మహాలక్ష్మి, లసంబంగారు, పీటి పూడి వెంకటరెడ్డి.

రాజోలు: పయనాల గన్నేశ్వరరావు, పి. సూర్యనారాయణ, నున్న నారాయణరావు, ఎనుముల బాపిరాజు.

పశ్చిమ గోదావరి

నర్సాపురం: పరకాల శేషావతారం, గొట్టుముక్కల వెంకన్న, వి. వి. నరసింహవర్మ, శ్రీమతి బి. సత్యవతీదేవి, ఎ. రాఘవరావు, జి. కేశవరావుమూర్తి.

పాలకొల్లు: ఉద్దావరాజు సూరపరాజు, చోడే సూర్యారావు, కమ్మెల సుబ్బయ్య.

ఆచంట: దాసరి పెరుమాళ్ళు, గొట్టుముక్కల వెంకన్న, తాడేపల్లి మునలయ్య, వి. వెంకన్న, జి. వైడూర్యమ్మ, గాదె వెంకటరెడ్డి, మట్టా శ్రీనివాసరావు, గంటా వీరాస్వామి, సంబూరి శ్రీనివాసరావు, చోడగిరి వెంకటరావు, ఆర్. ఏసుపాదం.

భీమవరం: నాదు వెంకట్రామయ్య కె. విజయ నరసింహరాజు, గాదిరాజు జగన్నాథరాజు. సి. శామ్యూల్.

ఉండి: గోకరాజు రంగరాజు, గొట్టుముక్కల రామచంద్రరాజు, గోకరాజు శ్రీరామరాజు, అబ్దుల్ గఫార్‌ఖాన్, గాది వెంకటరెడ్డి, దంతులూరి కృష్ణంరాజు.

పెనుగొండ: గారపాటి రామసుబ్బరాయుడు.

తణుకు: ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్, ముదిగంటి జగ్గన్నశాస్త్రి, గారపాటి సుబ్బారాయుడు.

అత్తిలి: దండు [illegible] రాజు, సేకల పిచ్చన్న, [illegible] గుడిమెట్ల వరహాలరెడ్డి [illegible]

తాడేపల్లిగూడెం: [illegible] తారం, కోడే అప్పారావు [illegible]

ఉంగుటూరు: [illegible] సి. ఎ. పి. మూర్తిరాజు [illegible] సారథి.

దెందులూరు: [illegible] ఎస్. రామమోహనరావు, పి. శామ్యూల్.

ఏలూరు: ఈతల [illegible] మాల్ వెంకటనారాయణ [illegible] కమ్మెల సుబ్బయ్య [illegible] పి. శామ్యూల్.

గోపాలపురం: [illegible] మల్లపూడి రాజేశ్వరరావు [illegible]

కొవ్వూరు: అల్లూరి [illegible] సూరత్ల బేగ్.

పోలవరం: [illegible] కొండ హనుమంతరావు [illegible] యణమూర్తి, [illegible] మొదలురామిరెడ్డి.

చింతలపూడి: [illegible] మంటలపాటి సత్యనారాయణ [illegible] రామదాసు, మంగళీశ్వర [illegible] నారాయణమూర్తి, [illegible] శ్రీనివాసరావు, జి. [illegible] మూర్తి.

జెనీవా ఒప్పందం ప్రకారం వియత్నాం సమస్య పరిష్కారం

కంబోడియా సూచన: ఇండో-చైనా దేశాల తటస్థ్యాన్ని గుర్తించాలని సిహనౌక్ విజ్ఞప్తి

నాంఫెన్, అక్టోబర్ 14: వియత్నాం సమస్యను జెనీవా ఒప్పందం ప్రకారం పరిష్కరించాలని కంబోడియా అధినేత ప్రిన్స్‌నరోదమ్ సిహనౌక్ నిన్న ఇక్కడ సూచించారు.

వియత్నాం సమస్యపై తన విధానం ఇదేనని, జెనీవా ఒప్పందంలో పొందుపర్చిన ప్రకారం ఇండోచైనాలోని దేశాల ప్రాదేశిక సమగ్రతకు, శాంతికి ఖచ్చితమైన గ్యారంటీ ఉండాలని ఆయన భారతీయ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్‌తో, సిహనౌక్ నిన్న సుమారు గంటసేపు సంభాషణలు జరిపిన సందర్భంలో వియత్నాం సమస్యపై తన వైఖరిని వివరించారు.

వియత్నాంలో ప్రస్తుత పరిస్థితికి అమెరికాదే బాధ్యత కాగలదని ఉత్తర, దక్షిణ వియత్నాంలోని యావన్మంది ప్రజలకు డాక్టర్ హోచిమిన్ (ఉత్తర వియత్నాం అధ్యక్షుడు) ఏకైక నాయకుడని, ఆగ్నేయాసియాలో చిన్న దేశాలను కమ్యూనిజం మింగివేస్తే ఆ తప్పు చైనాదికాదని, అమెరికాదే అపుతుందని ఆయన అన్నారు.

భారత ఉపరాష్ట్రపతితో తాను జరిపిన సంభాషణలను ప్రస్తావించి వియత్నాంలో ప్రస్తుతానికి ఉద్రిక్తతను సడలించి పెద్ద యుద్ధానికి దారితీయకుండా తగు చర్యలు గైకొనాలని ఉభయులూ అభిప్రాయపడ్డారని [illegible]

[illegible] శాంతి [illegible] అభిప్రాయాలు ఒకేవిధంగా ఉన్నవని శ్రీ సిహనౌక్ ప్రకటించారని వారికి చెప్పారు.

అంతర్జాతీయంగా కొన్ని సమస్యలపై పూర్తి ఏకాభిప్రాయం [illegible] అభిప్రాయాలు వ్యక్తమైనాయని [illegible] ప్రాయాలు వ్యక్తపరిచారని ఉన్నాయన్నారు.

భారత రాష్ట్రపతి తరపున శ్రీ జకీర్ హుస్సేన్, తనను భారత్ సందర్శించవలసిందిగా ఆహ్వానించారని సిహనౌక్ తెలిపారు.

కంబోడియా, భారత్‌లు పరస్పరం విద్యావేత్తలను, రాజకీయవేత్తలను, వివిధ రంగాలలో నిపుణులను పంపించుకోవడముద్వారా స్నేహ సంబంధాలను పటిష్ఠం చేసుకోవాలని ఇద్దరు నాయకులు అభిప్రాయపడ్డారు.

డాక్టర్ జకీర్ హుస్సేన్ పర్యటన సమాప్తి

కంబోడియాలో డాక్టర్ జకీర్‌హుస్సేన్ మూడురోజుల పర్యటన నిన్న ముగిసిన, సందర్భంలో ఆయన గౌరవార్థం ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ విందుచేశారు.

భారత ఉపరాష్ట్రపతి పర్యటన ఆసియా దేశాల సౌభ్రాతృత్వాన్ని పెంపొందించగలదని, శాంతికి దోహదపడగలదని శ్రీ సిహనౌక్ పేర్కొన్నారు. డాక్టర్ జకీర్‌హుస్సేన్ కంబోడియా ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నేడు ఇక్కడనుండి సింగపూర్ వెళతారు.

డాక్టర్ జకీర్ హుస్సేన్ సింగపూర్ రాక


సింగపూర్, అక్టోబరు 14: భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ కంబోడియా రాజధాని నాంఫెన్ నుండి నేడిక్కడకు వచ్చారు. ఆయన సింగపూర్‌లో మూడురోజుల పాటు వుంటారు.

సింగపూర్ రిపబ్లిక్‌గా అవతరించిన తర్వాత ఇక్కడకు వచ్చిన భారత ఉన్నతాధికారులలో డాక్టర్ జకీర్ హుస్సేన్ ప్రథములు.

డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు సింగపూర్ [illegible] ఘన స్వాగతం ఇచ్చారు. [illegible]

సింగపూర్ రిపబ్లిక్ అధ్యక్షుని భవనానికి డాక్టర్ జకీర్ హుస్సేన్‌ను తీసుకువెళ్ళారు.

షిల్లాంగ్, అక్టోబర్ 14: మిజో కొండలలో బిలెర్ లంగ్లైరోడ్‌పై తెంజాల్ వద్ద ఈ నెల12 వ తేదీన 15 మంది మిజో తిరుగుబాటుదారులు భద్రతా దళాలకు లొంగిపోయారని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలిసింది.



గంటల పంచాంగం

శ్రీ పరాభవనామసం. ఆశ్వయుజ శు. విదియ: 1966 సం. అక్టోబరు 16 ఆదివారం తిధి: విదియ: రా. 12.44 విశాఖ: రా. 8.55, వర్జ్యం: రా. 12.44 మొదలు 2.16 వరకు.

1966 సం. అక్టోబరు 17 సోమవారం తిధి: చవితి రా. 11.1, అనూరాధ: సా. 7.49, వర్జ్యం: రా. 1.19 మొదలు 2.54 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ పరాభవనామసం. ఆశ్వయుజ శు. విదియ
ఆదివారం

ఇంకో రైలు ప్రమాదం

—:o:—

మొన్న బుధవారం రాత్రి సౌత్ సెంట్రల్ రైల్వేలో ఇంకో రైలు ప్రమాదం జరిగింది. ఇది పూనా—వాస్కో ప్రమాదం వంటిదికాదు. రైల్వేశాఖ ఉపమంత్రి చెప్పినట్లు దీనికీన్నీ, మిరజ్ దగ్గర జరిగిన ఆ ప్రమాదానికీన్నీ తేడావుంది. మిరజ్ దగ్గర జరిగిన ప్రమాదం విధ్వంసక చర్య అంటున్నారు. బుధవారం రాత్రి సికింద్రాబాదుకు 20 కిలోమీటర్ల దూరంలో ఘట్కేశ్వర్ వద్ద జరిగిన ప్రమాదం "మానవ వైఫల్యం" వల్ల జరిగిందని కేంద్ర ఉపమంత్రి పేర్కొన్నారు. ఇప్పుడు ఈ రెండు ప్రమాదాలు గురించిన్నీ దర్యాప్తులు కొనసాగుతూ ఉన్నాయి. అవి పూర్తి అయితేనప్పుడుగాని ఈ ప్రమాదాలను గురించిన కారణాల వివరాలు తెలియరావు.

కాని ఈలోగా మాత్రం ఒక్కటి చెప్పుకోవచ్చు. ఇప్పుడు మిరజ్ దగ్గర జరిగిన ప్రమాదం ఘోరమైనదా, ఘట్కేశ్వర్ వద్ద జరిగిన ప్రమాదం తీవ్రమైనదా అన్న ఆలోచన పద్ధతే సరైనది కాదు. ఒక్క రైలు ప్రమాదం జరగడం అన్నదే ఇక్కడ విషయం కాని, ఆ ప్రమాదం యొక్క తీవ్రతలు సమస్యకాదు. ఆ రకమైన ఆలోచనా పద్ధతే పనికిరాదు. రైల్వేలలో ప్రమాదాలు, ముఖ్యంగా ప్రయాణీకుల బళ్ళకు జరిగే ప్రమాదాలు, అల్పమైనవైనా తీవ్రమైనవైనా, ప్రయాణం చేసే జనంలో ఒకే రకమైన మనస్తత్వాన్ని సృష్టిస్తాయి. ఆ ప్రమాదాలు ఒక దాని తర్వాత ఒకటి జరిగినప్పుడు ప్రజలలో ప్రయాణ భయం మరీ అధికం అవుతుంది. రైల్వేవారి సామర్ధ్యం పట్ల కూడా ప్రజలలో శంక ఏర్పడుతుంది.

ఇప్పుడు ఘట్కేశ్వర్ ప్రమాదానికి రైల్వే సిబ్బంది వైఫల్యం ప్రధాన కారణంగా చెప్పబడుతున్నది. కేంద్ర ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ విలేఖరులతో గోష్ఠిలో ఈ ప్రమాదానికీన్నీ, అజ్మీర్‌లో జరిగిన ప్రమాదానికీన్నీ ఉన్న పోలికలను పేర్కొన్నారు. ఒక పట్టాలమీద ఒక బండీ నిలబడి ఉండగా, ఇంకో బండీ దానికి ఎదురుగా వచ్చి, ఆ నిలబడి ఉండిన బండీని కొట్టుకోవడం — ఇక్కడ ప్రధాన విషయం. ఘట్కేశ్వర్ ప్రమాదంలో ఆ నిలబడి వున్న బండీ శాఖ పక్క లైనులోకి మళ్ళించబడి వున్న బండి ఈ ప్రమాదం "బ్లాంక్"గా కటిపోయి ఉండవలసిందిగాని. అదే ఒంటరిగా ఉన్న బండీ అయితే. పరిస్థితి ఇంతో ఇంకో విధంగా వేరుగా ఉండి ఉండేది. అందువల్లనే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన కట్టుదిట్టాలు రైల్వేవారు ఎప్పుడో చేసి ఉండవలసింది.

శ్రీ శ్యామ్‌నాథ్ చెబుతున్నదాన్నిబట్టి అజ్మీర్ ప్రమాదం జరిగిన అనంతరమే "ట్రాక్ సర్క్యూట్ సిస్టమ్" ఏర్పాటు చెయ్యాలన్న నిర్ణయం జరిగినట్లు విశదం అవుతున్నది. ఈ సంవత్సరం 100 ముఖ్యమైన స్టేషన్లలోను, వచ్చే సంవత్సరం ఇంకో 200 స్టేషన్లలోను ఈ ఏర్పాట్లు జరగగలవని ఆయన అన్నారు. ఇది మంచి నిర్ణయమే అయితే ఇటువంటి నిర్ణయాల అమలు విషయంలో ఆలస్యం ఎంత మాత్రం పనికిరాదు.

ఇక్కడ ఒక విషయాన్ని కూడా ఆలోచించవలసి ఉంది. దేశంలో ముఖ్యమైన క్రాసింగ్ స్టేషన్లు చాలా ఉన్నాయి. ఈ అన్ని స్టేషన్లలోను ఇటువంటి 'సిస్టమ్'ను ఏర్పాటు చెయ్యాలన్నదే రైల్వేవారి లక్ష్యం అని ఇప్పుడు తెలుపబడుతున్నది. అయితే ఈ పని అంతా పూర్తి అయ్యేలోగా ఈ రకమైన ప్రమాదాలు మళ్లీ జరగవని లేదు. ఇప్పుడు తేల్పవలసింది ఈ "సిస్టమ్" లేనప్పుడు ఈ రకం ప్రమాదాలను నివారించడం ఎట్లాగు? అన్నది. సిబ్బంది లోపం వల్ల ప్రమాదం జరగడం ఇది మొదటిసారి కాదు. కాబట్టే ఈ విషయాన్ని గురించి రైల్వే అధికారులు గట్టిగా ఆలోచించవలసి వస్తున్నది. సిబ్బందిలో లోపం అంటూ ఏర్పడడానికి కారణాలు ఏమిటి? సిబ్బంది తక్కువ కావడం, పని ఎక్కువ కావడమునా? లేక సిబ్బంది అజాగ్రత్తయా? ఈ రెండూ కూడా లోపాలే; ఈ లోపాలను కూడా తొలగబెట్టుకునేందుకు మార్గాలను అన్వేషించడం అవసరం అని వేరుగా చెప్పవలసిన పని లేదు.

—:o:—

గోవాలో బియ్యం కొరత

ఆంధ్ర, మైసూరు కేంద్రాలకు బండోద్కర్ విజ్ఞప్తి

పంజిమ్, అక్టోబర్ 14: వెంటనే గోవాకు బియ్యం సరఫరా చేయవలసిందిగా కోరుతూ, గోవా, డయ్యూ, డామన్ ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బండోద్కర్ కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్ర, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాశారు.

ఆంధ్రప్రదేశ్‌కు గోవా అధికారి ఒకరు వెళ్ళి చర్చలు జరిపినందున ఆంధ్రప్రదేశ్ 500 టన్నుల బియ్యాన్ని పంపుతున్నది. కేంద్ర ప్రభుత్వంగూడ 400 టన్నుల బియ్యాన్ని పంపుతున్నది. మరో 500 టన్నుల బియ్యం సరఫరా నౌక మరో రెండురోజులలో తీసుకు రాగలదని భావిస్తున్నారు.

రెండురోజుల నుండి గోవాలో కార్డులు గలవారికి అక్టోబరులో మొదటిపక్షం రోజులకు మాత్రమే బియ్యం కోటాను ఇస్తున్నారు.

కేంద్రం వాగ్దానం చేసినదానికన్నా చాలా తక్కువగా బియ్యం సరఫరా చేస్తున్నందున గోవాలో ఇలా కొరత ఏర్పడింది.

—o:—

సంజీవయ్యకు మూడు ప్రాంతాల ఆహ్వానం

హైదరాబాదు, అక్టోబర్ 14: కర్నూల్ నుంచి లోక్‌సభకు పోటీ చేయటానికి ఢిల్లీ పెట్టుకొన్న కేంద్ర పరిశ్రమల మంత్రిని, మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, తిరుపతి నియోజకవర్గాలనుంచి పోటీచేయమని ఆయన మిత్రులు ఆహ్వానించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం యూనియను ఆకులకు అభ్యర్థుల జాబితాను ఖరారు చేస్తుందని, తెలుస్తున్నది.

వియత్నాం: భారతదేశం

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ ద్వారా వియత్నాంతో భారతదేశానికి సంబంధం అంటూ ఏర్పడివుంది. దీనిని బట్టి ఆసియా సమస్యలలో భారతదేశం ఆసక్తి యొక్క స్వరూపం ఏమిటో తెలుసుకోవచ్చు. అయితే ఈ సంబంధము, యీ ఆసక్తి భారత ప్రభుత్వాన్ని కొంత ఇరుకున పెడుతున్నాయి. శాంతికోసం భారత ప్రభుత్వం చేస్తున్న, చేయదలచుకున్న కృషికి ఆవి ఆటంకాలు అవుతున్నాయి. ఎందుచేతనంటే యీ కంట్రోల్ కమిషన్‌వంటి అంతర్జాతీయ సంఘాల భవితవ్యము ఎట్లా వుంటుందో ఎవ్వరూ చెప్పలేకుండా వున్నారు.

ఇప్పుడు ఈ కంట్రోల్ కమిషన్ వ్యవహారాన్నే తీసుకుచూద్దాము. వియత్నాంలో యుద్ధం సాగుతున్నది. భారతదేశం యీ కంట్రోలు కమిషన్ పనిచేస్తూ వుండవలసిందే నంటున్నది. వియత్నామీలకు మాత్రం యీ కమిషన్‌పట్ల పెద్దమన్నన ఏమీలేదు. ఉత్తర వియత్నాంవారు ఇప్పటి పరిస్థితులలో ఈ సంఘం సరిగ్గా పనిచేయడం సాధ్యమా అని కూడా అంటున్నారు.

పాశ్చాత్యరాజ్యాలు ఏమంటున్నవి చూస్తే అవతలివారు అంటున్న దానికి, వీరు అంటున్న దానికి అట్టే తేడా ఏమీ కన్పించదు. ఈ సంఘం కార్యకలాపం దాదాపు స్తంభించిపోయింది అని వీరు అంటున్నారు. దాని ప్రయోజనాన్ని గురించి వీరైనా ఉన్నతంగా భావిస్తున్నారా అంటే, అది ఏమీ కన్పించదు.

ఈ కంట్రోలు కమిషన్‌లో కెనడాకు సభ్యత్వం ఉంది. ఇంతవరకు కెనడా యీ సంఘాన్ని రద్దుచేద్దాము అని సూచన చేయలేదు. కాని ఈ సంఘం పనిని క్రమబద్ధం చేయడానికి మాత్రం కెనడా పనిచేస్తున్నది. ఈ కమిషన్ బ్రతికి వుండాలి అంటూవుంటే, అప్పుడు యీ సంఘం దక్షిణ వియత్నాం చేస్తూవున్న ఫిర్యాదుల విషయమై పట్టించుకోవి, వాటిసంగతి ఏమిటో అధికంగా చూడవలసి వుంటుంది అని అమెరికా వారు అంటున్నారు. సంఖ్యగా యీ ఫిర్యాదులు వియత్నాంలోని విస్సైన్య ప్రాంతం అతిక్రమణలను గురించి వస్తూ వున్నాయి. వాటిని గురించి యీ కమిషన్ విచారించాలి అని అమెరికావారి వాదం.

ఈ అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు భారతీయుడు. ఆయన దక్షిణ వియత్నాం చేసే ఫిర్యాదులను గురించి విచారణ చేయడం సాధ్యం కాదంటున్నారు. ఆయన ఇందుకు చెప్పే కారణం ఇది. ఫిర్యాదులు చేయడం ఒకటి, ఆ ఫిర్యాదులను విచారించగల సాక్ష్యాన్ని తీసుకు రావడం ఇంకొకటి. సైగాన్ ప్రభుత్వం వట్టి ఫిర్యాదులతో సరిపెట్టుకోవడం ఆ ఫిర్యాదులను విచారించేందుకు తగిన సాక్ష్యాన్ని గూడా తీసుకు రావాలి. కంట్రోల్ కమిషన్ అధ్యక్షుడు అంటున్న మాట ఇది.

ఇటు ఈ వ్యవహారంలో ఇటు పాశ్చాత్య రాజ్యాలు, అటు పోలెండు భారతదేశాన్ని ఆడిపోసుకుంటూ వుండటం జరుగుతూవుంది. దక్షిణ వియత్నాం ఫిర్యాదుల సంగతి పాశ్చాత్య రాజ్యాలు ప్రస్తావిస్తే, ఉత్తర వియత్నాం ఫిర్యాదుల సంగతి పోలెండు ప్రస్తావిస్తుంది. ఈ రెండురకాల ఒత్తిడుల మధ్యను భారత దేశం నలిగిపోతున్నది.

ఇప్పుడు యీ పరిస్థితిలో భారతదేశం ఒక్క మాట చెబుతున్నది. వియత్నాంలో నిస్సైన్య ప్రాంతంపై అమెరికావారు విమాన దాడులను ఆపితేనే తప్ప, యీ వ్యవహారంతో అసలు వియత్నాం పరిస్థితిని కుదుట పరచడం విషయంలో ఏమి చేయడానికి లేదని భారత దేశం అంటున్నది.

ఇందుకు పాశ్చాత్య రాజ్యాలు ఇచ్చే సమాధానం చెబుతున్నాయి. ఉత్తరవియత్నాం వారు శాంతిని కోరుతున్నారనిపించేటంత వరకు అమెరికా సాగిస్తున్న విమానాల దాడులు ఆగడం అంటూ కాని, ఆపడం అంటూ కాని జరగదు. ఈ శాంతికి షరతుగా అంగీకరించాలని మేము అనడంలేదు. మేము తుకమ్మైన షరతులలోనే శాంతిని కుదుర్చుకుందాము అంటున్నాము అంటున్నారు అమెరికావారు.

పోతే ఇప్పుడు ఈ కంట్రోల్ కమిషన్ వ్యవహారాన్ని గురించి భారతదేశం కెనడాల మధ్య నిజమైన అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయని సైగాన్‌నుంచి వస్తూవున్న వార్తల వల్ల విదితం అవుతూ వున్నది. అదే విధంగా కెనడా, పోలెండుల మధ్య సంబంధాలు ఈ సంఘంలో పెద్ద చెప్పుకో దగినట్లుగాలేవంటున్నారు.

ఈ విభేదాలను పురస్కరించుకొని భారత ప్రభుత్వం, కెనడా ప్రభుత్వాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిచినట్లు తెలియ వస్తున్నది. వియత్నాంలో నిస్సైన్య ప్రాంతాన్ని నిస్సైన్య ప్రాంతంగా వుంచవలసిందేనని. అక్కడ యుద్ధ సంబంధమైన చర్యలు ఏవీ జరగరాదని భారత దేశం పట్టుబడుతున్నది. ఇది సాధ్యం కావాలి అంటే అమెరికావారు విమాన దాడులను ఆపాలి అన్నదికూడా భారతదేశంవాదంలో ఒక అంశం. ఒక్కసారి ఆ నిస్సైన్య ప్రాంతంపై అమెరికావారి విమానాలుదాడులు చేయడం ఆపివేస్తే, అప్పుడు సమిష్టి పరిశీలక బృందాలను ఆ ప్రాంతానికి పంపించి, వారిచేత ఆ ప్రాంతంలో ఏమిజరుగుతున్నదీ పరిశీలన చేయించి, ఆ ప్రాంతంలో శాంతికి భంగం కల్గకుండా చేయ దానికి వీలవుతుంది. భారతదేశం చేస్తున్న వాదం యొక్క స్వరూపం సంక్షిప్తంగా ఇది అని అంటున్నారు.

భారతదేశం చేసిన యీ సూచన ఉత్తరవియత్నాంకు నచ్చలేదు. ఆ ప్రభుత్వం యీ వ్యవహారంలో కంట్రోల్ కమిషన్‌కు ఏ విధంగాను తోడుపడటంలేదు. అంతేకాదు. కంట్రోల్ కమిషన్‌వారి పర్యవేక్షక బృందాలకు ఉత్తర వియత్నాం వారు ఏవిధమైన సౌకర్యాలను కూడా కల్పించడం లేదు. ఫిర్యాదులుఅంటూ వచ్చినప్పుడు అవి నిజమో కాదో తేల్చుకునేందుకు తగిన దర్యాప్తు జరగాలి కదా? అందుకు కూడా ఉత్తరవియత్నాం ఆమోదించడంలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ కంట్రోల్ కమిషన్ పట్ల ఉత్తరవియత్నాం ఇదివున్నాఒకటే, పోయినా ఒకటే అనే ధోరణిలో వ్యవహరిస్తున్నది. ఈ కమిషన్ పూర్తిగా పాశ్చాత్య రాజ్యాలు ఎట్లాచెబితే అట్లా వినేరకం అన్న భావంతో కూడా ఉత్తర వియత్నాం వ్యవహరిస్తున్నది.

ఈ సంఘంలో పోలెండు సభ్యుడు అంటూ ఒకడు ఉండబట్టి కొంతనయంగా వున్నది గాని, లేకపోతే ఇంకా అధ్వాన్నంగా వుండేదని ఉత్తర వియత్నాం ధోరణిగా కన్పిస్తుంది.

అయినా ఇంతమాత్రం చేత ఈ సంఘం ప్రశాంతమైనదని అనుకోవాలి సహాయం చేయడము, అవసర సౌకర్యాలు కల్పించడము అవసరమని ఉత్తరవియత్నాం అనుకోవడంలేదు. నిరాకరిస్తున్నది.

ఈ కష్టాలతోపాటు ఇంకో ప్రధానమైన కష్టంచేత కూడా యీ కంట్రోలు కమిషన్ అమితంగా బాధపడుతున్నది. అది డబ్బు బాధ. ఈ కమిషన్ ఖర్చులకు గాను తాము చెల్లించవలసిన డబ్బును చైనావారు ఇంత వరకు ఎప్పుడూ చెల్లించలేదు. ఆ ఖర్చులు మరీ పెరిగి పోతున్నాయి.

* * *

ఢిల్లీలో జరుగనున్న మూడు విబంధ రాజ్యాల అధినాయకుల సమావేశంలో "ఎజెండా" అంటూ ఏమీ వుండదని ముందు అన్నారు. కాని ఇప్పుడు ఏదో ఒక ఎజెండా వుంటుందని విశదం అవుతూవుంది 'ఎజెండా' అంటూ లేకుండా పని ఎట్లా జరుగుతుంది! ఈ సమావేశంలో మూడు రాజ్యాలు — భారత దేశము, ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియాలు పాల్గొంటున్నాయి. ఆయా సమస్యలపై యీ మూడు రాజ్యాల ఉమ్మడి అభిప్రాయాలు ఏమిటో వ్యక్తం చేయవలసి వుంటుంది కదా! అంతేగాక ఏహో కొన్నివిషయాలపై ఉమ్మడి ప్రకటన ఈ రాజ్యాలు జారీ చేయవలసి వుంటుంది. ఇందుకోసం అయినా ఒక ఎజెండా అంటూ వుండటం అవసరం.

ఇప్పుడు యీ జరిగే సమావేశంలో వియత్నాం సమస్యపెద్దగా చర్చకువస్తుంది. ఇందులో అనుమానం ఏమీ లేదు. అప్పుడు యీ అధినాయక సమావేశం పట్ల ఉత్తరవియత్నాం వైఖరి ఎట్లా వుంటుంది?

ఢిల్లీలో దౌత్యవర్గాల ద్వారా తెలుస్తూ వున్నదాన్ని బట్టి ఉత్తర వియత్నాం వారు యీ సమావేశం పట్ల ఎంతో పున్నతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ వున్నట్లు తెలుస్తూ వుంది. అయితే ఇందులో ఆరాటం లేదని కాదు. అందువల్ల అతిఆశ పెట్టుకొనేవారు వుంటే, వారికి ఇది అంకుశంగా పనిచేయవచ్చు.

ఉత్తరవియత్నాం ఇప్పుడు వాంఛిస్తూ వున్నది ఒక్కటంటే, ఒక్కటే విషయం. అది అమెరికావారు దాడులు, దళాలతో వియత్నాంనుంచి వైదొలగిపోవాలి అన్నది. అటువంటిమాట ఎక్కడ ఎవరు చెబితే, అక్కడ మాత్రమే ఉత్తరవియత్నాం ఆసక్తిని చూపిస్తుంది.

ఇప్పుడు ఉత్తర వియత్నాం, ఫ్రెంచి అధ్యక్షుడి మాటలను పత్తాసుచేసుకుంటున్నది. ఆ ఫ్రెంచి అధ్యక్షుడు వియత్నాం నుంచి అమెరికా సైన్యాలు తొలగి పోవాలని కోరివున్నారు. ఇంకా వియత్నాం విషయం ఏమిటో ఫ్రెంచివారికి తెలియదా అని వీరు ప్రశ్నిస్తూ వుంటారు. ఫ్రెంచివారికి వియత్నాంతో వున్న సంబంధం జగద్విదితం అవునా, కాదా అని ప్రశ్నిస్తూ వుంటారు.

అందువల్ల ఇప్పుడు ఢిల్లీలో జరిగే విబంధ అధినాయక సమావేశం ఉత్తర వియత్నాంను గురించి, శాంతికోసం మంతనాలకు దిగవలసిందిగా విజ్ఞప్తి చేస్తే ఆ విజ్ఞప్తిని ఆ దేశం పాటిస్తుందనడానికి ఇప్పుడు కారణం ఏమీ కన్పించడం లేదు. ఈ మూడు దేశాలుకలిసి చేసే సూచనలను తాము ఆలోచిస్తాములని ఉత్తర వియత్నాం వారు అనవచ్చు. అంతే గాని వియత్నాం సమస్యను ఒక్క దెబ్బతో పటాపంచలు గావించే మంత్రదండం లాగా పరిష్కరించేసే ఎత్తు ఈ సమావేశం పట్ల ప్రదర్శించవలసిన పరిస్థితి ఏమీ ఉత్పన్నం చేయడం లేదు.

ఢిల్లీలో జరిగే ఈ సమాలోచనలలో అమెరికా వారికి వుండే ఆసక్తిని గురించికూడా కొందరు ప్రస్తావిస్తున్నారు. ఈ సమావేశం వలన కొత్త సూచనలు ఏవున్నా వస్తే, వాటిని అమెరికా పరిశీలించగలదని కూడా అంటున్నారు.

ఇప్పుడు యీ మూడు దేశాల ప్రభుత్వాలలోనూ ఏ ఒక్క ప్రభుత్వానికి గాని లేక మూడు ప్రభుత్వాలకు కలిపి గాని, వియత్నాంనుంచి అమెరికావారిని తొలగిపొమ్మని చెప్పగల తాహతు లేదు. అసలు ఈ ప్రభుత్వాలు ఆస్థితిలో లేవు. తక్కిన రెండు దేశాలసంగతి ఎట్లావున్నా, భారతదేశం మాత్రం అట్లా అనదు. అందుకు కారణం వుంది. అప్పుడు యుద్ధం ఆగడం భారత్‌కు ఇష్టమే, కాని దక్షిణ వియత్నాంనుంచి అమెరికా సైన్యాలు పూర్తిగా తొలగ వలసిన అవసరం వున్నట్లు భారత దేశం భావించడం లేదు. వియత్నాంలో యుద్ధాన్ని ఆపడం, శాంతి సమాలోచనలకు ఉపక్రమించడం ఈరెండు పనులకు ముందు అమెరికా వారు ఉత్తర వియత్నాంపై విమాన దాడులను ఆపాల కోరడం ఈ మూడు దేశాలతో కూడి సమిష్టి ప్రకటన చేయడం బాగుంటుందని ఢిల్లీలోని విధాన విజ్ఞేతలు అనుకుంటూ వుండవచ్చు.

ఉత్తర వియత్నాంపై అమెరికా వారి విమాన దాడులకు వ్యతిరేకంగాను, వాటి నిబ్బుదలకు అనుకూలంగాను ఆఫ్రేషియా రాజ్యాల జనాభిప్రాయం సమీకరణం చెందడంకోసం రష్యా ఆసక్తి వహించివుంది. ఇందుకోసం అప్పుడే సమితిలో ఆఫ్రికా ఆసియా రాజ్యాలలో ఇందుకు అనుకూలంగా తన కార్యక్రమాన్ని రష్యా ప్రారంభం చేసివుంది. ఫిలిప్పైన్స్‌లో 7 రాజ్యాలసమావేశం సంగతి ఒకటి వుంది. దాన్ని చూసి రష్యాకు ఇప్పుడు యీ తొందర పుట్టుకు వచ్చింది. ఈ 7 రాజ్యాల సమావేశం పట్ల భారతదేశం పెద్ద అనురక్తి చూపడం లేదు. ఈ మనిలా సభలో పాల్గొంటున్న రాజ్యాలన్నీ దాదాపు ఉపగ్రహ రాజ్యాలు కావడమే ఇందుకు కారణం అంటున్నారు. ఈ వ్యవహారంలో ఆ రాజ్యాలు తెచ్చిపెట్టే గొప్ప పరిష్కార మార్గాలు ఏమీ వుండవు. పైగా వియత్నాంలో అమెరికా విధానాన్ని బలపరచడం కోసం యీ మనిలా సమావేశం ఏర్పాటు అవుతున్నట్లు అనుమానించేవారు కూడా కొంతమంది వున్నారు. ఈ మనిలా సభ ఆలోచన దురదృష్టకరంఅని భావించే నిపుణులు కూడా లేకపోలేదు.

శ్రీ ప్రకాశ్ చంద

ప్రజల సమైక్యతే దేశ రక్షణకు పెట్టనికోట

చవాన్ ప్రకటన: ఆర్థిక పారిశ్రామిక రంగాలలో పురోగతి ముఖ్యమని వివరణ

జాన్‌పూర్, అక్టోబర్ 14: ప్రజల ఐక్యమత్యమే దేశరక్షణకుపెట్టనికోటవంటిదని రక్షణ మంత్రి శ్రీ వై.బి. చవాన్ పేర్కొన్నారు.

1962 చైనా దురాక్రమణ జరిపినప్పుడు గత సంవత్సరం పాకిస్తాను దురాక్రమణ జరిపినప్పుడు ప్రజలు అత్యంత సమైక్యతతో వ్యవహరించారని, ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలపరిష్కారంలోగూడ ఇట్టి సమైక్యతనే ప్రజలు ప్రదర్శించాలని, నిన్న ఇక్కడ జరిగిన ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ రక్షణమంత్రి ఉద్ఘాటించారు.

వివిధ భాషలు మాట్లాడే ప్రజలు, వివిధ నమ్మకాలుగల వర్గాలు ఉండటంచేత దేశంలో సమైక్యతాభావం లేదని చైనా పాకిస్తానులు భావిస్తున్నాయని శ్రీ చవాన్ అన్నారు.

సైన్యంలో అధికారులుగాను, సైనికులు గాను చేరిన యువకులు ప్రదర్శించిన ధైర్య సాహసాలు చూసి గర్విస్తున్నామని శ్రీ చవాను పేర్కొన్నారు.

రక్షణ పటిష్ఠత అంటేపెద్దసైన్యంవిమానదళం సముదాయం ఉండటం అనేభావం ప్రజలలోవిశేషంగాఉంది. అది సరికాదు. రక్షణ సన్నాహం అంటే ఆర్థిక, పారిశ్రామిక సాంకేతిక రంగాలను పటిష్ఠంచేయటం అని రక్షణ మంత్రి స్పష్టంచేశారు.

యుద్ధాలు రెండు సేనలమధ్య జరిగేవి కావు. రెండు దేశాలమధ్య జరిగేవి. ఎక్కువ పటిష్ఠంగా ఉన్న దేశం యుద్ధంలో జయిస్తుందని ఆయన వివరీకరించారు.

పాకిస్తాను, చైనాలమధ్యగల స్నేహాన్ని ఆయన ప్రస్తావించి తమ దేశం ఇస్లాంరాజ్యమని పాకిస్తాను భావిస్తోందని, అట్లాగే కమ్యూనిస్టు కూటమికి నాయకత్వంవహించాలని చైనా ప్రయత్నిస్తున్నదని, శ్రీ చవాను అన్నారు. భారత్‌పై ఇద్దరికి ద్వేషం ఉండటమే ఆ రెండు దేశాల మైత్రికి కారణం. మూడో దేశం పై ద్వేషంతో ఏర్పడిన మైత్రి వారి మధ్య ఎక్కువకాలం నిలువదు. 1962లో భారత్‌ను, పోయిన సంవత్సరం ఇండోనేసియానుకూల్చదోయాలని చైనా ప్రయత్నించింది. అట్లాగే పాకిస్తానును కూల్చదోయాలని ఎప్పుడో ఒకప్పుడు ప్రయత్నిస్తుంది అని శ్రీ చవాను హెచ్చరించారు.

విద్యార్థి కోరికలపై అధికారుల నిర్లక్ష్యమే ఆందోళనకు మూలం

భారత విశ్వవిద్యాలయాల విద్యార్థి ప్రతినిధుల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 14: విద్యార్థుల కోర్కెలపట్ల అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబించటంచేతనే విద్యార్థులలో యిప్పుడున్న అశాంతికి కారణమని 15 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి ప్రతినిధులు నేడు యిక్కడ జరిగిన ఒక సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేశారు.

భారత విశ్వవిద్యాలయాల విద్యార్థి జాతీయ సంఘం జరిపిన 2 రోజుల సమావేశంలో వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపట్ల ఆలక్ష్యంగా వ్యవహరించాలని విద్యార్థులు కుట్రలుపన్నుతున్నారన్నది అబద్ధం అని వారు ఖండించారు.

వివిధ ప్రాంతాలకుచెందిన విద్యార్థి ప్రతినిధులు ఆ యా ప్రాంతాలలో జరిగిన సంఘటనల గురించి వివరించారు. విద్యార్థుల కోర్కెలన్నీ నిర్లక్ష్యంగా వ్యవహరించటం, విద్యార్థులపట్ల అధికారులు, ముఖ్యంగా పోలీసులు వ్యవహరించిన తీరువల్లనే యీ ఆందోళనలు చెలరేగినవని వివిధ ప్రతినిధులు పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితిపై ఛాత్ర రాజకీయ పార్టీలకు మొత్తంమీద పట్టి ప్రభావం లేదని విద్యార్థులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.

అయితే ఉత్తరప్రదేశ్‌లో మాత్రం రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాజకీయపార్టీలు విద్యార్థి ఆందోళనకు ప్రోత్సాహం యిస్తున్నారనిగూడ యీ ప్రతినిధులు అన్నారు.

రేపుకూడా యీ సమావేశం జరుగుతుంది. నేటి సాయంత్రం విద్యార్థి ప్రతినిధులు విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘం అధికారులను కార్యదర్శులను కలుసుకొని విద్యార్థుల ఆందోళనపై చర్చలు జరిపారు.

విద్యార్థులకు చెందిన వ్యవహారాలలో విద్యార్థి సంఘాలను తప్పనిసరిగా సంప్రదించే సాంప్రదాయాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. పరీక్షలుజరిపేపద్ధతిలో లోపాలను తొలగించాలని, ఉపకారవేతనాలను యివ్వటంలో ఆలస్యం చేయరాదని వారు కోరారు.

జీవిత బీమా ఏజెంట్ల నిరాహార దీక్ష

మద్రాసు, అక్టోబరు 14: తమకు రావలసిన కమీషన్ చెల్లింపులలో జాప్యం జరుగుతున్నందుకు, ఏజంట్ల ప్రతినిధులను పాలసీల రోజు మార్పులలో జాప్యం కలుగుతున్నందుకు నిరసనగా జీవితబీమా సంస్థకు చెందిన 30 మంది ఏజెంట్లు నేడు నిరాహారదీక్ష చేశారు.

బాడ్జీలు ధరించిన యీ ప్రదర్శకులు మద్రాసులోని 14 అంతస్తుల జీవితబీమా సంస్థ భవనం ముందు బైఠాయించారు.

నైనిటాల్, అక్టోబరు 14: ఇక్కడకు 26 మైళ్ళ దూరంలోవున్న ఒక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నిన్న బస్సులపై రాళ్ళు రువ్వి, రెండు బస్సులకు నష్టం కలుగజేశారు.

రాజస్థాన్ కాంగ్రెసు ఎన్నికల సంఘం

అధికారవర్గం అభ్యర్థి గెలుపు

జైపూరు, అక్టోబరు 14: రాజస్థాన్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలో ఖాళీ ఏర్పడిన స్థానానికి నేడు జరిగిన ఎన్నికలో రాష్ట్ర ప్రజాసంబంధాలశాఖ మంత్రి శ్రీ హరిదేవ్ జోషి 104 వోట్ల మెజారిటీతో విజయం సాధించారు. అసంతృప్తివర్గం ప్రతినిధి శ్రీ సంపత్‌రాయ్‌కు 38 వోట్లు రాగా, శ్రీ జోషికి 142 వోట్లు వచ్చాయి.

రాజస్థాన్ కాంగ్రెసు సంఘం సభ్యులు 212 మందిలో 212 మంది యీ సమావేశానికి హాజరయ్యారు.

లేఖలు

థైచుంగ్ నేటివ్-1 పంట

అయ్యా!

కొన్ని దినపత్రికలు, కొందరి మాటలు విని మేము కూడ గవర్నమెంటు వారి పిలుపు మేరకు థైచుంగ్‌నేటివ్ – 1 విత్తనాలు కొని పూర్వము ను అంటే సాధారణముగా 20 బస్తాలు పండే పంటకంటే, ఇప్పుడు ఎక్కువగా కృషిచేసిన 25 బస్తాలు దాకా పండగల ఈ చేలలో పూర్వము మేము వ్యాప్తి పంటలు చేసి పెట్టు పెరిగి పెట్టుబడికన్నా 150 రూపాయలు ఎక్కువ పెట్టుబడి పెట్టి ఎకరాకు 20 బస్తాలు పంట దిగుబడి ఇచ్చింది. సాధారణముగా ఈ ప్రాంతములో దాళ్వా లేపు రైతాంగము ఆ చేలలో ఒక్లే పిల్లిపెసర, మినుము, పెసర మొదలగు పంటలు, అధికముగా అనుమునియా పర్చేయు, యూరియా వంటి క్రిమిసంహారక ఎరువులు వేయుటవలన భూమినందలి ఉత్పత్తి శక్తి తగ్గి 100 రూపాయలు విలువ గల సహజ ఎరువులను అంటువేసిన గాని, పండదు. దీని మూలముగా సాధారణ పంటకన్నా 250 రూపాయలు అధిక పెట్టుబడి పెట్టి రాత్రింబవళ్ళు అవిరామముగా కృషి చేసి ఎకరం మనము సామాన్యముగా పండించు పంట మాత్రమే పండును. చివరకు ఈ ధాన్యమును మా ప్రాంతములో వ్యాపారులు ఎవ్వరూ ఖరీదు చేయడములేదు. ఈ ధాన్యము కూడా మరపట్టించి అన్నం వండుకొన్నచో ముద్ద ముద్దలుగా ఉండునని జనిచి కూలీ జనం కూడా ఈ ధాన్యంను పట్టుకు వెళ్ళుటలేదు. ఈ ధాన్యం ఎలా వినియోగపడునో తెలియక థైచుంగ్‌నేటివ్ పండించిన రైతాంగము సతమతమవుతున్నారు. అనేక రకములుగా ఈ థైచుంగ్ నేటివ్—1 పంట గురించి ప్రచారములు చేసిన, నేషనల్ సీడ్ కార్పొరేషన్‌వారు, ఉద్యాన్యమును రైతుల వద్ద నుంచి విడుదల జరిగే విధము కూడా తెలియ చేయాలి. లేకున్నచో అనేక ప్రయాసకోర్చి, అత్యధిక పెట్టుబడితోసామాన్య పంట పండిన ఈ థైచుంగ్ నేటివ్—1 విడుదల కానిచో రైతు పూర్తిగా నాశన మవగలడు. అధిక దిగుబడి గల ఈ పంటను పండించినచో దేశంలో ఈ నాడు చెలరేగుతున్న ఆకలి మంటల జ్వాలలను అరికట్టగలమని భావించిన నేషనల్ సీడ్ కార్పొరేషన్ వారు, ఈ పంటను పండించుటవలన భూమి సారమును తగ్గించి, ప్రస్తుతము దిగుబడి అవుతున్న ధాన్య సంపదకే భంగము కల్గించిన ఈ థైచుంగ్ నేటివ్—1 పంటను ఈ ప్రాంతములో రద్దుచేయాలి. గడ్డి కూడా తక్కువగా అయ్యే ఈ పంటవలన పశువులకు కూడా అవస్థలను కల్పించుచున్నాయి. ఈ పంటనే ఇంకొక రెండు మూడు సంవత్సరాలు పండిస్తే ప్రస్తుతమున్నట్లు మనుష్యులేకాకుండా, పశువులు కూడా ఆకలితో మాడి చావవలసినదే! నేషనల్ సీడ్ కార్పొరేషన్ వారు ఇకనైనా స్థానికమైన పంటల పైనే పరిశోధనలు జరిపి మంచి ఫలిత మిచ్చే పంటల విత్తనములను వ్యాప్తికి తేవాలి. ప్రస్తుతము థైచుంగ్ నేటివ్—1 పూర్తి అధికమైన నష్టమునకు గురియైన రైతుల నుంచి ఆ భూములపై వచ్చు పన్నులు చేయకూడదని ప్రభుత్వము వారు ఆజ్ఞాపించినచో కొంత కాకపోయినా కొంతైనా రైతులు ఈ తాకిడికి తట్టుకో గలరు.

ప్రభుత్వమువారు వెంటనే ఈ విషయములో కృషి చేసి ఆవరాయింక కర్తవ్యం విషయంలో ప్రత్యక్షించి థైచుంగ్ నేటివ్—1 పంటను పండించి తీవ్రమైన నష్టమునకు గురియైన కష్టములకు పేరు పేరునా దయచేసి ఉదారంగా ప్రభుత్వము వారు తగిన ప్రయత్నించుచున్నా ఆ నష్టపరిహారం ఇచ్చి రైతాంగమును ఆదుకోవాలి. దీని విషయంలో గ్రామ్యముందు పాలు ప్రయత్నించు చేయుగలరని భావిస్తు న్నాను.

(వరంగలు జిల్లా) కృష్ణారావు (తాలూకా) కొత్తపల్లి మధ్యాహ్న వివరం
మున్నంగి, జిల్లా కొత్తలూరు

* * *

ఖాదీ బోర్డు కార్యకర్తల దుస్థితి

అయ్యా!

ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ గ్రామోద్యోగ బోర్డు క్రింద పని చేయుచున్న కార్యకర్తలు దాదాపు 1500 మంది వరకు గలరు. ఈ కార్యకర్తలలో ముఖ్యముగా ఖాదీ కమీషన్ నుండి బోర్డుకు ట్రాన్స్‌ఫర్ అయినవారును, మిగలా వారు బోర్డు వారిచే నియమించబడిన వారును గలరు. ఆంధ్రప్రదేశ్‌లో ఖాదీ బోర్డు 1962 సంవత్సరం 3వ తేదీన ఏర్పడినది. ఈ కార్యకర్తల ప్రస్తుత వేతనం నెం 1కి 75 రూపాయలు మాత్రం. ఈ కార్యకర్తలకు ఒక స్కేలు గాని, భత్యము గాని లేక ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వములో వేతనము పొందుచున్న జవానుల స్థాయికి కూడా పని జీతము లేక పోవుట మిక్కిలి విచారకరము.

ఈ 1500 మంది కార్యకర్తల జీతముల విషయమై ఈ రోజు వరకు రాష్ట్ర ప్రభుత్వము వారు గాని ఖాదీబోర్డులో వున్న ఉన్నతాధికారులు గాని పట్టించుకొన కుండుట మిక్కిలి విచారకరము. ఈ సంస్థలో యున్న ఉన్నతాధికారులు కొందరు సంస్థకు నష్టము వచ్చుచున్నదని సాకులు చెప్పుచు జీతములను పెంచకుండా కార్యకర్తలకు నిరుత్సాహము కలుగ చేయుట మిక్కిలి విచారకరము. సంస్థలో నష్టము వచ్చినచో సదరు సంస్థకు నష్టము ఏ విధముగా వచ్చుచున్నదో తెలిసి కొని సదరు నష్టమునకు బాధ్యులైన అధికారులను శిక్షించ వలెను గాని కార్యకర్తల వేతనములను పరిష్కరింపకుండుట మిక్కిలి విచారకరము. ఈ మధ్య బోర్డుకు ఇవ్వవలసిన గ్రాంట్సు కూడా ఇవ్వక పోవుటచే సంస్థ కాలంగా పనులు స్తంభించి పోయినవి. కార్యకర్తలకు జీతములు కూడా లేవు. గాన పై పరిస్థితులు అన్నియు గమనించి కార్యకర్తల వేతనములు పరిశీలించ గలందులకు ప్రార్థించుచున్నాను.

(వేంపాడు) శ్రీపాద శ్రీరామమూర్తి

* * *

గుంటూరు స్టేడియం

అయ్యా!

గుంటూరులోని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్టేడియమునకు గాను ఏర్పరచిన 'రాఫిల్' చీట్ల తీసే తేది టికెట్ల మీద 26—1—1966 గా అచ్చు వేసియున్నది! దానిని తర్వాత పొడిగించిరి. దాదాపు గండు నెలలు క్రితము అప్పటి గుంటూరు జిల్లా కలెక్టరు త్వరలోనే 'డ్రా' జరుగునని తెల్పిరి. ఇంతవరకు అది జరుగలేదు. త్వరలో జరుగునని టికెట్లు కొన్నవారు ఆశించు చున్నారు.

(గుంటూరు) ఒక శ్రేయోభిలాషి.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు: అక్టోబరు 16 ఆదివారం తిధి మంచిది. రాత్రి 8—55 గంటల వరకు నక్షత్రంమంచిదికాదు. తరువాతమంచిది 17 సోమవారం—తిధిమంచిదికాదు. రాత్రి 7—49 గంటలవరకు నక్షత్రం మంచిది తరువాత మంచిదికాదు. ప్రయాణాలకు అక్టోబరు 16 ఆదివారం తిధిమంచిది. రాత్రి 8–55 గంటలవరకు నక్షత్రం మంచిదికాదు. (ఉత్పాతయోగం మంచిదికాదు) తరువాత మంచిది (మృత్యుయోగం మంచిదికాదు) 17 సోమవారం తిధి మంచిదికాదు. రాత్రి 7 49 గంటలవరకు నక్షత్రం మంచిది. (మానసయోగం మంచిది) తరువాత మిగాన్యం (పద్యయోగంమంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మ దిన ఫలం: అక్టోబరు 16—వృత్తి వ్యాపారాల్లోఅప్పుడప్పుడు వ్యయ ప్రయాసలకు గురి అయినా, దానికి తగిన ప్రతి ఫలం లభించగలదు. ఆర్థిక వ్యవహారాలు సంవత్సరం ప్రారంభంలో కంటే సంవత్సరాంతంలో బాగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వ్యాపారంలో సమయానికి కొంత మంది మిత్రుల సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగా ఉంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

16–10–1966 ఆదివారం

(శక సం. 1888 ఆశ్వయుజమాసం 24)

మేషం

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. సాంఘిక కార్యక్రమాలకు అనుకోని మార్పులు వస్తాయి. శుభ కార్యాల విషయంలో కొత్త సమస్యలు తలయెత్తగలవు. అశ్వినీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

ఈ దినంమీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు. సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. ప్రయాణాల్లో శ్రమకలుగుతుంది. మృగశిరా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

మీ ఆలోచనలు మీకే కాకుండా మీ మిత్రులకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. వ్యాపారంలో ముఖ్యంగా ఉపయోగించగల సంభాషణలను జరుపగలరు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. దైవ కార్యాలు నెరవేరతాయి. సోటీరాలలో గౌరవం బాగా ఉంటుంది. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

ఈ దినం మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లభించగలవు. శుభకార్యం విషయంలో అనుకూల వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. మఖా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

మీ స్వంత పనులకంటే ఇతరుల వ్యవహారాల్లో శ్రద్ధ చూపించవలసివస్తుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. హస్తా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

తుల

ఫలితంమాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధు మిత్రులను కల్సుకొంటారు. విశాఖా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

ఈ దినం కూడా బాగాఉండదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి ఇది సమయంకాదు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

ధనుస్సు

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తి చేయడం మంచిది. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు శ్రమ మీద నెరవేరతాయి. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

కొన్ని వ్యవహారాల్లో మీ కంటే పెద్దవాళ్ళు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలించగలవు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

ఈ దినం మీ కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాల్లో నూతన పరిచయాలు ఏర్పడగలవు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతోష కరమైన వార్తలను వింటారు. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం

కొన్ని వ్యవహారాల్లో మీరు దూరదృష్టితో ప్రవర్తించినా, అది ఇతరులకు తెలుసుగానే వస్తుంది. ఎవరిని గుడ్డిగా నమ్మి వ్యవహారించడం తగదు. ప్రయాణాల్లో శ్రమకు గురి కాగలరు. రేవతి నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

— మొ ఎస్

మహబూబ్ నగర్‌లో ఉన్ని ఉత్పత్తి మిల్లు

ఉన్ని పారిశ్రామికుల సమ్మేళనంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) మహబూబ్‌నగర్, అక్టోబర్ 14: మహబూబ్‌నగర్‌లో త్వరలో ఉన్ని ఉత్పత్తి మిల్లు ఒకటి ప్రారంభించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు.

రాష్ట్రప్రభుత్వం కృషి ఫలించితే ఆంధ్రప్రదేశ్‌లో అదే మొదటి ఉన్ని ఉత్పత్తి మిల్లు అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ఉన్ని పారిశ్రామికుల, గొర్రెల కాపరుల సమ్మేళనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ, ఈ మిల్లును స్థాపించడానికి రూ. 24 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా ...

... మాట్లాడుతూ, గొర్రెలను మేపుకొనడానికి ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాల ప్రభుత్వం భూములు పట్టాలు ఇవ్వాలని సూచించారు.

... గొర్రెల కాపరులు వున్నారని వారు విద్యావిషయకంగా ఆర్థికంగా, సాంఘికంగా, సాంస్కృతికంగా ఎంతో వెనుకబడి వున్నారని, హరిజనుల కంటే వారిస్థితి అధ్వాన్నంగా వున్నదని ఆయన చెప్పారు.

గొర్రెలను మేపుకోడానికి పోరంబోకు భూములనయినా కేటాయించాలని గొర్రెల పోషణకు ప్రతివ్యక్తికి కనీసం రూ. 500 అయినా అప్పు ఇవ్వాలని పుల్లరి రద్దు చేయాలని గృహవసతి కలుగజేయాలని, మహబూబ్‌నగర్‌లో ఉన్ని సహకారమిల్లును స్థాపించాలని శ్రీ రాజమల్లయ్య కోరారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర ఉన్ని సహకార సంఘం, అధ్యక్షుడు శ్రీ ఎన్. నరసప్ప ముఖ్యమంత్రికి ఆర్థిక మంత్రికి సన్మాన పత్రాలు సమర్పించారు. జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. ఆచంట, మహబూబ్‌నగర్ పట్టణ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ రంగయ్య ప్రభృతులు సభకు హాజరయ్యారు.

ఒరిస్సా తిరుగుబాటుదార్ల కొత్త వ్యూహం

అధిష్ఠానవర్గం దృఢవైఖరి కారణంగా

భువనేశ్వర్, అక్టోబర్ 14—ఒరిస్సామంత్రివర్గ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రతినిధిగా ఇక్కడికి వచ్చిన కేంద్ర రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేటి ఉదయం రాజభవన్‌లో ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీబిరేన్ మిత్రాతో రెండుగంటలపాటు చర్చలు జరిపారు.

రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్ పార్టీనాయకత్వం మారాలన్న తమ కోర్కెను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిరాకరించే పక్షంలో తాము అవలంబించవలసిన ప్రత్యామ్నాయ విధానాన్ని గురించి తిరుగుబాటువర్గంవారు తీవ్రంగా సంప్రతింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది ...

... శ్రీ త్రిపాఠీపై పార్టీలో మెజారిటీకి విశ్వాసం లేదని ప్రధాన కారణం, నాయకత్వంలో మార్పువల్ల వచ్చే ఎన్నికలలో ఫలితాలు మెరుగు కాగలవని రెండవ కారణం.

రాష్ట్రంలో త్రిపాఠీ, మంత్రివర్గాన్ని కొనసాగనీయడంకన్నా రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడం మంచిదని శాసన సభలోను, బయటగల పార్టీవారు కోరుతున్నారని కూడా వీరు చెప్పినట్లు తెలిసింది.

ఎర్హార్డ్ భారత్ పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ ఎర్హార్డ్ నవంబర్‌లో జరగవలసిన తమ భారత దేశ పర్యటనను వాయిదా వేసికొన్నారని నేడిక్కడ ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

4వ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో కొత్తగా 10 లక్షలమంది ప్రాథమిక ఉపాధ్యాయుల నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబర్ 14: నాల్గవ ప్రణాళికాకాలంలో కొత్తగా 10 లక్షలమంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను నియమించాలని రాష్ట్ర విద్యాశాఖవారు ఉద్దేశించారు.

ఈ కాలంలో నాల్గవ ప్రణాళికాకాలంలో 6–11 ఏళ్ల మధ్య బాలురలో 100 శాతమును, బాలికలలో 80 శాతమును నిర్బంధ ప్రాథమిక విద్యకిందకు రాగలరని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

చల్లపల్లిలో కళాశాల ఏర్పాటుకు కృషి

వేటపాలెం పంచాయతీ అధ్యక్షుని అరెస్టు

శ్రీకాకుళం - విశాఖ జిల్లాల కాంగ్రెసు దరఖాస్తు దారులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 14: ఈ క్రింది జిల్లాల నుంచి శాసనసభకు పోటీ చేయుటకు దిగువ పేర్కొన్న అభ్యర్థుల నుంచి కాంగ్రెసు టిక్కెట్లకోసం దరఖాస్తులు ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి అందినవి.

శ్రీకాకుళం జిల్లా

ఇచ్ఛాపురం: కీర్తి చంద్రదేవ్, ఉప్పాడ రంగబాబు, పోతుల కృష్ణమూర్తి రెడ్డి, సోంపేట: ఎమ్. తులసీదాస్.

టెక్కలి: బెండి లక్ష్మీనారాయణమ్మ, లుకలాపు లక్ష్మణదాసు, ఎగళ్ళ విశ్వనాథం.

హరిశ్చంద్రపురం: తమ్మినేని చిరంజీవిరావు, కె. అప్పల నరసింహంగుప్తా, బి. రాజగోపాలరావు, బెండి లక్ష్మీనారాయణ.

నరసన్నపేట: ఎమ్. విజయ వెంకటప్పయ్య నాయుడు, బగ్గు సరోజినమ్మ.

...

విశాఖపట్నం జిల్లా

గజపతినగరం: తోడి సన్యాసినాయుడు, ...

...

బందరులో బాలర సంక్షేమనిధి సంఘం

బందరు, అక్టోబరు 14: స్థానిక చెన్నకేశ గిరి పేటలోని బాలుర సంక్షేమ నిధిసంఘం సర్వసభ్యసమావేశం నేడు జరిగింది. సర్వశ్రీ జి. వి. గున్నయ్యచెట్టి (అధ్యక్షులు) పాలకుర్తి మురళిమోహన్ (ఉపాధ్యక్షులు) లంక రామచంద్రరావు (కార్యదర్శి), కోట రామమోహన్ (సం. కా.) ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (స్వ. వి.)

సోషలిజం సాధనలో పారిశ్రామిక సహకార సంఘాలు: మంత్రి సంజీవయ్య వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: పారిశ్రామిక రంగంలో పటిష్టమైన సహకార వ్యవస్థ ద్వారా దేశం సోషలిజంవైపు పురోగమించగలదని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

...

శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరస్వామి నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ, అక్టోబరు 14: స్థానిక పాత శివాలయంలో ఈ నెల 15 నుండి 23 వరకు శ్రీ భ్రమరాంబ పంచాక్షరీ మంత్రానుష్ఠానములు, ... అర్చన, సువాసినీ పూజ, త్రికాల సహస్రనామార్చనలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు జరుగును. నిత్యము దేవీభాగవతపురాణ ప్రవచనములు అమ్మవారికి భ్రమరాంబ, లక్ష్మి, బాలాత్రిపురసుందరి, కామేశ్వరి, సరస్వతి, గంగా, దుర్గా, మహిషాసురమర్దని, రాజరాజేశ్వరి అలంకరణములు జరుగును. దశమిరోజున శమీపూజ, నగరోత్సవము జరుగును.

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 15: కె. జయ ప్రకాశ్‌రాం అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చిన్న జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	118—123
5. కందులు	80—88
6. ఎర్రకందులు (చిన్నవి)	75—82
7. పెసలు	105—110
8. మినుములు	120—126
9. అంకలు	
10. శనగలు	153—160
11. ఉలవలు	80—85
12. బెల్లము	55—80
13. మిర్చి	450—710
14. చింతపండు	125—175
15. ఉల్లిగడ్డ	36—52
16. గోధుమలు	130—155
17. వీర గోధుమలు	100—105
18. మక్క గోధుమలు	—
19. కుసుమలు	125—128
20. నువ్వులు	190—230
21. ఇలాచి పలుకు చిన్నది.	115—178
22. ఇలాచిపలుకు పెద్దది	245—250
23. ఆముదాలు	130—138
24. ప్రత్తి గింజలు	71—73
25. మంచినూనె	43.25—43.50
26. పెద్ద కందిపప్పు	118—120
27. చిన్న కంది పప్పు	107—109
28. మినపప్పు	165—168
29. పెసరపప్పు	142—145
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	115—123
32. అంకపప్పు	
33. ధనియాలు	160—250
34. ఇలాచికాయ	93—110

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, అక్టోబర్ 15: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిటి యాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 342—00
2. వెండి 10 గ్రాములు రు. 3—55

మిలిటరి ఇంజనీరింగ్ సర్వీసెస్

విశాఖపట్నం వద్ద "ఆఫీసర్" బిటిలు IIవ దళ విశాఖపట్నం ఆఫీసర్సుకు డొమెస్టిక్ అకామొడేషన్ కోసం ఫర్నిచరు ఏర్పాటుచేయు" పనికి ఎంఇఎస్, పిడబ్ల్యుడి, సిపిడబ్ల్యుడి, రైల్వేలకు చెందిన తగినటువంటి కంట్రాక్టర్ల నుండి గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నం వారిచే దరఖాస్తులు 20—10—66 తేది వరకు కోరబడుచున్నవి. ఇందుకు అంచనా మొత్తము రు. 0.80 లక్షలు. గడచిన రెండేళ్లలోనూ గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నంవారివద్ద పనిచేసి యుండని కంట్రాక్టర్లు తమ దరఖాస్తుతోపాటు తాము ఇంతర డిపార్టుమెంటులలో నమోదు పొందిన ఉత్తరములను, ఇన్‌కంటాక్సు క్లియరెన్సుసర్టిఫికేట్, ఆర్థిక స్థోమత, గడిచిన రెండేండ్లలో నిర్వహించిన పనుల వివరములు, తాము ఇంతవరలో పనిచేసిన పై అధికారుల పేరు, వారి హోదా వగైరా వివరములు తెలియపరచవలెను.

వ్యవసాయ వసు ధరలు

విజయవాడ,15—10—66: విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరక్టరు 14—10—66 నాటు అందజేసిన ఉత్పత్తి దారుల వద్ద కొనుగోలుచేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220 న్యర సౌనులు).

ధాన్యం

	75 కె.	100 కె.
నంబర్లు :		
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	47.00
చిత్తూరు	—	—
అక్కుళ్ళు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లిగూడెం	29.25	30.00
కాకినాడ	29.25	39.00
ఆముదాలవలస	—	—
సన్నకృష్ణ కాటుక్లి :		
తాడేపల్లిగూడెం	32.25	43.00
సన్నాలు :		
ఆముదాలవలస	—	—
మొలకొలుకులు :		
నెల్లూరు	35.25	47.00

మిల్లు బియ్యం

	100 కె.
నంబర్లు :	
విజయవాడ	76.02
కాకినాడ	76.02
అక్కుళ్ళు :	
విజయవాడ	63.45
తాడేపల్లి గూడెం	63.45
కాకినాడ	63.45
ఆముదాలవలస	—
సన్న కృష్ణ కాటుకలు :	
తాడేపల్లిగూడెం	69.73
నంబర్లు : చిత్తూరు	—
సన్నాలు : ఆముదాలవలస	—
మొలకొలకులు: నెల్లూరు	76.02

వేరుశనగ

కాయలు : విజయవాడ	—
నంద్యాల	—
ఆదోని	130.00
విజయనగరం	104.44
పప్పు విజయవాడ	200.00
నంద్యాల	—
ఆదోని	—
విజయనగరం	200.00
నూనె విజయవాడ	405.5[illegible]
నంద్యాల	—
ఆదోని	—
విజయనగరం	413.33

అపరాలు

కందులు: విజయవాడ	78.00
గుంటూరు	82.00
ఆముదాలవలస	—
మినుములు విజయవాడ	131.[illegible]
గుంటూరు	124.00
ఆముదాలవలస	—
పెసలు: విజయవాడ	107.00
గుంటూరు	100.00
ఆముదాలవలస	9[illegible].00
విశాఖపట్నం	—
శనగలు : విజయవాడ	145.00

జొన్నలు

అనంతపురం	తెల్లవి :	61.21
నంద్యాల	పచ్చవి :	—

బెల్లం

హిందూపురం :	మొదటిరకం	115.00
	మూడవరకం	95.00
చిత్తూరు :	మొదటి రకం	88.00
	మూడవరకం	70.00
తాడేపల్లిగూడెంలో :	మొదటిరకం	99.00
	రెండవరకం	—
	మూడవరకం	86.00
అనకాపల్లిలో :	మొదటిరకం	92.40
	మూడవరకం	86.00

జీడిపప్పు

వేటపాలెం :	అమెరికన్‌రకం	1136.36
	దేశవాళి	1045.45
	బద్దలు	936.36
	ముక్కలు	790.90

మిర్చి

గుంటూరు జి. 2.	ఒకటవరకం	750.00
జి. రెండు	2వ రకం	740.00
జి. 2.	నల్ల రకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	770.00	780.00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి :
విజయవాడ :	320.00	375.00
రాజమండ్రి :	325.00	375.00
పాలకొల్లు :	—	—

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	111.57
	కావూరు	99.75
	దుంపలు	122.50
కడపలో :	కొమ్ములు	112.00
	దుంపలు	96.00

జనపనార

విజయనగరం:	మొదటిరకం	107.17
	రెండవరకం	101.81
	మూడవరకం	93.77
ఆముదాలవలసలో:	మొదటి రకం	104.00
	రెండవరకం	96.66
	మూడవరకం	93.33

మద్రాసు మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, అక్టోబర్ 15 :

వెండి కిలోగ్రాం	రు. 362.00
వెండి చిల్లరధర 10 గ్రాములు రు.	3.65

బంగారం (14 క్యారెట్లు)

10 గ్రాములు	రు. 85.50
1 గ్రాము	రు. 9.25

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు డెలి రు. 400—00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు రు. 150—00

ఆముదం

100 కిలోగ్రాములు


తిరువత్తూరు రు. 340—00

కొబ్బరినూనె

క్రౌన్ ఎం. ఎస్.	రు. 79—00
ఆరోవ్	రు. 77—50
రాజా	రు. 77—50

వేరుశనగపిండి

72 కిలోబస్తా రు. 43·50



నా పెద్ద కుమారుడు
తమ్మారెడ్డి దాదాభాయి సొరోజీ
24—9—66 న నిర్యాణము చెందెను.
20—10—66 న మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ తాలూకా వద్ద వారు
సొరోజి క్యాంప్‌వద్ద
సంతాపదినము జరుపబడును.
జననం : 15—8—1936
నిర్యాణం : 24—9—1966
ఇట్లు,
తిమ్మారెడ్డి కోదండరామస్వామి
సొరోజి క్యాంపు, 12—10—66

సభలు - సమావేశాలు

విజయవాడ, అక్టోబర్ 15 : విజయవాడ శ్రీ కనకదుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో దసరా మహోత్సవం సందర్భంగా ఈనెల 16 వ తేదీ ఆదివారంనాడు బాల అలంకారం జరుగుతుంది. 10 గంటలకు "సతీసక్కుబాయి" నాటకం వుంటుంది.

భ్రమరాంబా మల్లేశ్వరస్వామి ఆలయం (పాతశివాలయం)లో 16 వ తేదీన లక్ష్మీదేవి అలంకారం జరుగుతుంది.

* * *

బందరు గొడుగుపేటలోని శంకరమఠంలో 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు శ్రీ బంకా వెంకటసుబ్బయ్య భాగవతార్‌గారు "సతీసులోచన" హరికథాగానం వుంటుంది.

* * *

ఏలూరు శ్రీ త్యాగరాజ గానసభ 16 వ వార్షికోత్సవం సందర్భంగా 16 వ తేదీ సాయంకాలం 6.30 గంటలకు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు జూబిలీహాలులో శ్రీ నేదునూరి కృష్ణమూర్తి సంగీత కచ్చేరి జరుగుతుంది.

* * *


పశ్చిమగోదావరిజిల్లా, చింతలపూడి విశ్వనాథాశ్రమంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 16 వ తేదిన ఉదయం 8 గంటలకు బ్రహ్మశ్రీ బంకా నరసింహశాస్త్రిగారి భాష్య ప్రవచనము, 10 గంటలకు లలితా సహస్రనామ పారాయణము, మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మశ్రీ ముదిగొండ పిచ్చయ్యశాస్త్రిగారి పురాణం, సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామి అమృతానంద తీర్థవారి ఉపన్యాసమూ, 6 గంటలకు శ్రీ రాగం ఆంజనేయులుగారి కథా, సంకీర్తనం, 9 గంటలకు శ్రీ కుప్పా వీర రాఘవ శాస్త్రిగారి హరికథా గానం వుంటాయి.

* * *

వేటపాలెం సారస్వత నికేతన మహిళా మండలి వార్షికోత్సవం 16వ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు సుబ్రాయుడుహాల్‌లో శ్రీమతి కె. గెర్ట్రూడా అధ్యక్షతన జరుగుతుంది.

* * *

వనపర్తి (మహబూబ్‌నగర్‌జిల్లా) లోని జ్యోతిర్మయి సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన అక్టోబర్ 16 వ తేదిన అలంపురంలో సాహిత్యగోష్ఠి జరుగుతుంది.



ఈ నెల 12 వ తేదీన నందిగామ వద్ద ఎల్. టి. సి. బస్సు పెట్రోలు ట్యాంకును ఢీకొన్నప్పటి ఫోటో.

సోషలిజం పేరుతో రైతునే క్షామానికి ఎసరు

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ సభలో కాంగ్రెసు విధానాలపై రంగా నిశిత విమర్శ

వేటపాలెం(?), అక్టోబర్ 15:

భూ కమతాలకు గరిష్ట పరిమితులు, సహకార సమిష్టి సేద్యం తర్వాత రాజ్యాంగం 17 వ సవరణ ద్వారా కాంగ్రెసు ప్రభుత్వము రైతు స్వామ్య వ్యవస్థపై సమూల ముగ విధ్వంసం చేయనున్నందున 1967 ఎన్నికలలో కాంగ్రెసును ఓడించకపోతే రైతు రాజ్యం నామరూపాలు లేకుండా నశించిపోగల ప్రమాదము ఉన్నదని స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా అక్టోబరు 12 న ఒంగోలు తాలూకా, మేదరమెట్లలో ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ మహాసభలను ప్రారంభిస్తూ రైతాంగానికి హెచ్చరిక చేశారు.

సభకు శాసనసభా స్వతంత్రపార్టీ ఉపనాయకులు శ్రీ పి. రాజగోపాలనాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ రంగాగారు తమ ప్రసంగంలో నెహ్రూ పాశ్చాత్య సోషలిస్టు విధానాలను, గాంధీజీ వ్యతిరేకించినారని, గాంధీజీ మరణానంతరము తిరుగు లేని నియంతగా, రైతు తదితర స్వతంత్ర వృత్తులవారి స్వాధీన స్వత్వాలను హరించివేసే చట్టాలు ప్రవేశపెట్టినారని, ఇంతటినైనా ఈ ప్రమాదాన్ని రైతాంగమువారు ఎదుర్కొనకపోతే రైతాంగ వ్యవస్థకు భవిష్యత్తు శూన్యమని రైతు సమ్మేళన్‌ద్వారా రైతాంగము సంఘటిత పడాలని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ రైతు ఉద్యమ పోరాటాన్ని సమీక్షించారు. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో జమీందారీ ఇనాందార్లతో వీరోచితముగా పోరాడి రైతాంగం భూమిపై హక్కు సంపాదించింది. నేనేవ్వరు రాజ్యాంగ కాంగ్రెసు ప్రభుత్వము ఆహార్కు ఉప్పక్ష ఉపయోగనుము శోషించుము అన్నారు. సహకార వ్యవసాయానికి, అధిక శిస్తు ప్రతిఘటనను, 17వరాజ్యాంగ సవరణకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్, స్వతంత్రపార్టీ సాగించిన సత్యాగ్రహ పోరాటాలను కర్నూలులో పొందిన విజయాన్ని వివరిస్తూ, ఇటీవలనే రైతులపై అధిక శిస్తు వ్యవహారములో సుప్రీంకోర్టుకు వెళ్ళిన ఆంధ్ర ప్రభుత్వం భూమిశిస్తు రద్దుచేస్తు ఇకముందు ఏటం భూమి, మోసం అని హెచ్చరించారు.

రాష్ట్ర కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, గుంటూరు జిల్లా స్వతంత్రపార్టీనాయకులు శ్రీ వసుపులేటి కోటేశ్వరరావు, ఎం. రామమూర్తి, కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ చల్లగుళ్ల నాగభూషణం, స్వతంత్ర సమ్మేళన నాయకులు శ్రీ సీరాచారిగారలు, రైతు సమస్యలను చర్చించి రైతు స్వతంత్ర పార్టీ పక్షంపై కాంగ్రెసును ఓడించాలని చెప్పారు.

తొలుత ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ నాగినేని వెంకయ్య నాయుడు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. గాంధీజీ కలలుగన్న రామరాజ్య స్థాపనకై రైతు సమ్మేళనంద్వారా కృషిచేయాలని ఉద్బోధించారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ మన్నె సీతారామయ్యగారు వందనసమర్పణతో సభ జయప్రదంగా సమాప్తమైనది. సభలో ఈ క్రింది తీర్మానములను ఆమోదించారు : రైతు స్వామ్య వ్యవస్థ నిర్మూలించబూనిన కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఓడించాలని, రైతు మాట సామర్థ్యం కై పాటుపడాలని, కృష్ణా గోదావరి ముఖ్యము పథకాలను, నాగార్జునసాగర్, గుండ్లకమ్మ ముందు పథకాలను చేబట్టాలని, అధిక శిస్తుకు దారితీసే అలవినాటిన 4వ పంచవర్ష ప్రణాళికను సవరించాలని, సహకార సేద్య సంఘాల నిర్మాణమును విరమించాలని, సహకార పరపతి సంఘాలలో నిర్బంధ పొదుపు స్కీమును ఎత్తివేయవలెనని, పొగాకు గిట్టుబాటు ధరలకు ఇవ్వాలని, పొగాకు పండే ప్రాంతంలో సిగరెట్టు ఫ్యాక్టరీ నిర్మించాలని. భూమిశిస్తు రద బకాయిలు ఎన్నికల ప్రచారాలకు మోస హారాదనీ తీర్మానించారు. శాశ్వత క్షామ పరిస్థితి కాన్ని వెంటనే అమలుపర్చాలని, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధార పథకాలను, విద్యుచ్ఛక్తి స్కీమును వెంటనే పూర్తిచేయాలని తీర్మానించబడినది. వ్యవసాయ మార్కెట్ల చట్టం రైతులకు అనుకూలముగ సవరించాలని, ఆహార కార్పొరేషన్ రద్దుచేయాలని కోరబడినది.

సమావేశములో వివిధ జిల్లాలనుండి 4 వందలమందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రదేశ్ కిసాన్‌సమ్మేళన్‌కు ఈదిగువనూతన కార్య వర్గము ఎన్నికైనది. గౌరవాధ్యక్షులు: శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు. అధ్యక్షులు : పి. రాజగోపాలనాయుడు, ఉపాధ్యక్షులు : శ్రీ నాగినేని వెంకయ్య, పి. దామోదరరెడ్డి, తనకల్లు రామచంద్రారెడ్డి. ప్రధాన కార్యదర్శి : శ్రీ సుంకర సత్యనారాయణ, కార్యదర్శులు : శ్రీ సివ్మామ్మ జగన్నాథం, శ్రీ సి.వి. సిద్దయ్యమూర్తి. కార్యవర్గ సభ్యులు : శ్రీయుతులు బెందాళం వెంకటేశశర్మ, కె. రాము నాయుడు, నేతటి శేషగిరిరావు, కోవ్వడి సూర్యప్రకాశరావు, గుళ్లపల్లి గోపాలకృష్ణమూర్తి, పసుపులేటివెంకటేశ్వరరావు,ఎం. రామమూర్తి, ధనేకుల నరసింహం, సి.ఆర్. కృష్ణారెడ్డి, శ్రీనివాసులునాయుడు, హుసేన్‌అప్ప, బిజవి గోపాల్,విజయరాజకుమార్,గోవర్ధనయాదవ్, నల్లాపిచ్చయ్య. మరికొందరినికోఆప్టు చేసుకునే అధికారం అధ్యక్షునికి ఇవ్వబడినది.

తీర్మానాలపై శ్రీయుతులు పి. రాజగోపాల నాయుడు, సుంకర సత్యనారాయణ, చల్లగుళ్ల నాగభూషణం, గుళ్ళపల్లి గోపాలకృష్ణమూర్తి, సి.వి.సిద్దయ్యమూర్తి, జాష్టూరి వెంకయ్య, షేక్ కరీం,పిన్నమనేని భూపతినాయుడు, మన్నె సీతారామయ్య,నాగినేని వెంకయ్య, వసుపులేటి కోటేశ్వరరావుగారలు ప్రసంగించారు.

తొలుత పంజాబు రైతు నాయకులు ఉంధాన్‌సింగ్‌నాగొకె, మున్నా రామచంద్రయ్య, గొల్లపూడి వెంకటసుబ్బయ్య, సి. పి. రామస్వామి అయ్యర్, ఆవుల గోపాలకృష్ణమూర్తి గార్ల మృతికి సంతాప తీర్మానం ఆమోదించబడింది.



పెన్న కంచికచర్ల వద్ద లారీ బోల్తాపడిన దృశ్యం

ట్రాక్ సర్క్యూట్ ద్వారా రైలుప్రమాదాల నివారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 14 : భారత ప్రభుత్వ రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్ నాథ్, రైల్వేబోర్డు సభ్యులు శ్రీ ఎమ్. ఎ. రావు నేటి సాయంకాలం విలేఖరులతో మాట్లాడుతూ, మానవలోపంవలన కలిగే రైలు ప్రమాదాలను నివారించటానికి రైల్వేసర్వీసుల కార్యకలాపం కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘట్‌కేసర్ రైలుప్రమాదం వంటి ప్రమాదాలను నివారించటానికి, ముందుగానే ఆక్రమించుకొన్న లైనుమీదికి రైళ్ళు పోకుండా చేయుటానికి, రైళ్ళ రాకపోకలు ఎక్కువగా జరిగే స్టేషనులను "ట్రాక్‌సర్క్యూట్" చేయాలని నిర్ణయించబడింది. ఈ సంవత్సరం నాటు ప్రధాన స్టేషనులను, మరో సంవత్సరం 200 స్టేషనులను "ట్రాక్‌సర్క్యూట్" చేయాలని సంకల్పించడం జరిగింది. ప్రాథమ్య క్రమంలో ఈ విషయంలో ఆయా స్టేషనుల పట్టీ తయారు చేయటం అయింది. తరచు క్రాసింగ్ జరిగే స్టేషనులన్నిటినీ ట్రాక్ సర్క్యూట్ చేయటం జరగాలని లక్ష్యంగా పెట్టుకోబడింది. ఇదివరకే ఒక లైనుపై ఒక బండి నిల్చివున్నప్పుడు, "ట్రాక్‌సర్క్యూట్" చేయటంవలన, మరొకటి ఆ లైనుపైకి వస్తే ప్రమాదం జరగటానికి అవకాశం వుండదని శ్రీ రావు చెప్పారు.

ఘట్‌కేసర్‌వద్ద జరిగినట్లు ప్రతం నంద పురం, అజ్మీర్‌వద్ద నిలిచివున్న రైలుకు మరో రైలు గుద్దుకోటం జరిగిందనీ, ఆ ప్రమాదం దృష్ట్యా ట్రాక్‌సర్క్యూట్ పద్ధతి ప్రవేశపెట్టుటకు నిర్ణయించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

మిరాజువద్ద జరిగిన ప్రమాదం, ఈ ఘట్‌కేసర్ ప్రమాదం రెండు రోజుల తేడాలో జరిగినాయినా రెంటికీ పోలిక లేదనీ, మిరాజ వద్ద ప్రమాదం స్పష్టంగా విధ్వంసకచర్య, ముందుగా పథకంవేసి ఆ ప్రకారం చేసిన విద్రోహం అనీ, ఈ ప్రమాదం కేవలం మనిషి పొరపాటు ఫలితం అనీ, శ్రీ శ్యామ్‌నాథ్ తెలియజేశారు. దర్యాప్తులు జరుగుతున్నందున వీటి విషయమై ఇంకా ఎక్కువగా చెప్పజాలమని ఆయన అన్నారు.

ప్రమాదమునకు గురిఅయిన రైలుఇంజను మరో మామూలుకు భిన్నంగా ఇద్దరుకాక ముగ్గురు ఫైర్‌మెన్ వుండటం తటస్థించింది. డ్రైవరు, ముగ్గురు ఫైర్‌మెన్ గాయపడ్డారు. అయితే వారిపరిస్థితి ప్రమాదకరంగా లేదు. నిల్చివున్న గూడ్సుబండి డ్రైవరు ప్రమాదం జరిగినప్పుడు ఇంజనులో లేడని పేర్కొనబడింది. ఎక్స్‌ప్రెస్ రైలుకు 8 బోగీలు, గూడ్సురైలుకు 13 బోగీలు వున్నవి.

ఘట్‌కేసర్ స్టేషనుకుచెందిన అసిస్టెంటు స్టేషను మాస్టరును, ఇరువురు క్యాబిన్‌మెన్‌ను దర్యాప్తులు పూర్తిఅయేదాకా సస్పెండ్ చేయటం జరిగిందని శ్రీ శ్యామ్‌నాథ్ తెలియజేశారు.

విమాన ప్రయాణాల ఛార్జీల పెంపు

కార్పొరేషన్ ఆలోచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : అస్సాంలో తప్ప మిగతా అన్ని ప్రాంతాలలోని మార్గాలలో విమానప్రయాణాలకు ఛార్జీలను ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ పదిశాతం పెంచాలని తలపెట్టింది. అస్సాంలో అయిదు శాతం పెంచాలని తలపెట్టింది. ఈ ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో కలదు. రూపాయి మారకం విలువ తగ్గింపువలన ఈ సంస్థకులదనంగా రెండుకోట్ల రూపాయలు ఖర్చుపెరిగిందని, దీనివల్ల ఛార్జీలు పెంచడం అవసరమైందని ఈ సంస్థ పేర్కొన్నది.

ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించగానే, ఈరేట్ల పెరుగుదల అమలుకువస్తుంది.

ఎయిర్ ఇండియా సంస్థ రూపాయిమారకం విలువ తగ్గింపు జరగగానే తనరేట్లు పెంచింది. ఇది గత జూన్‌లో అమలులోకి వచ్చినది.

రాజీనామాచేయుటానికి బారువా సంసిద్ధత

అస్సాంముఖ్యమంత్రితో విభేదాలపరిష్కారం

గౌహతి, అక్టోబర్ 14 : తాము మంత్రి వర్గంనుండి రాజీనామా చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు ఆదేశిస్తే ఆయన ఆదేశాన్ని శిరసావహించి రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ పటిష్టం చేయటానికే తాము పాటుపడగలమని అస్సాం విద్యాశాఖమంత్రి శ్రీ దేవకాంత్‌బారువాచెప్పినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడి నిర్ణయమేదైనా తాము శిరసావహించగలమని శ్రీ కామరాజుకు తామొక లేఖ వ్రాశామనికూడా ఆయన పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో రాష్ట్ర కాంగ్రెస్‌లో ప్రతిష్టంభన కలిగించే టటువంటి పనిని తాము చేయబోమనికూడా శ్రీ బారువా పేర్కొన్నారు.

ఇది ఇలావుండగా మంత్రివర్గంనుండి శ్రీ బారువాను తొలగించి తీరాలనే పట్టుదలగల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుతోను, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోనూ సంభాషణలు జరుపుతున్నారు.

ఢిల్లీరమ్మని ఆహ్వానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 14 : అస్సాం రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బారువాను ఢిల్లీకిరమ్మని తాము ఆహ్వానించినట్లు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నేడు ఇచ్చట పేర్కొన్నారు.

అస్సాం విద్యామంత్రిని తొలగించాలని శ్రీ చాలిహా చేసిన ప్రతిపాదనను శ్రీ కామరాజు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చించారు. ఆ సమయంలో శ్రీ చాలిహాకూడా హాజరుగా వున్నారు.

అంతకుముందు అస్సాం ముఖ్యమంత్రి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుతో ఒక గంట సేపుచర్చలుజరిపారు. శ్రీ బారువాను బర్తరఫ్ చేయుటానికి తనకు అనుమతి ఇవ్వకపోతే తామే రాజీనామా చేయక తప్పదని శ్రీ చాలిహా కాంగ్రెసు అధ్యక్షుడికి స్పష్టీకరించారుట.

ముఖ్యమంత్రితో తమకుగల విభేదాలను సర్దుబాటు చేసుకొనకుని లేని పక్షంలో రాష్ట్ర కాంగ్రెసు శ్రేయస్సు దృష్ట్యా రాజీనామా చేయవలసి ఉంటుందని అస్సాం విద్యామంత్రికి శ్రీ కామరాజు సలహా ఇవ్వగలరని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడితో శ్రీ బారువా అక్టోబరు 17వ తేదీన చర్చలు జరుపగలరట.

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక — ఆదివారం అక్టోబరు 16, 1966

తల్లులపై హార్మోన్ల ప్రభావం

మానవులు లేక జంతువు యొక్క ప్రవర్తన హార్మోనులు అనబడే రసాయనిక పదార్థాలపై, నాడీ మండలం యొక్క స్థితిపై ఆధారపడివుంటుంది. నాళాలద్వారా ప్రసరింపచేయని గ్రంథులు హార్మోనులను వుత్పత్తిచేస్తాయి.

హార్మోనులు, నాడీమండలం— ఈ రెండూ ఒకదానిపై మరొకటి ఎంతమేరకు ప్రభావాన్ని చూపుతాయనేది మానవ దేహధర్మశాస్త్రంలో అతిముఖ్యమైన ప్రశ్నలలో ఒకటి. వేరొకవిధంగా చెప్పుకోవాలంటే ఒక హార్మోను ఎక్కువగా వుండటం లేక తక్కువగా వుండటం నాడీ మండలంపై ఎంతమేరకు పనిచేస్తుంది, దీని వల్ల మానవ స్వభావం ఏవిధంగా మారుతుంది అనేది ఈ ప్రశ్న.

మానవ ప్రవర్తనపై హార్మోనులు ఎలా పని చేస్తాయనే విషయాన్ని పరిశోధించటానికి జంతువులపై ప్రయోగాలు జరపటం అవసరం.

ఇటీవల లండన్‌లోని మాడ్స్లీ ఆస్పత్రిలో మానసిక చికిత్సా సంస్థకు చెందిన డాక్టర్ హెచ్. జి. కేంప్‌బెల్ కొన్ని జంతువులపై ప్రయోగాలను జరిపారు. ఆయన గర్భంలో వున్న ఆరు ఆడకుందేళ్లపై ఈ ప్రయోగం చేశారు. వీటిలో మూడు చించిల్లా కుందేళ్ళు. మరో మూడు న్యూజిలాండ్‌కు చెందిన తెల్ల కుందేళ్ళు. ఆయన అవి గర్భంతోవున్న సమ...

కాలానికి పిల్లలు పుదరాలిగా సరిగ్గా అంత కాలానికే పిల్లలు పుట్టాయి. వీటివిషయంలో మామూలుగా జరిగిన విషయం ఏదన్నా వుంటే అది ఇదొక్కటే. పిల్లలు పుట్టాక కుందేళ్లకు గడ్డి అందించారు. కాని అవి తమ పిల్లలకు గడ్డితో గూళ్ళు కట్టిపెట్టటానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. పైగా ఆగడ్డివంక కన్నెత్తి చూడకుండా వుండటం కాని తమ బొచ్చు దానిని చెల్లాచెదురు చేయటంకాని జరిగింది. పిల్లలు పుట్టేముందు ఆమవంటివిగాది బొచ్చును...

శ్రీ జాన్ నెవెల్

...పూడదీకటం కుందేళ్ళకు మామూలుగా అలవాటు. ఈ అలవాటు వీటిలో కనబడలేదు.

ఈ తల్లి కుందేళ్ళు కొత్తగా పుట్టిన పిల్లల విషయంలో శ్రద్ధ చూపించలేదు. పైగా వాటిని బోను నేలపైనే వదిలి వుంచాయి. అంతేకాకుండా అవి తల్లిపాలు ...

...పిల్ల అటుమండేళ్ళ ... మాదిరిగా ప్రవర్తించాయి.

సిద్ధం చేసిన ఎలుకలు, గినీ పందులకు హార్మోన్ ఇంజక్షన్లు యిస్తే ఇటువంటి ఫలితాలు కనబడలేదు. ఈ జంతువులలో సెక్స్ హార్మోన్లు వేరొకవిధంగా అదుపులో వుంటున్నాయి. బహుశా ఇవే ఈ పరిస్థితికి కారణమై వుంటుంది.

సెక్స్ హార్మోనుల్లో అత్యధికమైన హెచ్చుతగ్గులవల్ల తల్లిలో తండ్రి లక్షణం, తండ్రిలో తల్లిలక్షణం ఏర్పడుతుందని చెప్పటానికి మరికొంత సాక్ష్యాధారం లభిస్తున్నది. మగకుందేళ్లకు రోజూ ఆడసెక్సు హార్మోన్ ఇంజక్షన్లు యిస్తే అవి ఆడకుందేళ్ళ మాదిరిగా బొచ్చుతో గూళ్ళు కడతాయి. ఇటువంటి ప్రయోగాలను మగఎలుకలపై కూడా చేసి చూశారు. సంతానం విషయంలో వాటి నడవడిక తారుమారైంది. హార్మోన్ల హెచ్చుతగ్గులపై తల్లి లేక తండ్రి ప్రవర్తన ఆధారపడివున్నట్లు ఎలుకల విషయంలో కూడా రుజువైంది.

జంతువులలో బహుశా మానవులలో కూడా తల్లి లక్షణాలు లోపించటం, పిల్లలకు పాలు కుడపాలని లేకపోవటానికి, పిట్యుటరీ క్రింద ఆండ్రోజెన్సు (సెక్స్ హార్మోన్లు) విపరీతంగా విడుదల కావటానికి సంబంధం వున్నదని తాత్కాలికంగా నిర్ధారించవచ్చును. అని కేంప్...

గణిత బోధనలో కొత్త పద్ధతి

బ్రిటన్‌లో నేడు ప్రాథమిక పాఠశాలల్లో గణితాన్ని కొత్త పద్ధతులద్వారా నేర్పుతున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు గణిత బోధనలో పెద్ద విప్లవాన్ని తెచ్చిపెడుతున్నారు. ఈనాటి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు కని విని ఎరుగని కొత్తపద్ధతులద్వారా గణితంలో నూతన దృక్పథాన్ని కలిగిస్తున్నారు.

ప్రారంభదశలో విద్యార్థులకు లెక్కలను సరియైన పద్ధతిలో నేర్పటం లేదనే విషయాన్ని పలువురు అంగీకరిస్తారు.

కొందరు గణితశాస్త్రంలో ప్రజ్ఞావంతులుగా తయారవుతున్నారంటే ప్రాథమిక విద్యా దశలో వారికి లెక్కలు బాగా నేర్పి వుంటారని అనుకోవటంకన్నా వాళ్ళు ఎలాగో ఒకలాగ నిభాయించుకుని ఈ స్థితికి...

శ్రీ జాన్ డెలిన్


రాగలిగారని అనుకోవటం సబబు. ఇదివరలో తికమకపెట్టే గణిత సూత్రాలద్వారా లెక్క... ...అందచేయటంకన్నా వారిని సమర్థులైన లెక్కర్ సహాయంతో తయారు చేయటమే ఉపాధ్యాయుల ఆశయమై వున్నట్లు కనబడేది.

కాని ఇప్పుడు త్వరితగతిని పరిస్థితులు మారిపోతూ వస్తున్నాయి. పాత పద్ధతులను విడనాడి కొత్త పద్ధతులను ప్రవేశపెట్టడానికి కారకులైన నాయకులలో ఒకరు డాక్టర్ గాటెనో గాటెగ్నో. ఈయన ఇంగ్లండులో స్థిరపడిన స్పానిష్ గణిత అధ్యాపకుడు. క్యూసెనైర్ కడ్డీలను బ్రిటన్‌లో ప్రవేశపెట్టిన వారు ఈయనే. వీటిని, వీటినుండి కనిపెట్టిన 'రంగుల పద్ధతి' కడ్డీలను ఇప్పుడు అనేక పాఠశాలల్లో గణితాన్ని నేర్పటానికి వుపయోగిస్తున్నారు. గణిత బోధనలో గట్టి పునాదిని వేయటానికి వీటిని ప్రయోగించి చూస్తున్నారు.

జార్జి క్యూసెనైర్ అనే బెల్జియన్ వుపాధ్యాయుడు చిన్న పిల్లలకు సంఖ్యలను గూర్చి చెప్పటానికి వేర్వేరు పొడవులు వున్న కడ్డీలను వుపయోగించేవారు. వాటి నుండే క్యూసెనైర్ కడ్డీలను కనిపెట్టారు. ... 1 సెంటీమీటరు పొడవు, 1 సెంటీమీటరు వెడల్పుతో చదరంగా వుంటాయి. ఈ కడ్డీల పొడవులు సెంటీమీటర్లలో యివ్వబడి వుంటాయి. అవి సూచించే సంఖ్యలనుబట్టి వాటి పొడవులు అన్ని సెంటీమీటర్లలో వుంటాయి.

ఈ కడ్డీలు మొత్తం పది వుంటాయి.

(11 వ పేజీ చూడుడు)



క్రీడిల్ స్ట్రోంట్ (ససెక్స్-బ్రిటన్) లోని అంతర్జాతీయ బాల బాలికల కేంద్రానికి వెళ్లిన భారతీయ బాలబాలికలు.

దర్శన ప్రపంచం: 4—

గౌతముని న్యాయదర్శనము తర్కము: దాని ప్రయోజనము

శ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావు

అక్షపాదుడను నామాంతరముగల గౌతముడు న్యాయదర్శన ప్రవర్తకుడు. న్యాయమునకే 'తర్కవిద్య' అనీ 'ఆన్వీక్షికి' అనీ నామాంతరములున్నవి. న్యాయమనగా ప్రమాణముల చేత అర్థమును పరీక్షించుట ...

... 528 సూత్రాలు ఉన్నాయి. ఈ సూత్రాల్లో ఉపయోగింపబడిన అక్షరాలు మొత్తం 8385.

న్యాయసూత్రాలలో చర్చింపబడిన విషయాలు (1) వాదము (2) జల్పము (3) వితండము (4) హేత్వాభాసము (5) ఛలము (6) జాతి (7) నిగ్రహస్థానము మొదలైనవి. ఈ శాస్త్రమునకు కూడ మోక్షసాధనమే లక్ష్యము. దుఃఖ నివృత్తి సాధించుటకు నిశ్రేయస ప్రాప్తికి మార్గము నిరూపించుటకు న్యాయశాస్త్రము ప్రయత్నించింది.

న్యాయశాస్త్రంలో ప్రమాణాలు నాలుగు, అవి ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము అనునవి. 'ప్రమాణ'ముల వల్ల పదార్థముల యొక్క యథార్థజ్ఞానం లభిస్తుంది.

ప్రత్యక్ష ప్రమాణమనగా: ఇంద్రియముల వల్ల తెలుసుకొనబడి, స్పష్టమై, నిర్దుష్టమై నిశ్చయమై యున్న జ్ఞానము. (ఇంద్రియార్థ సన్నికర్షోత్పన్నం జ్ఞానమవ్యపదేశ్యమవ్యభిచారి వ్యవసాయాత్మకం ప్రత్యక్షం.)

అనుమాన ప్రమాణము: మితమైన గుణ...

(ఆప్తోపదేశః) అనగా శబ్దప్రమాణము.

ఈ శబ్దప్రమాణము దృష్టము అదృష్టము అని రెండు విధములు.

దృశ్యసంబంధమైనది దృష్టము. అముద్రిత విషయము అదృష్టము. నాలుగు ప్రమాణముల ...

... నిగ్రహములు.

సంశయము: ఇతర వస్తువులతో సామాన్య ధర్మాలు కొన్ని ఉన్నప్పటికీ, కొన్ని అసామాన్య ధర్మములు కూడ ఉండుటచేత వస్తువు యొక్క నిజతత్వాన్ని గ్రహింపక సందేహించుట సంశయము.

ప్రయోజనము: ప్రవర్తనాగమ్యమైనది ప్రయోజనము.

దృష్టాంతము: సామాన్య పామరులకు విద్వాంసులకు ఏ వస్తువు సామాన్యమైనా అది దృష్టాంతము.

సర్వతంత్ర, ప్రతితంత్ర, అధికరణ, అభ్యుపగమ్య అనునవి.

సర్వతంత్ర సిద్ధాంతము: ఏ తంత్రమునకు విరుద్ధముగాక, కనీసము ఒక తంత్రము చేతనైన గ్రహింపబడిన యెడల అది సర్వతంత్ర సిద్ధాంతము.

ప్రతితంత్ర సిద్ధాంతము: సమాన తంత్రముల చేత అంగీకరింపబడి పరతంత్రముల చేత అంగీకరింపబడనిది ప్రతితంత్ర సిద్ధాంతము.

... సంశయిదని చెప్పబడుచున్నది. దీని వలననే న్యాయశాస్త్రమున కాపేరు వచ్చినదని కొందరి అభిప్రాయము.

అవయవము: ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణ

(11వ పేజీ చూడుడు)



ఖగోళశాస్త్రవేత్త మెక్‌క్రియా

ఖగోళ శాస్త్రానికి సంబంధించిన చరిత్రలో ఈనాడు మున్నెన్నడూ లేనంతటి సంచలనం గోచరిస్తున్నది. ఈ రోజుల్లో పరిశీలన చేసేవారు, సిద్ధాంతాలు లేవదీసేవారు - ఈ రెండు రకాల ఖగోళ శాస్త్రజ్ఞులు నభోమండలంయొక్క స్వరూపం, పుట్టుపూర్వోత్తరాలకు సంబంధించిన ప్రాథమిక విషయాలను ఖండిస్తున్నారు.

శ్రీ ఇ. ఎఫ్. యాప్‌పోల్

...జరుగుతూ వుంటాయని ఇటీవలి సంవత్సరాలలో నిరూపించబడింది. ఈ ప్రేలుళ్ళు జరిగినప్పుడు పదార్థం తీవ్రమైన శక్తితో విసిరివేయబడుతుంది. నా ఉద్దేశం సరియైనదే అయితే ఈ తునకలలో కొన్ని కొత్త పాలపుంతలకు బీజాంకురాలు అవుతున్నాయని నేను అనుకుంటున్నాను. నభో మండలంలో మనకు కనబడుతున్న పాలపుంతలను భర్తీచేసి నభోమండలాన్ని సుస్థిరమైన స్థితిలో వుంచటానికి ప్రస్తుతం వున్న పాలపుంత ఏదైనా వెయ్యికోట్ల సంవత్సరాలలో ఒక్కసారి మాత్రమే కొత్త పాలపుంతను సృష్టించగలదు.

"నా ప్రతిపాద్యం కేవలం వూహతో చేసినట్టిది మాత్రమే. అయితే నిరంతర సృష్టి ...

(11 వ పేజీ చూడుడు)

పాత చెడ్డరోజుల కొక కొత్తకన్నీటి బొట్టు

శ్రీ లియోనార్డ్ వుల్ఫ్

నేను ఆసియాను తొలిసారిగా చూడడం 1904 నవంబరులో. అప్పుడు నేను పి అండ్ ఓ. వారి 'సిరియా'లో ప్రయాణంచేసి కొలంబోలో దిగాను. లంక సివిల్ సర్వీస్‌లో చేరాను. లంకాద్వీపంలో నేను దాదాపు ఏడు...

...సంగతులకన్నా, బొమ్మ, కాండీ, హంబన్‌తోటా లోని ప్రజల జీవిత విధానం గురించే బాగా తెలుసు.

నేను లంక సివిల్ అధికారిగా ఉన్నప్పుడు సామ్రాజ్యవాది అయిన పరిపాలకుడిని. ...

...కున్నాను. విమానం కొన్ని గంటలలో నన్ను కొలంబోకు చేరవేసింది. నేను అనుకున్నదంతా తప్పయింది. కొలంబో విమానాశ్రయంలో నన్ను సివిల్ సర్వీస్ ప్రధానాధికారి శ్రీ ఫెర్నాండో కలుసుకున్నారు. ...

...1911 మే 24వ ... 1912 మే 20 ... 1960 ...

(11 వ పేజీ చూడుడు)

తర్క – ప్రయోజనము

(1వ పేజీ తరువాయి)

ఉపనయ, నిగమనములను అంగములున్నది అవయవము.

నిర్దేశింపవలసిన దానిని (సాధ్య నిర్దేశ) నిర్దేశించుట ప్రతిజ్ఞ. గ్రహింపబడిన గుణములు (ధర్మములు)చే ధర్మి (ధర్మి) యొక్క వైశిష్ట్యమును అంగీకరించు వచనము, ప్రతిజ్ఞ.

హేతువనగా ఉదాహరణముచేత సామాన్య సాధ్యధర్మములను సాధించి గ్రహించుట. విరుద్ధ ధర్మముల ద్వారా సాధ్యమును సాధించుట కూడ హేతువే. హేతువు ఉదాహరణము పైన ఆధారపడి ఉన్నది.

ఉదాహరణమనగా దేనిని సాధింపవలెనో దానియొక్క సామాన్య ధర్మములు (సాధింపవలసిన ధర్మముతో సహా) కలిగిన దృష్టాంతము. సాధ్య ధర్మములేగాక సాధింపవలసిన ధర్మము లేకుండునట్టి ఉదాహరణ కూడా ఉండవచ్చును.

ఉపనయమనగా: ఉదాహరణను అనుసరించి అవునోకాదో చెప్పుచూ సమాప్తి చేయుట.

నిగమనమనగా ఉపనయము చేయబడిన దానిని హేతుయుక్తముగ ప్రతిజ్ఞను పునరుక్తి చేయుట.

అవయవము తరువాత ముఖ్యమైనది తర్కము. తెలుసుకోవలసిన వస్తుధర్మమును గ్రహించుటకు చేసెడి ఊహాతర్కము. ప్రతి పక్ష వాదమును విమర్శించి సమస్యను నిర్ధారించుట నిర్ణయము. పక్ష, ప్రతిపక్షములలో ఒకదాన్ని అవలంబించి చర్చ చేయుట వాదము.

పైన వివరించిన ప్రతిజ్ఞాదుల సమర్థింపుకోవడానికి, జయించడానికి చలజాతి నిగ్రహస్థానాన్ని ఉపయోగిస్తూ ప్రతిపక్షం వారిని ఎదుర్కోవడం 'జల్పం' అంటారు.

జల్పానికి ప్రతిపక్షం లేకుండా ఉన్నప్పుడు 'వితండ' మంటారు. హేతువులు కాకుండా హేతువుల ఆభాస కలిగినవి హేత్వాభాసలు. ఇవి అయిదు విధాలు. వ్యభిచార, విరుద్ధ, ప్రకరణసమ, సాధ్యసమ, కాలాతీతములు.

ఒక నిర్ణయము కాకుండా అనేక నిర్ణయము లున్నది వ్యభిచారము. ఇందుకు అనగా వ్యభిచారమునకు వ్యతిరేకమైనది విరుద్ధము. వేరుగా నున్న సమస్యనే అనువదించేది ప్రకరణసమ. ఏది నిర్ధారింపబడవలెనో అట్లే అనిర్ధారితముగ నున్నది సాధ్యసమ. కాలాతీతమైనది కాలాతీతము.

'చలం' అంటే ప్రత్యర్థి వచనానికి అసత్య కల్పనము చేయుటం. ఇది మూడు విధాలు. వాక్చలం, సామాన్యచలం, ఉపచార చలం అనునవి మూడు. 'వాక్చలం' అంటే వక్త యొక్క అభిప్రాయమునకు అర్థాంతరం కల్పించటం. అతివ్యాప్తిని ఆధారం చేసుకుని సామాన్యమైన దాన్ని అసంభవమని కల్పించుట సామాన్య చలం అంటారు. పదానికి విరుద్ధంగా ఆరిరికంగా ఆరోపించి ముఖ్యార్థం కల్పించుట ఉపచార చలం అంటారు.

జాతి అనగా సాధర్మ్యములను, వైధర్మ్యము లను ఆధారంగా తీసుకుని ప్రతివాదం చేయుట జాతి. జాతి ఇరవై నాలుగు విధాలు.

'నిగ్రహము' అర్థ ప్రగ్రహణమునకు ఆభావము లేదు, విరుద్ధమైన అర్థము గ్రహించుట రుండు కలదు. (విప్రతి పత్తి, అప్రతిపత్తి)

న్యాయదర్శన ప్రయోజనం

దుఃఖం బాధించే లక్షణం కలది. దుఃఖాన్నుంచి బయటపడటం అపవర్గ మనబడే మోక్షము. ఆ మోక్షాన్ని పొందటానికిగాను జ్ఞానాన్ని బోధించే న్యాయవిద్య అభ్యసింపవలసి ఉన్నది. మిథ్యాజ్ఞాన రాహిత్యమే తత్త్వజ్ఞానము. కట్టి తత్త్వజ్ఞాన ప్రాప్తికై "ప్రమాణములు మొదలుగా నిగ్రహస్థానముల వరకు గల పదహారు విధములైన తత్త్వముల జ్ఞానము అవసరమగుచున్నది. ఆ వివరణము పైన వ్రాయబడినది.

ఈ షోడశతత్త్వముల జ్ఞానాన్ని సంపాదించే ప్రయత్నంలో గురువులతో, సహపాఠులతో శిష్యులతో శ్రేయోభిలాషులతో ఈ విషయములు చర్చించుట అవసరము. అనసూయా పరులైన అట్టివారు లభింపనప్పుడు తనలో తాను చర్చించుకొనవలసి ఉన్నది. అప్పుడుగాని సంశయములు పోవు. పరభావ విమర్శ వలన స్వమత ప్రాబల్యం తెలుసుకోబడుతుంది. అనగా మోక్ష సాధనా హేతువను బుద్ధి సుస్థిరమగునని అర్థము. అప్పుడు రాగద్వేషమోహములను దోషముల నుండి మనోవాక్కాయ రూప ప్రవృత్తులు పరిశుద్ధములగును. ఆ పైన దుఃఖ జన్మ ప్రవృత్తి దోష మిథ్యాజ్ఞానములు వరుసగా నశించును. దాని ఫలితంగా అపవర్గ ప్రాప్తి కలుగును.

ఆత్మ

జననమరణములు లేక ఆత్మ నిత్యమైనది, శరీరము అనిత్యమై ఆత్మకు ఆశ్రయమై, అపవర్గ సాధనకు ఉపయోగించునని న్యాయసూత్రము చెప్పుచున్నది. ఆత్మకు ఇచ్ఛాద్వేష ప్రయత్న సుఖదుఃఖ జ్ఞానములు గుణములుగా చెప్పబడినవి. ఈ గుణములలో మొదటి ఐదునూ పోయిన తర్వాత జ్ఞానము కలుగునని చెప్పబడినది. అపవర్గమును గ్రహించుటే జ్ఞానమని వివరింపబడినది. ఈ ఆత్మజ్ఞానము లభించుటకు ఆత్మ మనోసంయోగమునబడు యోగ సమాధి కావలయునని చెప్పబడినది. ఆత్మ మనోసంయోగము వలన ఆత్మప్రత్యక్షమై ఆత్మానుభూతి కలుగును. న్యాయదర్శనము కూడ అనేక ఆత్మలున్నవని భావించుచున్నది.

సృష్టి

ఈ దర్శనమున సృష్టి సత్యమైనదే. సృష్టికి ఆధారముగా ఉపాదానకారణమైన అణు సముదాయమున్నది. అణువు విభజనకు అతీతమైనది. ఇంద్రియ గోచరముకానిది. నిత్యమైనది. అణు పరిమాణము పరిమండల మనబడుచున్నది. ఈ అణు సృష్టి విషయము వైశేషికములో వివరింపబడినది.

జీవుల జన్మకు మాతాపితరులు, ఆహారము నిమిత్తములు కావు. సంసారి మనోవాక్కాయ రాగద్వేషజన్యమైన ప్రవృత్తి వలన శరీరోత్పత్తి జరుగు చున్నది. పూర్వజన్మకృత కర్మఫలానుభవమునకే శరీరోత్పత్తి జరుగు చున్న ఈ శరీరమునకు పృథివ్యాది పంచ భూతములు మూల కారణములు. గంధరసరూప స్పర్శ శబ్దములు భూతముల గుణాలు. వీటిలో పృథివికి శబ్దముగాక మిగిలిన నాలుగు గుణములున్నవి. రస రూప స్పర్శములు జలమునకున్నూ, రూప స్పర్శములు తేజస్సునకున్నూ స్పర్శ వాయువునకూ గుణములు. ఆకాశమునకు శబ్దము గుణము.

భూత గుణములే శరీరమందు ఇంద్రియములకు లభించినవి. పంచభూత సంయోగము వలననే శరీరమున్నది. భూతముల గుణములు అయిదు. కనుక ఇంద్రియములు గుణములున్నూ అయిదే. గంధ ప్రాధాన్యత గల పృథివి యొక్క లక్షణము గంధ లక్షణమున్న ఘ్రాణేంద్రియము పొందినది. అట్లే జల లక్షణము నాలుకకు (రసన) నేత్రములకు తేజోలక్షణము, చర్మమునకు వాయు లక్షణము, చెవులకు ఆకాశ లక్షణము చెప్పబడినవి. ఆయా ఇంద్రియములు ఆయా భూతముల నుండి ప్రభవించినవట. ఇంద్రియములు శరీరమును ఆశ్రయించి ఉండును. ఈ ఇంద్రియములు ఒక్కొక్కటి ఒక్కొక్క క్రియనేచేయునుగాని ఇతరములు చేయలేవు.

ఇంద్రియముల ప్రవృత్తికి ఆత్మమనో సంబంధ ముండవలెను. రెండింటి సంయోగము వలనగాని ప్రత్యక్ష జ్ఞానోత్పత్తి కలుగుట లేదు కాబట్టి ఆత్మ, మనస్సులు భిన్నములైనవని స్పష్టము. ఈ మనస్సు ఒక్కొక్కకాలమున ఒక్కొక్క జ్ఞానమును ఆత్మకు ఇస్తూ, ఆత్మకు ఉపయోగపడుతూ ఉంటుంది. మనస్సు ఫల భోక్త కాదు. అది పరతంత్రమే. ఇంద్రియ మూలమున ఆత్మకు జ్ఞానము కలిగించుటే మనస్సు యొక్క ప్రవృత్తి.

ఇంద్రియములు, వాని అర్థములు నశించినను జ్ఞానము నశింపదు. ఈ జ్ఞానము ఇంద్రియములకు చెందినది కాదు. అది మనస్సునకు కూడ అన్వయింపక నిత్యమైన ఆత్మకు సంబంధించి ఉన్నది.

అపవర్గము

ఆత్మకు ప్రవృత్తి కాలంలో జ్ఞానం వల్లనే రాగద్వేషాదులున్నూ ప్రాపంచిక అనుభవమున్నూ కలుగుతున్నది. దుఃఖము యొక్క వికల్పమే సుఖము కాబట్టి దుఃఖమునకు నామాంతరమే సుఖము. నిశ్శ్రేయస మైన సుఖమునకు విషయ సుఖమునకు సంబంధము లేదు.

రాగద్వేష మోహములు దోషములు. వాటియొక్క కారణముల యథార్థతత్త్వ జ్ఞానము వలన అహంకారము నశించును. ఏది లభించుటవలన అహంకారము నశించునో అది తత్త్వజ్ఞానము. తత్త్వజ్ఞానమువలన (ఉత్తరోత్తర అపాయముల వలన) క్రమముగా దుఃఖ జన్మ ప్రవృత్తి దోష మిథ్యాజ్ఞానములు అదృశ్యములగును. అప్పుడు అపవర్గ ప్రాప్తి కలుగును.

ప్రత్యేకమైన సమాధిని (సమాధి విశేష భ్యాసత్) అభ్యాసము వల్ల లభింపజేసుకొని తత్త్వజ్ఞానమును స్థిరము చేసుకొనవలెను.

నిద్రాది దోషములు లేని స్థితి సమాధి. ఆత్మ, ధర్మమునందు ప్రవర్తించినప్పుడు స్వర్గము, అధర్మమున ప్రవర్తించినప్పుడు నరకము కలుగును. రాగద్వేషాదులు నశించిన గాని ప్రవృత్తి నాశనమునకు త్రోవ ఏర్పడదు. రాగద్వేషాదుల నాశనమునకు సమాధి భావన అవసరము. సమాహిత చిత్తస్థితి వన సమాధి వలన వైరాగ్యము కలుగును. వైరాగ్యము వలన ప్రవృత్తి నాశనమై అపవర్గ ప్రాప్తి కలుగును. ఈ సమాధి కూడ పూర్వజన్మకృత ఫలము సంబంధితే. ఈ సమాధిని అభ్యసించుటకు (అరణ్య గుహ పులినాదిప) అడవులు, గుహలు, ఇసుకదిబ్బలు (నదీతీరము) లగినట్టి స్థలములు. ఈ సమాధి లభించుటకై యమనియమ అభ్యాసములు చేయుచు, విధి కృత్యములను అనుష్ఠింపవలెను. విధి కృత్యము అనగా యజ్ఞ అధ్యయన దానములు (త్రివిధ రూపమైన) ధర్మాచరణము. యజ్ఞమనగా తపము అధ్యయన మనగా గురుకుల వాసమున బ్రహ్మచర్యము. దానమనగా గురు సన్నిధానమున దోష నిర్మూలనము. ఈ త్రివిధ రూప ధర్మాచరణము వలన అమృతత్త్వము లభించును. అపవర్గ ప్రాప్తికై — అనసూయాపరులైన విద్వాంసులతో న్యాయ విద్య చర్చించుచూ ఉండవలెను. ఇది గురు సన్నిధానమునందే అవలంబనీయము.

దుఃఖము సర్వబాధాకారణమైనది. దాని నుండి విముక్తియే అపవర్గము. (దుఃఖాభిధానమైన మహాపవర్గ అమరం). అదే న్యాయ దర్శనమున మోక్షము. బాహ్యాంతర ములను పరిశీలించి వైరాగ్య పూర్ణుడై ఉన్నవాడు ముక్తుడు. వాని స్థితి సర్వసంసార బాధా రహితమైనది. అదే నిశ్శ్రేయస స్థానము.

ఈశ్వరుడు

న్యాయ సూత్రములలో నాలుగు చోట్ల మాత్రమే ఈశ్వర ప్రస్తావన ఉన్నది. ఇందులో మూడు చోట్ల పూర్వ పక్ష సంబంధము. కాబట్టి ఒక్క సూత్రమునందు మాత్రమే ఈశ్వర సిద్ధాంతమున్నదన్నమాట.

పురుషుని యొక్క కర్మఫలము తెలియగాలేదు. ఆ కర్మఫలము ఈశ్వరాధీనముగా ఉన్నది. అందుచేత జన్మమునకు పరము కారణము ఈశ్వరుడని అంగీకరించవలెను. (భాష్యకర్తలైన వాత్స్యాయనుని వివరణము). గుణములు కల్గిన ఆత్మకు అంతర్యామి ఈశ్వరుడున్నాడు. ఈశ్వరునకు అష్టసిద్ధులు ఉన్నవి. ఆయన ధర్మాధర్మ సంచయాన్ని పంచ భూతాల్ని, సర్వ ఆత్మ ప్రవృత్తుల్ని శాసిస్తున్నాడు. ఆయన సర్వ భూత కారణుడు. వేదములకు ద్రష్ట, బోధకుడు, సర్వజ్ఞుడు. ఆగమాచ్ఛ ద్రష్టా బోద్ధా సర్వజ్ఞతా ఈశ్వర ఇతి.

న్యాయ దర్శనమునకు అతి ప్రాచీనమైన భాష్యము వాత్స్యాయనునిది. వాచస్పతి మిశ్రులు న్యాయ సూచీ నిబంధనాన్ని రచించారు. ఆ తరువాత ఉదయనాచార్యుల వారి న్యాయ కుసుమాంజలి, జయంతుని న్యాయ మంజరి, భాసర్వజ్ఞుని న్యాయసారము, వర్ధమానుని న్యాయ నిబంధన, న్యాయ శాస్త్రములో ఉత్తమ గ్రంథాలు.

న్యాయ శాస్త్రము ప్రాచీన, నవ్య అని రెండు. ... నవ్యన్యాయము వైశేషికాన్ని సమన్వయం చేసి న్యాయ శాస్త్రాన్ని రక్షించాడు. నవ్యన్యాయములో దివాకరుని 'న్యాయావతారం', మాణిక్యనంది రచించిన 'పరీక్షాముఖం', ప్రభాచంద్రుడు రచించిన 'ప్రమేయ కమల మార్తాండం', గంగేశోపాధ్యాయుడు రచించిన 'తత్త్వ చింతామణి', రఘునాథుని 'దీధితి', జయదేవుని 'ఆలోకము', వల్లభుని 'న్యాయ లీలావతి' విశ్వనాథాచార్యుల న్యాయసూత్ర వృత్తి మొదలగు గ్రంథములు అతి ముఖ్యమైనవి. ఆంధ్ర దేశస్థుడైన అన్నంభట్టుగారు న్యాయ వైశేషికదర్శనాల్ని పూర్వ నవ్యన్యాయాల్ని సమన్వయించి 'తర్క సంగ్రహం' అనే ఉత్తమ గ్రంథం వ్రాశారు.

గణిత బోధనలో కొత్త పద్ధతి

(1వ పేజీ తరువాయి)

కణికలకి వేర్వేరు రంగులు వేయబడి వుంటాయి. వీటికి రంగులు వేయటానికి రెండు కారణాలు వున్నాయి. మొదటిది సంఖ్యకు గుర్తుగా రంగును వాడుతున్నారు. (ఈ లెక్కన లేలేత ఆకుపచ్చ మూడుకు సమానం) రెండవది: ఇందులో ఒక చిత్రమైన పద్ధతి వున్నది. ఉదాహరణకు 2, 4, 8 సంఖ్యలను సూచించే కణికెల్లో ఎరుపు రంగు వున్నది.

ఆయా సంఖ్యలను సూచించే కణికెలకు వున్న రంగులు ఇవి. 1— కణికె సహజమైన రంగు—2 ఎరుపు—3 లేలేత ఆకుపచ్చ, 4—మెజెంతా (ముదురు ఎర్ర ఎరుపు), 5—పసుపుపచ్చ, 6—ముదురు ఆకుపచ్చ, 7—నలుపు, 8—ఎరుపుతో కూడిన గోధుమ వర్ణం 9— నీలం, 10— వంగపండు రంగు. ఈ పద్ధతి ప్రకారం పిల్లలు కూడికలను సులభంగా చేయగలరు. ఎరుపు; లేలేత ఆకుపచ్చ కణికెలను ఒకదానితో ఒకటి చేరిస్తే వాటి మొత్తం పొడవు పసుపుపచ్చ కణికె పొడవుకు సమానంగా వుంటుంది. అనగా $2 \times 3 = 5$ గుణకారాలను కూడా ఈ పద్ధతి ప్రకారం నేర్పవచ్చు. ఉదాహరణకు రెండును మూడుతో హెచ్చవేయాలనుకుందాం. రెండు సంఖ్యను సూచించు కణికెను మూడవ సంఖ్యను సూచించే కణికెను దాటించి మూడవ స్థానంలో పెట్టాలి. ఆ స్థానంతో అసలు ఏ కణికె వున్నదో ఆ సంఖ్యే దీనికి జవాబు. అంటే లేలేత ఆకుపచ్చను ఎరుపును దాటించి పెడితే ముదురు ఆకుపచ్చ వస్తున్నది. $(2 \times 3 = 6)$ గుణకారాన్ని ఇంకో విధంగా కూడా నేర్పవచ్చు. మూడు ఎరుపు కణికెలను లేక రెండు లేలేత ఆకుపచ్చ కణికెలను చేర్చి అవి ముదురు ఆకుపచ్చ కణికె పొడవుకు సమానం అని చూపిస్తే సరిపోతుంది.

బ్రిటన్‌లో కనిపెట్టబడిన 'రంగుల పద్ధతి' రంగుల ద్వారా గణితాన్ని నేర్పే పద్ధతిని మరికొంత దూరానికి తీసుకుని పోతున్నది. ఇందులో మొత్తం 12 కణికెలు వుంటాయి. ఏ సంఖ్య కణికెకు ఏ రంగు వుంటుందంటే 1—తెలుపు, 2—గులాబీ, 3—నీలం, 4—ఎరుపు, 5—పసుపుపచ్చ, 6—మావ్ (ఒకరకం ఊదా), 7—బూడిద రంగు, 8—గాఢమైన ఎరుపు, 9—ముదురు నీలం, 10—వంగపండురంగు, 11—బూడిదరంగు, 12—మావ్.

కణికెల పొడవులను బట్టి క్యూసెనైర్ కణికెలలో మాదిరిగానే ఇందులో కూడా కూడికలు, తీసివేతలు చేస్తారు కాని ఈ పద్ధతిలో ఏ రెండు రంగులను కలిపితే ఏ రంగు వస్తుందో గుణకారాల ద్వారా నేర్పుతారు. 2×3 అంటే గులాబీ × నీలం అన్నమాట. ఈ మొత్తం ఆరవ కణికె 'మావ్'కు సమానం. విద్యార్థి తన రంగుల పెట్టెను తీసి గులాబీని, నీలం రంగులతో కలిపితే 'మావ్' రంగు వస్తుంది.

భాజకాలు లేని 'ప్రైమ్' సంఖ్యలు ఈ పద్ధతిలో బూడిద వర్ణం చాలాదాకా ముదురు వర్ణంతో సూచిస్తారు. సంఖ్యలు పెద్దవైన కొద్దీ అవి ఎక్కువ గాఢంగా వుంటాయి.

చిన్న పిల్లలకు గణితాన్ని నేర్పటంలో రంగుల అవసరం వున్నదా అనే ప్రశ్న ఒకటి వస్తుంది. రంగులు అవసరమైనవనే వాదాన్ని ఉపాధ్యాయులు అంగీకరించటం లేదు. తెలుపు, ఎరుపు, లేలేత ఆకుపచ్చ— ఇలా రంగుల్లో లెక్క పెట్టడం నేర్చుకున్న పిల్లలు తిరిగి వాటిని సంఖ్యల్లోకి మార్చి 1, 2, 3 అంటూ చెప్పలేక పోతున్నారని కొంతమంది ఉపాధ్యాయులు అంటున్నారు. రంగుల పద్ధతిలో కణికెల రంగులు ఒకదానితో ఒకటి కలిసి పోతున్నాయని, వాటిలో వున్న తేడాను చిన్న పిల్లలు, ముఖ్యంగా ఆడపిల్లలంత సులభంగా రంగుల్లో తేడాలను పసికట్టలేని మగపిల్లలు పోల్చుకోలేకుండా వున్నారని మరి కొంత మంది అభిప్రాయపడుతున్నారు. ఈ రంగులు తేడా తెలియకుండా వున్నాయన్నా, తెలుస్తున్నాయన్నా రంగులు లేకుండా కంటితో చూసి ఏ కణికె పొడవు ఎంతో పిల్లల్ని పోల్చుకోమనటం మంచి పద్ధతి అవలేం. కణికెలకు రంగులు వుంటే పిల్లలు తేలికగా గుర్తు పట్టగలరు.

రంగుల కణికెలను వుపయోగించటం ప్రారంభించినప్పుడు పిల్లలను మొదట్లో వారి యిష్టానుసారం వాటితో ఆడుకోనిస్తారు. పిల్లలు తమంతట తాము వాటితో పరిచయం చేసుకుంటారు. ఉపాధ్యాయులు వెనకనుండి వారికి సాయం చేస్తారు. ఊహాజనితంగా బోధించటం చాలా తక్కువగా వుంటుంది. పిల్లలు కణికెలను రైలు పెట్టెల మాదిరిగా ఒకదానితో ఒకటిచేర్చి వాటి పొడవుల మొత్తం దేనికి సమానమో తెలుసుకుంటారు. ఈ విధంగా వారు తమంతట తామే అంకెల మధ్యవుండే సంబంధాలను, ఆధారాలను తెలుసుకుంటారు. ఉదాహరణకు వారు రెండు, మూడు కలిపితే, అరు, నాలుగు కలిపితే లేక మూడు మూడులను ఒకటితో కలిపితే పది వస్తుందని కనిపెడతారు. వరుసలు వరుసలుగా పేర్చబడిన కణికెలు ఇదే అంశాన్ని నిరూపిస్తాయి.

ఇంతే కాదు, పిల్లలు ఒకటవ సంఖ్య కణికెలు అయిదు, అయిదవ సంఖ్య కణికెకు సమానం అని తెలుసుకుంటారు. సంఖ్యకు రెండు అర్థాలు వున్నాయి. సంఖ్యను కొన్ని యూనిట్ల సముదాయంగా భావించవచ్చును. దానిని ఒక సముదాయానికి కొలతగా కూడా చూడవచ్చును. ఈ రెండింటిని పిల్లలు ఈ పద్ధతిలో నిరూపిస్తున్నారు. తర్వాత కూడికలు, హెచ్చవేతలు, భాగహారాలు, సూక్ష్మ హారాలు వాటంతటవే వస్తాయి. ఈ లెక్కలను పిల్లలు కణికెల సహాయంతో సులభంగా చెయ్యగలరు.

ఈ రెండు పద్ధతులలో ఏదో ఒక పద్ధతిని వాడుతున్న ఉపాధ్యాయులు ఆ పద్ధతి సహాయంతో పెద్ద పెద్ద లెక్కలను కూడా చెప్పగలుగు తున్నారు. వారు విస్తీర్ణం లేక ఘన పరిమాణాలకు గుర్తుగా కణికెలను ఉపయోగించి బీజ గణితంలోని కష్టమైన సిద్ధాంతాలను కూడా పిల్లలకు తేలికగా నేర్పగలుగు తున్నారు. ఉదాహరణకు ఒక చదరపు వైశాల్యం నుండి మరొక చదరపు వైశాల్యాన్ని తీసివేస్తే ఎంత వస్తుందో వారు ఈ పద్ధతి ద్వారా పిల్లలకు బోధపరుస్తున్నారు. కాని పలువురు ఉపాధ్యాయులు కణికెలను సహాయ పరికరంగా వాడుకుంటున్నారు. పిల్లలకు ఎనిమిదేళ్ళు, తొమ్మిదేళ్ళు రాగానే వారికి కణికెలతో లెక్కలు చేసే అలవాటును తప్పించటానికి వారు చూస్తున్నారు.

ఈ కణికెలతో లెక్కలు చేసే పిల్లలు పూర్తిగా ఆ పనితోనే నిమగ్నులై వుండటం కనబడుతుంది. మొదట్లో వారేదో తమ యిష్టానుసారం ఆడుకుంటున్నట్లు కనబడుతుంది. కాని తొందరలోనే వారిని ఇతరులు నడిపిస్తున్నట్లు, దాని కొక ప్రయోజనం వున్నట్లు స్పష్టం అవుతుంది. పిల్లలు లెక్కలు చేసి వాటిని ఒక చోట వ్రాసి పెడతారు. అతి దీర్ఘమైన వ్యాసాలు, ఒక్కొక్కసారి విద్యార్థులను తప్పుదారి పట్టించే వ్యాసాలు లేకుండానే క్లిష్టమైన గణిత సిద్ధాంతాలను విద్యార్థులు నేర్చుకుంటున్నారు.

తెలివైన పిల్లలు మంచి నైపుణ్యాన్ని సంపాదిస్తున్నారు. వారు కష్టమైన లెక్కలను కూడా కణికెల సహాయంతో చెయ్యగలరు.

కణికెలతో లెక్కలు చేసుకుంటున్న పిల్లలను చూస్తుంటే విమాన చోదకుడు యంత్ర పరికరాలను అటూ ఇటూ త్రిప్పుతూ వుంటే చూస్తున్నట్లుగా వుంటుంది. విమాన చోదకుడు ఏం చేస్తున్నాడో చూసేవారికి తెలియదు. కాని నైపుణ్యంతో కూడిన పనిని చేస్తున్నాడని మాత్రం తెలుసు. దాని ఫలితం వెంటనే కనపడుతుంది కూడా.

ఈ పద్ధతుల ప్రకారం గణితాన్ని నేర్చుకునే పిల్లలకు గణితానికి సంబంధించిన విషయాలు వాటంతటవే తెలుస్తాయి. చాలా మంది పిల్లలు కష్టమైన లెక్కలు అనుకున్న వాటిని వీరు ఎంతో తేలికగా చేయటం ఈ విషయాన్ని నిరూపిస్తుంది. పెద్ద పెద్ద బరువులు, తూకాలకు సంబంధించిన లెక్కలను మాత్రం వీరు చేయలేక పోతున్నారు. ఇందుకు వారికి తూకాలు, బరువులను గురించి తెలియక పోవడం, ఆ లెక్కలను చేయటానికి చాలాసేపు పట్టడం చాలా వరకు కారణం.

ఈ లోపాన్ని నివారించటానికి పలువురు ఉపాధ్యాయులు పాత క్రొత్తలను మేళవించే విధానాన్ని అనుసరిస్తున్నారు. కాని ఆధునిక విద్యాబోధనలో కార్యాచరణకు సంబంధించిన అంశాలను లెక్కలోకి తీసుకోవలసివుంటుంది. పిల్లల తల్లిదండ్రులు, కొంతమంది ఉపాధ్యాయులు మునుపటి మాదిరిగా కొత్త పద్ధతులను స్వీకరించటానికి సిద్ధంగా వుండరు.

రంగుల కణికెలు పిల్లలను తీవ్రంగా ఆకర్షిస్తున్నాయి. వాటికి స్పష్టమైన విలువ కూడా వున్నది. అయితే గణిత బోధనకు లభ్యం అవుతున్న పరికరాలు ఇవి ఒక్కటే కావు. అనేక కొత్త పద్ధతులు నిరంతరం వస్తున్నాయి. వీటన్నిటిపైనా కొంత తర్జన భర్జనలు జరుగుతూనే వున్నాయి. అయితే ఇందులో ఒక శుభ లక్షణం కనబడుతున్నది. ఇంత వరకు గణిత బోధన ఎంత మాత్రం సంతృప్తికరంగా లేదని గ్రహించి దానిని అభివృద్ధి పరిచే మార్గాలను కనుగొనటానికి ప్రయోగాలు చేయాలనే ఆకాంక్ష అందరిలోను నేడు కనబడుతున్నది.

కొత్త కస్సిడి బొట్టు

(1వ పేజీ తరువాయి)

మాచిపోయాడు, ఈ ఉద్యోగాలలో ఒక్క తెల్ల వాడైనా కనిపించలేదు. ప్రతి గవర్నమెంట్ ఏజెంట్ సింహళీయుడో, తమిళుడో, బర్ఘర్ జాతీయుడో.

యాభై సంవత్సరాల క్రితం నాకు బాగా తెలిసిన జాఫ్నా, మనార్, కాండీ, హంబన్‌టోటాలలో అన్ని ప్రాంతాలకు, అన్ని కచ్చేరీలకు నేను వెళ్లాను. ప్రతిచోట గవర్నమెంట్ ఏజంట్ నాకు తన కచ్చేరీలు, జిల్లా చూపించాడు. నేను మరొక సారి పరిపాలన వ్యవస్థను లోపలినుంచి పరిశీలించాను. పరిపాలన వ్యవస్థ కొన్ని విధాల చూస్తే, సరిగ్గా అప్పటిదే. కాని, ఇతరవిధాలుగా చూస్తే నాకాలంలో వున్నదానికంటే పూర్తిగా భిన్నం. అప్పటిదే అని ఎందుకన్నానంటే అప్పటి సివిల్ సర్వీసెస్‌ను వదలిపెట్టకుండా తీసుకున్నారు. పరిపాలనలోని అప్పటి ప్రధానాంశాలను తీసుకున్నారు. పాత సివిల్ సర్వీస్ సంప్రదాయాన్ని విడనాడలేదు. పాతకాలపు పరిపాలనలో ఇండ్లు కుటుంబాన్ని నిర్వహించడంవంటిదన దంతో పెంచేవాలేదు. గవర్నమెంట్ ఏజంట్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ ఏజంట్లు చాలవరకు తమ రాష్ట్రం సేవలోనో, జిల్లా సేవలోనో నిమగ్నులై వుండేవారు. మా సిక్కన్నిటి ఉత్తరదాయిత్వం లేని వుండేవికావు. ప్రజల అభివృద్ధికోసం పాటుపడే వాడు—అయితే ఆ ప్రజలు స్వతంత్రులు కారు. అస్వతంత్రులు. 1960 లో గవర్నమెంట్ ఏజంట్లు వైఖరి చాలవరకు అప్పటి దానివంటిది.గానే నాకు తోచింది—తమ జిల్లాల, జిల్లా ప్రజల మేలుకోసం శక్తి శ్రద్ధలతో తండ్రిలాగ కృషిచేయడం.

కాని, 1910 కి, 1960 కి ఒక పెద్ద వ్యత్యాసం వుంది. 1910 లో లంకప్రజలు ఇంగ్లండులో జన్మించిన శ్వేతజాతివారితో పాలింపబడేవారు. 1960 లో లంకావాసులు తమను తామే పరిపాలించుకుంటున్నారు. ఇది గొప్ప మార్పు. అప్పటి తండ్రిపెత్తనం వంటిది ఇంకా వున్నప్పటికి పూర్వం బ్రిటిష్ రాజ్యంలో ఆసియాలో తెల్లవారి జీవితాలు, పరిపాలన పద్ధతి అవాస్తవికంగాను ఏదోపాటుకం వలెగాను వుండేవి. మేమెంత కష్టపడి పని చేసినా—నా ఏడు సంవత్సరాల పదవీ కాలంలో నేను ఒక్కసారికూడా సెలవు తీసుకోలేదు. వారం—ఏడురోజులపాటు రోజుకు 12 మొదలు 16 గంటలు పనిచేసేవాడిని— అయినా ప్రభుత్వంలో ఒక రకమైన అలసత్వం, నిదురపాటు కనిపించేవి. పితృతత్వ ప్రభుత్వంలో ఈ లక్షణ మెత్తు తప్పదు. ఎందుకంటే, ఈ ప్రభుత్వ పద్ధతిలో పై అధికారులదే పెత్తనం వుంటుంది. కిందివారిలో జడత్వం వుంటుంది. పైవారిచ్చే తమ్మం కిందివారిలో కనిపించదు. ఈ కాలంలో ఏ పోట్లాటలోతప్ప మరేవీ ప్రజలకుగాని, ప్రభుత్వానికిగాని కలతపెట్టేవికావు. ఎందుకంటే ప్రతి సివిల్ అధికారికీ పైనుంచి ఎలాటి ఒత్తిడి వుండేదికాదు. అతడు కొలంబోలోని కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే బాధ్యుడు. ఆలంక కేంద్ర ప్రభుత్వమేమో లండన్‌లోని వలస కార్యాలయానికి బాధ్యమైనది. ఈ రెండూ అకాలంలో చాలవరం లో వుండేవి. టెలిఫోన్ సంబంధాలులేవు. త్వరగా వెళ్లడానికి కార్లు కూడా తక్కువ. ఇప్పుడేమో పరిస్థితి పూర్తిగా భిన్నం. సివిల్ సర్వీస్ వైఖరి పితృతత్వమే అయినప్పటికీ, ఆ సర్వీస్‌వారు దేశంలోనే వుంటారు, స్వదేశవాసులు, అక్కడి ప్రజలతోనివారూను. కచ్చేరి వరాండాలో కిటకిటలాడే ప్రజలు అధికారుల జాతివారే, గవర్నమెంట్ ఏజంటు (కలెక్టరు) మాట్లాడే భాషే మాట్లాడుతారు. వారిమధ్యన ఎలాటి అవరోధాలూలేవు. అందువల్ల కిందినుంచి కూడా ప్రజలలో నిరంతరం చైతన్యం తొణికిసలాడుతూ పైకి కూడా ప్రవహిస్తుంది. రెండవది—ప్రస్తుతం ప్రజాస్వామ్య పార్లమెంటరీ ప్రభుత్వం ఏర్పడివుంది. గవర్నమెంట్ ఏజంటు కొలంబోలోని ఎన్నుకోబడిన ప్రభుత్వానికి, మంత్రులకు బాధ్యుడు. ఇతనికి టెలిఫోను వుంటుంది. మంత్రి కొన్ని క్షణాలలో కొలంబో నుంచి గవర్నమెంట్ ఏజంటున్న జిల్లాతో సంబంధం పెట్టుకోగలడు, వ్యవహారాలు వెంటనే తెలుసుకోగలడు.

ఇవన్నీ ప్రభుత్వాన్ని మరింత ప్రజారంజకంగాను, చైతన్యవంతంగాను చేస్తాయి. కాని నేటి సివిల్ సర్వీస్ అధికారులు పితృవాత్సల్యమున మమ్ముల్ని అనుమర్చారు. సామ్రాజ్యవాదులు, అని తోసివేయకుండా, మంచిగా ఆలోచించ తలపెట్టడమువెది నాకు చాల కుతూహలం కలిగించింది. ఒక గవర్నమెంట్ ఏజంటు నాతో రెండు మూడుసార్లు "మీ కాలంలో మీరు అదృష్టవంతులు. మీపని మీరు చక్కగా చేసుకో గలిగేవారు. పైవారు మీ పనిలో జోక్యం చేసుకొనేవారుకారు. అందువల్ల పూర్తిగా మీ జిల్లా బాగుకోసం మీరు పాటుపడడానికి అవకాశంవుండేది. ఇప్పుడేమో మంత్రులు, ప్రభుత్వం నిరంతరం మా పనిలో జోక్యం చేసుకోడం తటస్థిస్తున్నది. వారికి కావలసినవి వారివి" అన్నాడు.

ఇలాటి ఇబ్బందులు—పితృతత్వ ప్రభుత్వం నుంచి ప్రజాస్వామ్యానికి మారేటప్పటి లక్షణాలు— తప్పవు. 1960 లో పలువురు రాజనీతిజ్ఞులు సివిల్ సర్వీస్ మధ్యయుగాల జమీందారీతత్వమనో, సామ్రాజ్యవాద పద్ధతి అనో తలపడిందారని నా విశ్వాసం. కాని, ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఈ సివిల్ సర్వీస్‌లో కొంత మార్పు చెందిందని భావిస్తున్నాను. అయితే, ఈ సర్వీస్ అత్యుత్తమమైన పనిని చేస్తున్న దనడంలో సందేహంలేదు. మేము వెళ్ళిన చోట్లల్లా ఎంతో అభివృద్ధి చెందాయి. వెనుక కాలంతో కంటే ఇప్పుడు కలిగిన అభివృద్ధి, సంపదభ్యుదయానికి నాకెంతో ఆశ్చర్యం కలిగించింది. ఇది ముఖ్యంగా హంబన్‌టోటా వంటి వెనుకబడిన జిల్లా విషయంలో మరింత గణనీయమైనది. 1910లో జన నివాసం లేని, దీనం అడవులు, ఉప్పులు వేసు కొట్టే వనరులుగల వరి చేలుగా, అభివృద్ధిమార్గంలో వున్న గ్రామాలుగా రూపాంతరం చెందాయి.

లంకలో 1960 కి 1910 కు మధ్యన ఏర్పడిన గొప్ప వ్యత్యాసం జీవితగతిలో వేగం. 1910 లో నేను పాలించిన హంబన్‌టోటా జిల్లాలో మేము ఎక్కడికెళ్లేవో, గుర్రం మీదనో ప్రయాణించేవాళ్లం. మా జీవిత గతిలో వేగం గంటకు నాలుగు మొదలు, ఎనిమిది మైళ్ళు మాత్రమే. నేడు ప్రతివారూ కార్లలో ప్రయాణం చేస్తున్నారు. జిల్లాలో ఒక మూలనుంచి మరొకమూలకు పెద్ద పెద్ద బస్సులున్నాయి. జీవిత గమనవేగం గంటకు ఆరేడు మైళ్ళకాక, 40, 50 మైళ్ళు.

గ్రంథసమీక్ష

వెలుగుబాటలు

(వనితాలోకం వ్యాసాలు)

(రచయిత్రి: శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు—1. వెల సాధారణ ప్రతి రూ.)

స్త్రీలకు సంబంధించిన విద్య, వైజ్ఞానిక సాహిత్య సాంస్కృతిక విషయాలను చర్చిస్తూ ఆపూర్వ కొంతకాలం రచయిత్రి ఆంధ్రసచిత్రవారపత్రికలో 'వనితాలోకం' శీర్షిక క్రింద వ్రాసిన వ్యాసాలు ఇప్పుడీ సంకలనం రూపంలో తెలుగుపాఠకులకు సమర్పింపబడినవి. విద్యావంతురాలుగా, బహుగ్రంథకర్తగా, సృజనాత్మక రచయిత్రిగా, శ్రీ బూర్గుల రామకృష్ణారావు వంటి సంస్కారవంతుల అభినందన విషయాలైన సంఘసేవకురాలిగా, ఆదర్శ గృహిణిగా, రచయిత్రి యొక్క సంస్కారం, వ్యక్తిత్వం ఈ వ్యాసాలలో తొంగిచూస్తూ ఆమె విదుషీమణి అన్న అభిప్రాయాన్ని చదువరులకు కలుగజేస్తున్నాయి. చర్చించిన అంశములను బట్టి ఈ వ్యాసములను పదివిషయము లుగా వర్గీకరించవచ్చు. 1. పిల్లలపెంపకం, 2. స్త్రీలసమస్యలు 3 ఆహారము 4 ఆరోగ్యము, 5. క్రీడలు, 6. వ్యాయామము, 7. పుస్తకములు, పత్రికలు, 8. ప్రచారసాధనాలు, 9. విద్య, 10. ప్రసిద్ధ వ్యక్తులు— ప్రతి వ్యాసంలోనూ నేటిఆధునిక జీవితంలో ముఖ్యంశాలను ప్రస్తావించి, ప్రత్యక్షమైన రీతిలో ఆవశ్యకములైన అంశాలనే ఆచరణ సాధ్యమైన తీరులో చర్చించడం జరిగింది. సందర్భానుసారంగా రచయిత్రి తగు హెచ్చరికలు ఇచ్చారు. సంప్రదాయాలనూ, ఆచారాలనూ స్పృశించారు. వాడుకలోవున్న కథలనూ, పిట్ట కథలనూ, 1 జనవాక్యాలనూ ఉట్టంకించారు. మన సాహిత్యంలో నుంచి మంచి పద్యాలను ఉదహరించారు. ఈవిధంగా ఈ వ్యాసాలలో ఎక్కువ్యక్తిత్వం, విజ్ఞానం, వ్యక్తిత వైదుష్యం కన్పిస్తాయి. ప్రసిద్ధ వ్యక్తులలో శ్రీ జవహర్లాల్‌నెహ్రూ, కార్వే మహర్షి వైజ్ఞానిక కుటుంబీకుడు మేరీక్యూరీ, ఐన్‌స్టీన్ అను గూర్చి, విశ్వశాంతికి కృషి చేసిన జేన్ ఏడమ్స్‌ను గూర్చి, బొంబాయి మేడమ్‌మేయర్ మహాత్ముల నోబెల్ గూర్చి, మూగ బధిరాంధులకు సేవచేసిన డా. హెలెన్‌కెల్లర్‌ను గూర్చి మంచివ్యాసాలు ఈ సంపుటిలో వున్నాయి. ఒకానొక వాగాడంబర విశిష్టమైనదా లేదా నిర్ణయించడానికి అందులో ఉత్తమ విదుషీమణుల ప్రభావాన్ని కూడా గణనకు తీసుకోవాలని ఎమర్సన్ మహాశయుడన్నాడు. కనుక అత్యధిక ప్రచారంలోవున్న పత్రికలు అప్పుడప్పుడు కొన్నిక గన్న విదుషీమణులతో స్త్రీ జనాభ్యుదయాన్ని గూర్చి బాల సంక్షేమాన్ని గూర్చి ఇట్టి వ్యాసాలు వ్రాయించి ప్రచురించడం, వాటిని ఇలా సంపుటాలుగా భద్రపరచి అందరి అందుబాటుకు తేవడం వనితాలోకానికి చేసిన మహోపకారమని చెప్పవచ్చు. గ్రంథాలయాలలోని స్త్రీల విభాగంలో వుండవలసిన పుస్తకం. — వాణీకుమారి.

మార్గదర్శి

(రచన:—బి. వి. రమణారావు. ప్రచురణ నవజ్యోతి పబ్లికేషన్స్, విజయవాడ—2. వెల రూ. 3—50.)

నవలలోగాని, కథలోగాని పాత్రల రూపు రేఖా స్వభావాలు చిత్రించటానికి రచయితలు తమ తమ అభిరుచులు, శక్తి సామర్థ్యాలను బట్టి విభిన్నమైన పద్ధతులను ఎన్నుకొంటారు. సంపుటాలు, కథాగమనవల్ల చిత్రణ జరిగితేనే అది ఉత్తమ పద్ధతి అని రూలేమీ లేకపోయినా, ఫలానా మనిషి ఫలానా రకంగా ఉంటాడు లేక ఉంటుంది అని టూకీగా నాలుగు వాక్యాల్లో చెప్పేయటం, రచనకు ప్రధానమైన ఉత్కంఠకు కొంత హాని చెయ్యగల అవకాశం లేకపోలేదు.

'మార్గదర్శి' నవల వ్రాసిన బి. వి. రమణారావుగారు పైవిధమైన రచనా పద్ధతిపై అధికారంతుండగిన వయస్సు ఆయనకు ఉన్నదని అనిపిస్తుంది. మనిషితలంగావుండే హాస్యాన్ని ఈ నవలలో చదువరులు గమనిస్తారు. అయినా ఆయన పాత్రల స్వభావాల్ని వేరుగా తమ వాక్యాల్లోనే చెప్పారు. అంతేకాక కొన్ని కొన్ని ప్రకరణాలు, నాటకాలలో రంగాల మొదటి భాగాల రీతిని ప్రారంభమై పాత్రలు 'ప్రవేశిస్తాయి'. ఈ పద్ధతి, తెలుగు నవలలకి సంబంధించినంతవరకు పరికొత్తదనపమేకాక, వింతగా కూడా తోసించేస్తుంది.

నవలలో కథ మామూలు ప్రేమాయణానికి సంబంధించింది. నాయకుడు వేణు, అతనికి అప్పాంగి కావలిసివున్న లలిత ఒకానొక నర్సింగ్‌హోంలో కలుసుకున్న దృశ్యం మినహా మిగతా సంపుటనల్నీ కాల్పనికంగానే కనిపిస్తాయి. 'ఆమె వయస్సు యాభై అరేళ్ళుంటాయి' వంటి వాక్యాలు అక్కడక్కడా కనిపిస్తాయి.

పుస్తకముద్రణ, ముఖచిత్రం అందంగా ఉన్నాయి. — 'శివ.'

మా మహారాజుతో దూర తీరాలు

రచయిత—శ్రీ కురుమెళ్ల వెంకటరావు పుటలు—డెమ్మీ 216. వెల—5—00. ప్రాప్తిస్థానం—రచయిత, 15—57, ఇరవై మంజిల్ కాలనీ, హైదరాబాద్.

కీర్తిశేషులు శ్రీ పిఠాపురంరాజాగారితో విదేశీ పర్యటన సాగించి గడించిన అనుభవాలను ...

ఇదే అసలు జీవితంలో ప్రతి విషయంలోను పెద్ద వ్యత్యాసం తెస్తుంది. పాత గ్రామజీవితం చాలవరకు రూపుమాసిపోయింది. ఇది పెక్కు విధాల పూర్తిగా మంచి విషయమే—అయినా, ఆ పెద్ద పాత రోజులలోను ప్రశాంతమైనవి, మంథరమైనవి కొన్ని వుండేవి. అందుకే నాకు చాల ఇష్టం. వాటికోసం నేను విచారపడకుండా వుండలేను.

(కొలంబో వరల్డ్ సర్వీస్.)

అంతరిక్ష విజయం

ఇటీవల జరిగిన రోదసీ యాత్రాది వివిధ విజ్ఞాన విషయాలనూ తెలిపే పుస్తకం.

(IVవ పేజీ చూడుడు)

చూచిన విషయాలను రచయిత అత్యంత శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారు వ్రాసిన లేఖల సంపుటి ఇది. ఈ లేఖలద్వారా రచయిత వివిధ దేశాల సాంఘిక, చారిత్రక, వైజ్ఞానిక, సాంస్కృతిక విషయాలు తెలియజేశారు.

ఖగోళ శాస్త్రజ్ఞ మెక్‌క్రియా

(1వ పేజీ తరువాయి)

లతో సిద్ధాంతరీత్యా ఒక నమూనాను నిర్మించటం వుత్తమమైన పద్ధతి.

1935 లో ప్రొఫెసరు మెక్‌క్రియా సృష్టి విషయక శాస్త్రంలో 'పరిశీలించగల సంబంధాలు' అనబడే వాటిని గురించి తొలి పరిశోధన జరిపారు. ఆనాటి నుండి ఆయన ఈ అంశంపై పలుబడి పరిశోధనా వ్యాసాలను రచించారు. మొత్తం మీద సాపేక్షక సృష్టి విషయక శాస్త్రానికి ఆయన ఎంతో సేవచేశారు. ప్రస్తుతం ఆయన సృష్టి సిద్ధాంతానికి సాపేక్ష సిద్ధాంతాన్ని విస్తరింపటం గురించి పరిశోధన జరుపుతున్నారు.

ప్రొఫెసరు మెక్‌క్రియా ఇంకా యిలా వివరించారు: "సృష్టి విషయక శాస్త్రం విశ్వం యొక్క పుట్టుపూర్వోత్తరాలు, పరిణామం, సాధారణ నడవడికలకు సంబంధించినది అన్న మాట నిజమే. కాని దీనికి ఇంత కన్నా లోతైన నిర్వచనం వున్నది. దానిని నేను ప్రజలకు గుర్తు తేవాలను కుంటున్నాను. ప్రయోగశాలలో మనం పరమాణువులు, ఘన పదార్థాలు, లవణాలు మున్నగు వాటిని పరిశీలించ వచ్చును. ఈ వస్తువులు వున్నాయి, వాటిని ప్రయోగశాలలో చూడ వచ్చును. అవే విషయం మినహా మనకు వాటితో ఎట వంటి ఆసక్తి వుండదు.

"ఇవి ఎక్కడ వున్నాయి, ఎందుకువున్నాయి అనే విషయాలతో మనకు ఆసక్తి లేదు. కాని సృష్టి విషయక శాస్త్రంతో మనకు వేరొక విధంగా వస్తువుల పునికితో సంబంధం వుంటుంది. ఇందులో పాలపుంతలు, పాలపుంతల సముదాయాల వంటివి ఎక్కడ వున్నాయి, ఎందుకు వున్నాయి అనే విషయాలలో మనకు ఆసక్తి వుంటుంది. అందువల్ల ప్రయోగశాలలో నేర్చుకునే శాస్త్రానికి సృష్టి విషయక శాస్త్రానికి మధ్య తీవ్రమైన వ్యత్యాసం వున్నది.

"ఈ తేడా చాలా ముఖ్యమైనది. మనకు మామూలుగా అర్థమయ్యే రీతిలో భౌతిక శాస్త్రానికి సంబంధించిన మూలాధారాలు యంత సృష్టి విషయక శాస్త్రానికి సంబంధించిన సమస్యల వన్నిటినీ పరిష్కరించవచ్చునని గట్టి నమ్మకం లేదు. నా అంతట నేను కూడా అవి వుపయోగపడతాయని అనుకోను.

"మామూలు పద్ధతిలో భౌతికశాస్త్ర సూత్రాలను వర్తింప చేసినప్పుడు మనం పరమాణువు, వాయువు మున్నగు వాటిని ఊహించగలం. కాని వాటికి విశ్వం మూల పునాదిగా వున్నది. ఈ పునాదిపై నిలబడి అవి పని చేస్తున్నాయి. వేరొక విధంగా చెప్పాలంటే దీనిని పునాదిగా చేసుకుని మనం చిన్న చిన్న హెచ్చుతగ్గులతో వ్యవహరిస్తున్నాం. కాని ఇదే విధంగా మనం విశ్వంలోని పెద్ద పెద్ద భాగాలతో వ్యవహరించే పక్షంలో మన అంచనాలు మరీ మరీ తప్పుతాయి."

జీవితంలో ఆయనకున్న ముఖ్యమైన సరదాలలో ఒకటి వివిధ దేశాలను పర్యటించటం. సృష్టి విషయక శాస్త్రం ద్వారా ఆయనకు ఈ సరదా తీరు తున్నది. ఆయన ప్రపంచంలోని ప్రముఖ ప్రయోగశాలలను తరచు సందర్శిస్తూ వుంటారు. అక్కడ ఆయన సహోద్యోగులతో వుండాలన్ని పరిశీలించే ఖగోళ శాస్త్రజ్ఞులతో నేటి ఖగోళ శాస్త్ర సమస్యలను గురించి చర్చిస్తారు. ఇటీవల ఆయనను అరిజోనా (అమెరికా) లోని కిట్‌పీక్ లో వున్న జాతీయ ఖగోళ శాస్త్ర ప్రయోగశాలకు సందర్శక ఖగోళ శాస్త్రజ్ఞునిగా నియమించారు.

నేడు ప్రపంచమంతటా ఖగోళశాస్త్రంలో ఆసక్తి కనబడు తున్నది. ఈ ధోరణిని ప్రొఫెసరు మెక్‌క్రియా మెచ్చుకుంటున్నారు. "విజ్ఞాన శాస్త్రంలో ఖగోళశాస్త్రం ప్రధానమైన భాగం అని మానవానికం అనాదిగుండి భావిస్తూ వస్తున్నది. భౌతిక శాస్త్రపు ప్రయోగశాలలో మనకు లభించే స్థాయికన్నా పెద్ద స్థాయిలో పరం భౌతిక వస్తువుల నడవడికను గూర్చి అధ్యయనం చేయగల స్థితిలో వుండటం అవసరం" అని ఆయన అంటారు.

కాని సృష్టి విషయక శాస్త్రం ఒక్కటే ఆయన వృత్తి కార్యకలాపం కాదు. ఆయన చాలావరకు గణిత బోధనలో నిమగ్నులై వుంటారు. తన విద్యార్థుల యొక్క భావి పురోగమనాన్ని ఆయన ఆసక్తిగా కనిపెట్టి చూస్తూ వుంటారు. ఆయన పాత విద్యార్థులలో పలువురు యిప్పుడు తామే గణిత శాస్త్ర చర్యలను చేస్తున్నారు.

గణిత, ఖగోళ శాస్త్రాలలో ఆయనకున్న ఆసక్తిని పంచుకుంటున్నవారు ఆయన విద్యార్థులు మాత్రమే కాదు. ఆయన కుమార్తెలలో ఒకామె (ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు) ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఖగోళ శాస్త్ర వేత్తగా వున్నది. ఆయన తన కుమార్తెను గురించి యిలా అన్నారు:— "నిజమైన ఖగోళ శాస్త్రవేత్త ఆమె కాని నేను కానని నేను ఎప్పుడూ చెబుతుంటాను. ఎందుకంటే ఆమె నక్షత్ర మండలంలోని వస్తు విశేషాలను పరిశీలిస్తూ వుంటుంది. నేను వాటిని గురించి కేవలం ఆలోచిస్తూ వుంటాను."

వ్యవసాయానికి అగ్రప్రాధాన్యం చతుర్థప్రణాళికలో ఆశారేఖ

పెట్టుబడి ప్రణాళికను ముఖ్యం, గౌణం అని రెండు భాగాలుగా విభజించాలి. ఆర్థికాభివృద్ధి సుస్థిరంగా జరగాలనే దృష్టితో గౌణ భాగంలో వ్యయాన్ని వాయిదా వేయడానికిగాని, తగ్గించడానికిగాని, అవసరమైతే వదులుకోవడానికిగాని సంకోచపడరాదు.

పెద్ద ప్రణాళికలు ... చతుర్థ ప్రణాళిక విషయంలోనే. ప్రస్తుత ప్రణాళికలో ఉద్దేశించిన పెట్టుబడి 23,750 కోట్లు. దీనిలో 16,000 కోట్లు ప్రభుత్వరంగం వాటా. ఇది తృతీయ ప్రణాళికలో ప్రభుత్వరంగానికి కేటాయించిన 8,631 కోట్లకు రెట్టింపు మొత్తం. ఈ పెట్టుబడి వర్ధిల్లాలి అల్యాశగా కనిపిస్తుంది.

భారత ప్రజల దారిద్ర్యన్ని తలచుకొంటే, మనం ఇలాంటి పెద్ద ప్రణాళికకోసం ఆశపడడం నిర్హేతుకమేమీకాదు. మనం తగినంత బృహత్తర పథకాలను రూపొందించుకోకుండాపోతే, ఇక పది పదిహేను సంవత్సరాలలో అసంభావ్య పరిస్థితిని మనం ఎదుర్కోవలసిరావచ్చు. కాని, ఇటీవల ప్రిన్స్ టన్ బెర్నాన్ ఒక ప్రసంగంలో అన్నట్లు మనం నిర్ణయించుకున్న లక్ష్యాలను మనం చేరలేకపోతే "మనం అవాస్తవికమైన పనిని చేస్తున్నామన్నమాట." ఈ ప్రణాళిక సరీ పట్టిఅత్యాశగా కనిపిస్తున్నదని మనం అంటున్నామంటే దానికి కారణం, అంతటి బృహత్తర ప్రణాళికకు లభించదగిన జవులిక ఆర్థిక వనరుల సంపదను దృష్టిలో పెట్టుకుని అంటున్నామన్నమాట.

ఈ విషయంలో గడచిన మూడో ప్రణాళికవల్ల మనం పాఠాలు నేర్చుకోవల్సి కనిపిస్తుంది. ప్రణాళికా రచయితలు లోగడ ద్రవ్యాధారాలను నమ్ముకున్నట్లే ఈసారి కూడా నమ్ముకోగలమనే ఆశాభావంతో వున్నట్లున్నారు. మునుపటి ప్రణాళికలోమూలభూతమైన లోపమేమిటంటే, మొదట లక్ష్యాలు నిర్ణయించుకుని, వాటి సాధనకు ద్రవ్యాధారాలను వెదుక్కోడం. ద్రవ్యాధారాలు అనేకంతలోని నిరూపితమయినప్పుడు, అలోపావ్య ప్రణాళికా రచన తీరులోనేవున్నట్లు సంతోషంతో అంగీకరించడం జరిగింది.

ద్రవ్యాధారాల వెలితిని సంతోషంగా అంగీకరించే ఆతురత మరింత స్పష్టంగా ప్రణాళిక ముసాయిదాలోను ప్రవేశిస్తుంది. అంతటి బృహత్తర ప్రభుత్వవ్యయంలో తీవ్ర ఉల్బణదాయక శక్తులుంటాయన్న పరిజ్ఞానం వున్నట్లు కనిపించదు.

లోటుదారీ ఆర్థిక విధానంలో ద్రవ్యోల్బణానికి అవకాశం కలిగిస్తుంది గనక ఆలోటుదారీ ఆర్థిక విధానాన్ని ఇకమీద అనుసరించరాదనే దృఢసంకల్పాలు ప్రకటించడం జరిగింది. కాని, లోటుదారీ ఆర్థిక విధానాన్ని పూర్తిగా నివారించదలచుకుంటే, ద్రవ్యాధారాల సేకరణలో గల లోటు ఎలా పూడ్చాలనే దానికి కచ్చితమైన పద్ధతి ఏదీ సూచించబడలేదు. మరింతగా పన్నులు విధించడంపై ఆధారపడడమా? అప్పుడు, పెద్ద ఎత్తున ఆ రకాల ఎక్సైజు సుంకాలను విధించడంవల్ల ద్రవ్యోల్బణం పలు విధాలుగా తలయెత్తి... పన్నులు విధించడంవల్ల ద్రవ్యోల్బణం వెలరేగవచ్చు.

ద్రవ్యోల్బణం అనివార్యం

ద్రవ్యోల్బణ పరిస్థితి తీవ్రతను కలిగించేది ... లోటుదారీ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు. ఈ తీవ్రత చతుర్థ ప్రణాళిక పరిమాణంలోను, నిర్మాణంలోనూ వుంది. ప్రస్తుత ప్రణాళికలో ఉద్దేశించిన పెట్టుబడిలో సగమే వున్న తృతీయ ప్రణాళిక పెట్టుబడి ధరస్థిరత విషయంలో అల్లకల్లోలం కలిగించింది. చతుర్థ ప్రణాళిక సమయంలో అవరితమైన ... శక్తిని ఆర్థిక వ్యవస్థలో ప్రవేశపెడితే, ధరల పరిస్థితి ఏమవుతుందో తలచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది. ఈ ద్రవ్యోల్బణంఅనేది నెమ్మదిగారావడంలేదు. కొంగడుతూనో, పాకుతూనో రావడంలేదు. పరుగుతీస్తూ వస్తుంది. చతుర్థ ప్రణాళికలో ద్రవ్యోల్బణ శక్తులు లోటు ఆర్థిక విధానంపై కాక, పెట్టుబడి పెట్టే పద్ధతులను బట్టి వుంటాయి. బొకారోవంటి గజ గర్భ ప్రణాళికలపై పెట్టుబడి ద్రవ్యోల్బణపు ఒత్తిడిని తీవ్రతరం చేస్తుంది. వత్సర ఫలితాలు కలిగించగల స్వల్పకాల 'ఫలాసేభవ' పథకాల పెట్టుబడులతో భారీ పరిశ్రమీకరణ కార్యక్రమాన్ని జాగ్రతగా సర్దుకుంటూవస్తే ద్రవ్యోల్బణ దుస్థితి తీవ్రతను అరికట్టడం సాధ్యం అవుతుంది. అయితే, లోటుదారీ ఆర్థికపద్ధతిని పూర్తిగా నివారించడంసాధ్యమా అన్నది అత్యంత వివాదాంశం. ఎంతో జాగ్రత్తగా ఉందామని అనుకున్నప్పటికీ లోటుదారీ ఆర్థిక పద్ధతి తృతీయ ప్రణాళికలో 550 కోట్ల రూపాయలకు పరిమితం చేయడానికి కాలేదు. అది 1,150 కోట్ల వరకు దేకింది. కాని, లోటుదారీ ఆర్థికపద్ధతిపట్ల ప్రణాళిక రచయితలకు అకస్మాత్తుగా వైరస్యం ఎక్కువ కావడం ఆశ్చర్యకరంగానేవుంది. ఆర్థిక సహాయంచేసే విదేశీ దాతలకు అనుగుణంగా వుండడంకోసం ఈ వైరస్యం అలవరచుకున్నారా? అంతర్జాతీయ ద్రవ్యనిధి లోటుదారీ ఆర్థిక పద్ధతిని గురించి తన వైముఖ్యాన్ని తెలపడం అందరికి తెలిసిన విషయమే. కాని, హెచ్చు పన్నులరేటుకు కొంత లోటుదారీ ఆర్థిక పద్ధతికూడ అవసరమని చెప్పవలసి వుంటుంది.

చతుర్థ ప్రణాళిక వ్యాధారాల విషయంలో అంచనాలు పూపలకు మించివున్నాయి. దేశంలో లభించే ద్రవ్యాధారాలను, విదేశీ సహాయాన్ని ఆశించి ఉద్దేశించిన ప్రణాళికా లక్ష్యాలు పూర్తయ్యేట్లు కనిపించడు. ప్రణాళికా రచనకు ముందున్న రేటు ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన పన్నులవల్ల 3,010 కోట్లు మిగులుతుందని అంచనా వేయబడింది. ఇది కేవలం నిరాధారంగా ప్రవచించే ఆశాభావమాత్రం. తృతీయప్రణాళిక కాలంలో అదనపు పన్నుల వల్ల రాబడి 1,710 కోట్ల రూపాయల లక్ష్యాన్ని దాటింది. కాని, మరల సంఖ్య హెచ్చించిన లక్ష్యాలకు అనుగుణంగా పన్నులు వసూలు అవుతాయా అన్నది అనుమానాస్పదం. పన్నుల వసూలు చక్కగా జరగడం, ప్రణాళికకు సంబంధించని వ్యయంలో పొదుపు పాటించిన్ని లక్ష్యసిద్ధి కాగలదని ఆశించబడుతున్నది. అయితే, పన్నులు వసూలుచేసే యంత్రాంగ ... ప్రభుత్వ యంత్రాంగంలోవున్న అవి ...

వ్యాపించి ఉండడం మన అనుభవంలో వున్న సంగతే గనుక, పన్నుల వసూలు శ్రద్ధగా జరుగుతుందని ఆశించలేము.

ప్రణాళికకు సంబంధించిన వ్యయాన్నిగాని, సివిల్‌వ్యయాన్నిగాని ప్రభుత్వం తగ్గించగలదా అన్న విషయంకూడా ఒక పెద్ద ప్రశ్న. తృతీయ ప్రణాళికలో విధించిన అదనపు పన్నుల రాబడిలో హెచ్చుభాగం ప్రణాళికేతర వ్యయానికి సరిపడంవల్ల ప్రస్తుతపు రెవెన్యూ ఎకౌంటు (+) 550 కోట్ల రూపాయల నుంచి (—) 470 కోట్ల రూపాయలకు మారింది. దీనివల్ల 1,020 కోట్ల రూపాయలు తగ్గింపు ఏర్పడింది. తృతీయ ప్రణాళికలో మొత్తం విదేశీ సహాయం 2,455 కోట్లు. చతుర్థ ప్రణాళికలో కొత్తమారకం రేటు ప్రకారం 4700 కోట్ల రూపాయల విదేశీ సహాయం వుండగలదని భావిస్తున్నది.

అయినా, కొత్త పన్నులవల్లనయితేనేమి, ప్రభుత్వరంగంలో తయారయిన వస్తువుల ధరవరల విధానంవల్లనైతేనేమి 1,800 కోట్ల రూపాయలు సంపాదించవలసివుంది.

శ్రీ ఎస్. ఎ. బసు

పన్నుల విధింపు విషయంలో గ్రామసీమలపై పన్నులు విధించడానికి ప్రభుత్వం ఇష్టపడకపోవడమనేది ఆశ్చర్యంగానే వుంటుంది. వ్యవసాయంలో మిగులుదేరినదానిని ఆర్థికాభివృద్ధికి వినియోగించడం పెక్కు దేశాలలో అమలులోవుంది. కాని, ప్రణాళికా రచయితలు ఏమాత్రం గ్రామీణాదాయంపై కొత్తపన్నులు విధించడంలోగాని, వున్న పన్నులను పెంచడంలోగాని ఉత్సాహం చూపడంలేదు. దీనికి కారణం రాజకీయాల దృష్టి, ఎన్నికలు దగ్గరవుతుండడం కావచ్చు. ప్రభుత్వరంగంలో ధరల విధానాలకు సంబంధించినంతవరకు ఈ హెచ్చింపు ముఖ్యంగా రసాయనపు ఎరువుల, నీటితీరువ, విద్యుచ్ఛక్తి రేట్లు, రైలుచార్జీల మొదలయిన వాటికి వర్తిస్తుంది. వీటిని హెచ్చించడంవల్ల కలిగిన రాబడి ఉత్పత్తి వ్యయానికో, నిత్య జీవితావసర వస్తువుల రవాణాకో వినియోగించబడి, వున్న ద్రవ్యోల్బణ పరిస్థితిని తీవ్రతరం చేస్తుంది.

ఎగుమతి లక్ష్యాలు

చతుర్థ ప్రణాళికలో మరొక ఆచరణసాధ్యంకాని లక్ష్యం ఎగుమతులు. ఈ ప్రణాళికాకాలంలో 8,030 కోట్ల రూపాయల విలువగల సరకులు ఎగుమతి చేయడానికి ఉద్దేశించబడింది. ఇది రూపాయి విలువ తగ్గింపు తర్వాత నిర్ణయించిన మొత్తం. అంతకు ముందు లెక్కల ప్రకారంచూస్తే, 5,100 కోట్లు మాత్రమే. రూపాయి విలువ తగ్గింపు లెక్కల ప్రకారం తృతీయ ప్రణాళికలో మన ఎగుమతుల విలువ 3812. 40 కోట్ల రూపాయలు. మరి 8,030 కోట్ల రూపాయల మేర ఎగుమతులు పెరగడానికి ఏ వస్తువుల ఎగుమతి పెరగాలి? కొత్త ఎగుమతులు ఫలానా వస్తువులు చేయనున్నామని ఏమి చెప్ప కున్నా, ఐదుకాలంగా జరుగుతున్న జనపనారవస్తువులు తేయాకు, జవుళి ఎగుమతులే హెచ్చుగా జరుగవలసివుందని చెప్పనక్కరలేదు. కొన్ని సరుకుల గిరాకీకి అనుగుణంగా వాటి ఉత్పత్తిని హెచ్చుచేయడానికి ప్రయత్నించినా, ఉత్పత్తిని హెచ్చు చేయడానికి అవసరమైన ముడి వస్తువుల ధర పెరగడంవల్ల, ఉత్పత్తి వ్యయం పెరగడంవల్ల, ఇవి రెండూ పెరగడంవల్ల రూపాయి విలువ తగ్గింపువల్ల కలిగిన లాభానికి ఈ వ్యయానికి బొటాబొటిగా సరిపోతున్నది.

చెల్లింపులు

గడచిన ఐదు సంవత్సరాలలోను జరిగిన ఎగుమతులనుబట్టి ఎగుమతులవల్ల సంపాదించిన విదేశీద్రవ్యం, విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న సరుకులకోసం చెల్లించవలసిన విదేశీద్రవ్యం, లెక్క లేమిటో, మొత్తంమీద మిగులో తూలంపరిశీలించవలసివుంది. ఇలాటివిదేశీద్రవ్యం రాబడి పోబడుల పరిశీలనను 1960—1964 ఈ ఐదు సంవత్సరాలలోను జరిగిన జవుళి పరిశ్రమ విషయంలో భారత రిజర్వుబ్యాంకి జరిపిన 194 కోట్ల రూపాయలు విదేశీద్రవ్యం లోటు ఏర్పడిందని తెలిపింది. ఈ పరిశ్రమలో లోటుకు కారణమైన అంశం దిగుమతి చేసుకున్న ముడి పత్తిధర. ఈ ధర ఈ పరిశ్రమతో సంపాదించిన విదేశీ ద్రవ్యానికి మించిపోయింది.

చతుర్థ ప్రణాళికలో వేతనాలు, ధరలు, ఉంభావర్తంగా పైకిపోతుండడంపట్ల ఆందోళన తెలుపుతూ, మదుపు పెట్టడమనేది ద్రవ్యోల్బణంలేని ప్రాతిపదికపైనే జరగాలని సూచించడం కూడా విస్మందేహం. తదనుగుణంగానే ప్రణాళికా రచయితలు ఉత్పత్తివ్యయానికి, ధరలకుగాని, ధరల హెచ్చింపునకు, వేతనాల హెచ్చింపునకుగాని అంకెను తగ్గించడానికి ప్రయత్నించాలని సూచించారు. కొంగోలు వస్తువుల ధరలు పెరగడం ఫలితంగా జీతబత్తెలు హెచ్చుకావడంవల్ల ప్రణాళికకు లభించే నిలవలుతగ్గిపోతున్నాయి" ఈ సందర్భంలోనే ప్రణాళికసంఘం ప్రభుత్వోద్యోగుల, ఇతర ఉద్యోగుల జీతాలను స్తంభింపజేయాలనే ప్రతిపాదన చేసింది.

వేతనాల స్తంభన ధరల, డివిడెండ్ల, తక్కిన రాబడుల స్తంభన జరుగనిదే జరుగదనడం అలా ఉండగా, దీనివల్ల కలిగే ఇతర సమస్యలను పరిష్కరించడం విషయంలోగాని, వేతనాల స్థిరీకరణ కార్యక్రమంలో వున్న లోపాలను ఛక్కదిద్దుకోడం గురించిగాని, ప్రణాళికా రచయితలు ఆలోచించినట్లు కనిపించరు. అట్లే మంత్రివర్గ సమయంలో. బ్రిటన్‌లో అమలుపరచిన స్వచ్ఛంద వేతన కర్తన పథకం మనదేశంలో పోటీకార్మిక సంఘాలూ వుండడంవల్ల, కార్మిక నాయకుల సంకుచిత ప్రాంత్యదృష్టివల్ల బాధ్యతారహితత్వం వల్ల సాధ్యం కాదు.

బ్రిటన్‌లో మునుపటి కార్మిక ప్రభుత్వం అమలు పరచిన స్వచ్ఛంద వేతన కర్తన పథకంకూడ స్టెర్లింగు విలువ తగ్గింపువల్ల దిగుమతి సరకుల ధరలు పెరగడంతో దెబ్బతిన్నది. ప్రస్తుతం కార్మిక ప్రభుత్వం వేతన స్తంభనపథకాల్ని స్టెర్లింగు విలువ తగ్గింపును నివారించడానికి అమలు జరిపింది. మన ప్రణాళికా రచయితలు రూపాయి విలువ తగ్గింపు తర్వాత ప్రతిపాదన పై చెప్పిన ఎన్నిక అవుతున్న సమయంలో వేతన స్తంభనం గురించి ఆలోచించడం విచిత్రంగానే వుంది.

కేంద్ర బ్యాంకులు

ధరలు అత్యల్పంగా పెరగకుండా అదుపులో పెట్టడానికి ఉపాయాలై అదుపే ఒకే సాధకమని ప్రణాళికా సంఘం భావిస్తున్నట్లు కనిపిస్తుంది. అభివృద్ధి పొందుతున్న ఆర్థిక పద్ధతులలో కనిపిస్తున్న అదుపుతప్పే ఉల్బణ పరిస్థితి, దబ్బాసాలామనే విరంతరంగాను పెరగకుండా ఏర్పడదు. దీనిని బట్టి కేంద్రబ్యాంకులు ఈ ఉల్బణ పరిస్థితిని కలిగించడానికి ప్రధానంగా తోడ్పడలాయని గ్రహించవచ్చు. ఈ ఆర్థిక పద్ధతులలో ఈ కేంద్ర బ్యాంకులకు కూడ కొన్ని అభ్యంతరాలున్నట్లు తోస్తుంది. కేంద్ర బ్యాంకులకు ద్రవ్య విధానానికి సంబంధించిన వివిధ నిబంధనలజాలం వున్నప్పటికీ అభివృద్ధి పొందుతున్న ఆర్థిక వ్యవస్థలలోని వివిధ విషయాలను బట్టి బ్యాంకులో వాటిని సవ్యంగా వినియోగించుకోలేక పోతున్నాయి. ఈనిబంధనలను కచితంగా అమలు పరిస్తే, ఉల్బణ ప్రమాణం తగ్గుతుంది. కాని కేంద్ర బ్యాంకులు ద్రవ్య నియంత్రణను తీవ్రంగా అదుపులో పెట్టడానికి ఇష్టపడడం లేదు. దీనికి కారణాలు ఒకటి ఉద్దేశాలను గురించిన అభిప్రాయాలు. ప్రధాన విధానం ఉత్పత్తి. రెండవది—ద్రవ్య విధాన నియంత్రణం వల్ల ఉత్పత్తిపై దుష్ప్రభావం పడగలదనే భయం. కేంద్ర బ్యాంకులు అభివృద్ధికి ఇంధనమైన పదిలపరచు ... ఆర్థిక విధానాల నియంత్రణకు, ... నిరుత్సాహం ... పాలనలు ప్రభుత్వరంగంలో పెట్టుబడి పెట్టడానికి నిరాకరించలేవు. ప్రైవేటు రంగానికి పెట్టుబడిని సిద్ధాంత రీత్యా నిరాకరించవచ్చు గాని ఆచరణలో ఆ ... కూడా నియంత్రణ జరపడం కష్టమైపోతున్నది. ప్రైవేటు రంగానికి అప్పు పెట్టక పోతేనా "ఈబ్యాంకులు వుత్పత్తి పెట్టుబడులను అణచివేస్తున్నాయి" అనే విమర్శకు గురికావలసి వస్తుంది. పరిమిత విధానంలో దీర్ఘకాలికమైన వుత్పత్తి ఫలితాలను దృష్టిలో పెట్టుకోనందున ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి అనుకున్నంతగా తోడ్పడక పోగా ఆటంకాలు కలుగుతున్నాయి. ఈపరిస్థితిలో నియంత్రణకు ద్రవ్య విధానంపై హెచ్చుగా ఆధారపడడానికి అవకాశం లేదు.

ఆయా రంగాలను నిర్వహించిన వారు లోగడ సమగ్రమైన ఆర్థిక విధానాన్ని అనుసరించక పోవడం అందరికీ నిరాశాజనకమైంది. అది రూపాయి విలువ తగ్గింపుకంటె తీవ్రమైన చర్య తీసుకోవలసి సంతటి సంక్షోభం కలిగించింది. ఆ పొరవిధానాన్ని ... తిరిగిఅనుసరించి, పెద్ద పెద్ద ప్రణాళికలు ఆచరణ జరపడంద్వారా మన శక్తికి మించిన మన రాబడికి మించిన ఖర్చు ... గత కొన్ని సంవత్సరాలలో ... రూపాయి విలువ తగ్గింపు ... అనుసరించడం ... తీవ్రమైన ... నాలు ...

ప్రణాళికలోని విషయాలతో మన ... ఒక అంశం వ్యవసాయానికి అగ్రప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయం. తృతీయ ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధి సహకార విస్తరణల వ్యయం 1,1.. కోట్లు. ప్రస్తుత ప్రణాళికలో 2,4.. కోట్లకు హెచ్చించడం జరిగింది. ... విదేశీ ... వ్యవసాయోత్పత్తి ... తెలుసుకోవాలి. ... ప్రణాళిక ...

ఈ పరిశీలన వల్ల ప్రణాళిక పరిమాణం తగ్గించడం అవసరమని స్పష్టమవుతున్నది ... కారణంగా ప్రణాళిక పరిమాణాన్ని తగ్గించలేకపోయినా, ప్రణాళికను రెండుగా— ముఖ్యం, గౌణం— అని విభజించాలి. అభివృద్ధి స్థిరంగా జరుగాలనే దృష్టితో గౌణపథకాలకు సంబంధించిన అభివృద్ధి వ్యయాన్ని వాయిదా వేయడానికో, తగ్గించడానికో, అవసరమైతే వదులుకోవడానికో సంకోచపడరాదు. (మిగతా)

సరికొత్త అంతర్జాతీయ కరెన్సీ

(ధనానికి ప్రాథమిక కొలమానంగా బంగారం చాలా కాలంగా చలామణి అవుతున్నది. కాని బంగారం నిల్వలు, బంగారు గనులు కొద్ది దేశాల చేతుల్లో వున్నాయి. ఇందువల్ల చలామణికి అయ్యే నగదుగా వాడుకునేందుకు వీలైన ఆస్తిపాస్తుల (కరెన్సీ వగైరాల) కొరత ఏర్పడింది. వాణిజ్యం చేసే దేశాలకు యీ కొరత తీవ్రమైనదిగా పరిణమించినది. ఈ కొరత తను అధిగమించేందుకు కొత్తరకం "అంతర్జాతీయ కరెన్సీ"ని సృష్టించేందుకు ప్రపంచ బ్యాంకు పూనుకోవచ్చు. ఇటీవల అట్టావాలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో, ప్రపంచ దేశాల కరెన్సీలు వగైరాల మారకం సమస్యను గురించి చర్చించారు.)

ఎక్కువ వ్యాపారం చేసే కొద్దీ ఎక్కువ నగదు, లేదా పరపతి అవసరం. ఇదే అన్ని రకాల వ్యాపారాలకు వర్తిస్తుంది. ప్రతిఫలం తీసుకుని, వ్యాపారస్థులకు సహాయ పడేందుకు బ్యాంకులు, పెట్టుబడి సంస్థలు ఉన్నాయి. అయితే, మొత్తం మీద దేశాల సంగతేమిటి? దేశాల విషయంలో కూడా పై మాత్రమే వర్తిస్తుందా? అన్నది ప్రపంచ సమస్యలలో ఒకటి. ఈ సమస్యను పరిష్కరించుకోవడంలో ప్రపంచ దేశాలు ముందడుగు వేస్తున్నాయి.

ప్రపంచ మేదుర్కొంటున్న యీ సమస్య ఏమిటి?

1958 లో ప్రపంచ దేశాలు చేసుకున్న దిగుమతుల మొత్తం విలువ 10000 కోట్ల డాలర్లు. ఆ ఏడాది ప్రపంచ వాణిజ్య దేశాల ద్రవ్యపు నిల్వల మొత్తం 5800 కోట్ల డాలర్లు. అయితే 1965 లో ప్రపంచ దేశాలు చేసుకున్న దిగుమతుల మొత్తం విలువ 18300 కోట్ల డాలర్లు. అనగా దిగుమతుల మొత్తం విలువ దాదాపు రెట్టింపు అయిందన్నమాట. కాని 1965లో ద్రవ్యపు నిల్వల మొత్తం 7000 కోట్ల డాలర్లకు పెరిగింది. అనగా 1958 మొత్తంలో ఐదవ వంతు మాత్రమే పెరిగింది.

ఈ ద్రవ్యపు నిల్వలన్నీ బంగారు రూపంలో వున్నవి కావు. 1965 లో ద్రవ్యపు నిల్వల మొత్తంలో సగానికంటే కొంచెము ఎక్కువగా బంగారం ఉండినది. తక్కిన మొత్తమంతా "ఆధార యోగ్యమైన కరెన్సీల"లో వుండేవది. అనగా ప్రపంచ వాణిజ్య దేశాలు యీ కరెన్సీలను సులువుగానే తీసుకునేవి. పెద్ద మొత్తాలుగా వినియోగించగలిగే కూడా. అన్ని, అమెరికా డాలర్లు, జర్మనీ మార్కులు, ఫ్రెంచి ఫ్రాంకులు, స్విస్ ఫ్రాంకులు, ఇటాలియన్ లైర్ రిజర్వు కరెన్సీలలో ప్రధానమైనవి.

అయితే ఈ కరెన్సీలను ఆమోదించడమనేది ఎప్పటికీ జరిగేది కాదు. ఎందుకంటే ఒక కరెన్సీ పట్ల ఒక వర్గం దేశాలకు నమ్మకము సడలితే, ఆ కరెన్సీకి బదులుగా బంగారం తీసుకోవడానికి ఆ దేశాలు ప్రయత్నిస్తాయి. డాలరు, పౌను కరెన్సీల విషయంలో యిట్టి పరిస్థితి ఏర్పడినది. ద్రవ్యపు నిల్వలలో బంగారమున్నా, కరెన్సీవున్నా ఆ నిల్వలు ఎక్కువ లావాదేవీలకు పరివ్యాపితం కావలసి వుంటుంది. గనుక యీ ద్రవ్యపు నిల్వలను పెంచడమెలా? ప్రపంచములోని బంగారు గనులలో ప్రతి సంవత్సరము కొంచెము ఎక్కువగానే బంగారము ఉత్పత్తి అవుతుందనుకుందాము. అయితే యీ అదనపు బంగారం విలువ 40 కోట్ల డాలర్లు మాత్రమే. ఈ బంగారమును కొందము ఔంసు వెలకు నిర్ణీత ధరకే, అనగా వైన్ ఔన్సు 35 డాలర్లకే కొనడం జరుగుతున్నది. ఎందుకంటే బంగారమును కొనే అమెరికా యిచ్చేది ఆ ధరే. బంగారమును కనే దేశాలలో ప్రధానమైనది ఆ దేశమే. అయితే ఎందుకు బంగారం ధరను పెంచరాదు? అనవచ్చు. అలా పెంచితే ఎక్కువగా బంగారము ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రస్తుతమున్న బంగారు నిల్వల విలువ కూడా పెరుగుతుందని ఒక వర్గం అర్థ శాస్త్రజ్ఞులు గట్టిగా వాదించారు. బంగారం ధర పెంచడం వల్ల కొద్ది దేశాలు మాత్రమే, అనగా బంగారు గనులున్న దక్షిణాఫ్రికా, రష్యా, బంగారు నిల్వలున్న అమెరికా, ఫ్రాన్సు, జర్మనీ, దేశాలు మాత్రమే లాభపడతాయని మరొక వర్గం వారు ప్రతివాదం చేశారు. అంతేకాకుండా యీ కొద్ది దేశాలు లాభానికే ... విజానికి ప్రపంచంలోని బీద దేశాల ద్రవ్యపు నిల్వలను పెంచడం అవసరం. గనుక ఆ దేశాలకు తోడ్పడేదెలా? ఇదే పెద్దప్రశ్న. అట్టావాలోను జరిగిన సమావేశాలలో ఆర్థిక మంత్రులు యీ సమస్యలను గురించే చర్చించారు. వీరిలో ప్రపంచంలోని 10 ధనిక దేశాలవారు, ఆదిధర దేశాల వారు వున్నారు. వాళ్లు రెండు సూత్రాలు నిర్ణయించారు. (1) బంగారు ధరను పెంచడం వల్ల లాభపడే దేశాలు మాత్రమే కాకుండా అన్ని దేశాలకు, ప్రపంచ ద్రవ్యపు నిల్వలను పెంచడంలో ఆసక్తి వున్నది (2) ప్రపంచ వాణిజ్య దేశాలన్నిటికీ ఏదో ఒక సూతన ద్రవ్యపు నిల్వను పంచి పెట్టాలి.

ప్రపంచ వాణిజ్య దేశాల్ని వున్న అంతర్జాతీయ ద్రవ్యనిధి వుండనే వున్నది గనుక ఏదో ఒక విస్తృతిలో యీ అంతర్జాతీయ సంస్థ ద్వారానే ఏ నూతన ద్రవ్యపు నిల్వ వైనా జమాజ పంచి పెట్టవలసి వుంటుంది. అయితే నూతన ద్రవ్యపు నిల్వ అనేది ఏమిటి? వాస్తవానికి దానిని జారీ చేయడమెలా?

స్పష్టంగా చెప్పాలంటే కరెన్సీగా ఆమోదయోగ్యమైనది ఏదైనా నూతన ద్రవ్యపు నిల్వ. అయితే జర్మన్ మార్కులను, స్టెర్లింగ్ అంటే ఎక్కువగా జారీ చేస్తే పరిపాలించవచ్చు. అయితే అందువల్ల ఆ దేశాలకు మాత్రమే ప్రయోజనం వుంటుంది. అంతవల్ల అది చేయదు. ఎందుకంటే అలసిన కరెన్సీలను జారీ చేసే దేశాలలో ద్రవ్యోల్బణంవల్ల ధరలు విపరీతంగా పెరిగి ప్రపంచ వాణిజ్యమే తీవ్రముగా దెబ్బతింటుంది. ఉదాహరణకు అమెరికా ఎక్కువ కరెన్సీనోట్లు అచ్చువేసిందనుకుందాము. అమెరికా సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతవి. అందువల్ల ప్రపంచ వాణిజ్యము దెబ్బతింటుంది.

బంగారుధరను పెంచడాన్ని, ప్రస్తుతమున్న కరెన్సీమొత్తమును పెంచడాన్ని అంగీకరించకపోతే ప్రస్తుత క్లిష్టపరిస్థితి నుండి బయటపడేందుకు ఒకే ఒకమార్గముమున్నది. అదేమంటే పూర్తిగా సరికొత్త కరెన్సీ నిసృష్టించడమే. ఇది వాస్తవానికి ప్రింటెడ్ నోటు రూపంలో వుండవచ్చు. "కోరినప్పుడు చెల్లించేందుకు ప్రపంచబ్యాంకు హామీ యిస్తున్నది" అన్న యీ కొత్తరకం నోటు బుక్‌కీపింగ్ ఎంట్రీగా మాత్రమే పనికి వస్తుంది. వాణిజ్య శేషాల చెల్లింపుల విషయంలో అన్నిదేశాల సెంట్రల్ బ్యాంకులు కొత్త నోట్లను అంగీకరిస్తాయి.

కొత్తరకం కరెన్సీ వేసే విషయం యింకా తేలలేదు. ఈకరెన్సీని ఏ పద్ధతిన వివిధ దేశాలకు పంపకం చేయాలి? పౌను, డాలరు, బంగారు ధరకు కొత్త కరెన్సీకి సంబంధము ఎలా వుండాలి? అన్న విషయాలు యింకా పరిష్కారం కాలేదు. ఇది హటాత్తుగా జరుగుతుందనుకోరాదు. ఈ విషయంలో ఇంకా ... త్వరలో ... ప్రాదుర్భావం వచ్చు. (ఫారం వరల్డ్ పీస్)

డీగాల్ ప్రపంచ యాత్ర

డీగాల్ ఈ మారు (ఫ్రాన్స్) అధ్యక్షుడయిన తర్వాత అతి దీర్ఘమైన యాత్రలు జరిపారు. అది అతి రమణీయంగాను జరిగింది. జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో మొదలయిన ఈ పర్యటన మెక్సికో దక్షిణ అమెరికా, సోవియట్ యూనియన్‌లో అంతటా జరిగి, మధ్య ప్రాచ్యంలో ఇథియోపియా, దూరప్రాచ్యంలో కాంబోడియాలోను జరిగింది. అంతకుముందు ఆయన లండన్‌కు, వాషింగ్టన్‌కు వెళ్లడం ప్రత్యేకంగా పేర్కొనవలసిన అవసరంలేదు.

దూరం, పరిశ్రమ ప్రధానమయ్యే పక్షంలో డీగాల్ జరిపిన ప్రపంచ పర్యటన, ఏడుచోట్ల ఆగడం ఏదేని అంతర్జాతీయ రాజనీతిజ్ఞులలో పెద్ద "రికార్డు" అనే చెప్పాలి. కాని, ఎన్ని మైళ్లు తిరిగినా, ఎన్ని స్థలాలలో ఆగినా, తర్వాత జరిగిన ఫలితమేమిటి, పరిణామమేమిటి అనడాన్నిబట్టే వాటి ప్రయోజనం వుంటుంది.

ఈ అతి బృహత్తర పర్యటనల ఫలితాలను ఇప్పుడుగాని, ఇకమీదగాని, లాభనష్టాల దృష్టితో చెప్పలేము. డీగాల్ ఉద్దేశాల ప్రతిష్ఠను కొంచేవారెవరు?

ఆయన వెళ్ళి చూచివచ్చిన స్థలాలు భౌగోళికంగాను, రాజకీయంగాను విభిన్న ప్రాంతాలలో వున్నట్టివి. వీటిని విమానంలో చూచివచ్చిన డీగాలే చెప్పాలి ఫలితమేమిటో అని. ఆయన ప్రతిచోట, తనను ఒడ్డాడు. తను అవసరమని భావించినచోట ప్రసంగిచ్చాడు.

డీగాల్ మూడు ప్రపంచాలను—ఆఫ్రికా, ఆసియా, సముద్రాలకు ఆవలవున్న ఆఫ్రికాను చూచాడు. చక్రవర్తి హెయిలీ సెలాసీ తన వ్యక్తిత్వంతో ఆఫ్రికా అంతటా చాల ప్రఖ్యాతం, పలుకుబడి గలవాడు. ఘుపదేశాలన్నీ ఈ ప్రాచీనమైన అబిసీనియా సామ్రాజ్యానికి కట్టుబడినట్టు భావిస్తాయి—అలా అనుకోడం హేతుబద్ధం కానప్పటికీ.

ఆసియా విమోచనానికి, ఆసియా విమోచనాసకాదు— ఇతర దేశాల విమోచనానికే మూలకారణమనదగినది విబంధ విధానమే అని డీగాల్ ప్రకటించడానికి కాంబోడియాకన్నా తగిన స్థలం ఆసియాలో ఆయనకు లాభించదు.

ఆఫ్రికాకు విదేశాలలోని ఫ్రాన్సు వలసలు డీగాల్‌కి ప్రత్యేక ప్రపంచం, ఆయన ఫ్రెంచి సోమాలియానుంచి సాలో పీసగుండా కారిబీన్‌లోని గడెలోప్ వెళ్లారు.

డిబవుటీలో ఆయన పర్యటన కొంతచికాకు కలిగించినా అంతేమీ యిబ్బంది పెట్టలేదు. అడిస్ అబాబాలో ఆఫ్రికనుల సుస్థిరమైన సమ్మతితోపాటు ఆయన ఆఫ్రికానుంచి మరొక గుణపాఠం నేర్చుకున్నాడు. డిజిబుటీ సంపుటన వరకు విదేశాలలో చైనా బలమునే గర్వానికి సహకారులైన గొప్ప వలసవిరూప్యా అసభ్యులలో తను ఒకడని ఆయనకున్న గర్వానికి వాత్య అఘాతమేమీ కలుగలేదు.

ఫ్రాన్సువలస సామ్రాజ్యం స్థానికుల అంగీకారంపై ఆధారపడింది. డిబవుటీలో జరిగిన అల్లర్లవంటివి మరొకచోట జరుగవనికాదు. కాని, అసంభావ్యం. అందువల్ల ప్రతిచోట తనకు ప్రాతినిధ్యం వుంది గనుక ప్రపంచ వ్యవహారాలలో తన మాట కూడా చెల్లాలనే ఫ్రాన్సు హక్కు తగ్గకూడదు.

డీగాల్ ఒక ఫ్రెంచి వలసనుంచి మరొక ఫ్రెంచి వలసకు విమానంలో పోతిపోవడం వల్ల విబంధ రాజ్యాలలో తన కీర్తికి ఎలాటి భంగమూ కలిగించలేదు. అట్లాంటిక్ పాలసీ పరీక్ష మమ్మ్య డీగాల్ పర్యటనకు పరాకాష్ఠ వంటిది. కాని, ఇది ఆయన చెప్పినంత సులభ పరిష్కారంకాదు. ఈ విషయంలోను ఎన్నో అభిప్రాయభేదాలున్నాయి. అయినా ఫ్రాన్సు ఆజ్ఞాస్త్రాలు జపాను తృతీయ ప్రపంచ ప్రయోజనానికి అని విబంధ రాజ్యాలు ఇంకా భావిస్తున్నాయి.

జనరల్ డీగాల్ తన ప్రసిద్ధ ఫ్నోమ్‌పెన్ ప్రసంగంతో అన్ని అపోహలను పోగొట్టాడు. అగ్రరాజ్యాలకు సలహా ఇచ్చేవాడిని, అయన ఒక వైపువారికి మంచి కలిగించే సలహా యిచ్చినా, విదేశీయులు, బాధితులు ప్రశంసిస్తారు.

అమెరికావారు ఈ ఏకపక్షమైన సలహాను గ్రహించలేకపోతున్నారు. డీగాల్ పర్యటనవల్ల, ప్రసంగాలవల్ల ఫ్రాన్సు, అమెరికాలమధ్య విభేదాలు మరింత హెచ్చాయి. డీగాల్ ఈ పర్యటనలో అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ను కలుసుకుంటారని ఐయులుదేరిన అస్పష్టమైన ఒక మాటన గూడ త్వరలో మటుమాయమయింది.

ఈసారి డీగాల్ అమెరికా ప్రసక్తి తేలేదు. ఇది ప్రశంసనీయం. ఎందుకంటే ఇది అతనిపర్యటనకు, అవ్యవహారాలకు తనుచూచుకొంటూనే అతని పద్ధతికి ఈ వైఖరి తగినట్టేవుంది. ప్రధానమైన విషయాలను గురించి మధ్యవర్తిత్వం నెరపుకోవడానికి అయన నిర్ణయించుకోలేదు గనుక, ముఖ్యమైన విషయాలకు ఆయన ప్రస్తావించలేదు.

డీగాల్ చైనా ప్రసక్తి తేలేదనం కూడా ఈ సందర్భంలో మనం కాదనలేము. ఫ్నోమ్‌పెన్‌లో పెకింగును గురించి డీగాల్ ఒక్క మాట గూడ అనలేదు. చైనా రాజకీయోద్దేశాలను తెలుసుకోవడంలో నిపుణుడయినప్పటికీ, చైనా విషయాలు ఒక్కటున్నా ప్రస్తావించలేదు. పెకింగ్‌తో దవుత్య సంబంధాలు నెలకొల్పుకోవడం నిష్ప్రయోజనమని అతనికి తెలుసుంది. ఇది ఆయనకు బాధ కలిగించవచ్చు కూడ.

ఈ మహత్తర పర్యటనలో ఆట్టుడుగున కుదించే వాస్తవమైన పరాజయం ఇదేనని అనిపిస్తుంది. లేక పర్యటనలో తెలిసిన అంశం ఇదేనేమో! ఇది వినహా పర్యటన అంతా ఎంతో సంతోషకరంగాను, దివ్యంగాను జరిగింది. ఈ పర్యటన ప్రభావం తొందరలో రాబోయే ఫ్రెంచి పార్లమెంటరీ ఎన్నికలో చూడాలంటే నిర్ణాయకంగా వున్నాది.

(జర్మన్ ట్రిబ్యూన్)

గ్రంథ సమీక్ష

(11 వ పేజీ తరువాయి)

ఆంగ్లమూల రచయిత: శ్రీ పి. శివరిముత్తు. అనువాదం: శ్రీ వెలగమిల్లి పద్మరాజా. పుటలు: 148. వెల: 1—50. ప్రాప్తిస్థానం: దక్షిణ భాషా పుస్తక సంస్థ, మద్రాసు—34.

ఆమె అభిప్రాయం

కథలసంపుటి. రచయిత: శ్రీ కె. పి. బాబు. పుటలు—84. వెల—ఒక రూపాయి. ప్రాప్తిస్థానం—ఎమ్. ఆర్. పబ్లికేషన్స్, 4బి—10 వెంకటాచలాచారిస్ట్రీట్, కామలేశ్వరన్ పేట, మద్రాసు—2.

శ్రీ గాయత్రీ రామాయణము

తాత్పర్యసహితం. తాత్పర్యాది రచయిత—శ్రీ చదలువాడ జయరామశాస్త్రి. పుటలు 232. వెల—అమూల్యము. ప్రాప్తిస్థానం—చదలువాడ జయరామశాస్త్రి అండ్ సన్స్, సంస్కృతాంధ్ర గ్రంథ ప్రకాశకులు, గ్రంథ కోశ్, వెల్లూరు.

మతకర్తలు తద్భక్తి భేదములు

రచయిత—శ్రీ వేదము వెంకట కృష్ణ శర్మ. పుటలు—140. వెల:2—75. ప్రాప్తిస్థానం శ్రీ వేదం వెంకటకృష్ణశర్మ, ఉదయరంజని పబ్లిషర్స్, 11, స్వామిపిళ్లెవీధి, చూళై, మద్రాసు—7.

దీనిలో శ్రీ శంకర, రామానుజ వేదాంత దేశిక, మధ్వ,నింబార్క, కృష్ణచైతన్య, వల్లభ మహాప్రభు,గోస్వామి తులసీదాసు, సీతారామస్వామి, గురునానక్‌ల జీవితము, వారి మతాలు సంగ్రహంగా తెలుపబడ్డాయి.

వియోగి

పద్యకావ్యం. రచన—శ్రీ వజ్ఝల వేదానంద. పుటలు—48. వెల—రూపాయి. ప్రాప్తిస్థానం—శ్రీ వజ్ఝల జగన్నాథం. రాయగడ కోరాపుట్టిజిల్లా ఒరిస్సా.

పర్వత చర్వణం

చిన్న నవల. రచయిత—శ్రీ కె. ఆనందాచార్య. పుటలు—86. వెల: 1—75. ప్రాప్తిస్థానం—(1) నాగార్జున బుక్‌డిపో నారాయణగూడ, హైదరాబాద్—29. 2. కె. ఆనందాచార్య, హై యిల్ సెకం డరీ స్కూలు, సంగారెడ్డి, మెదక్‌జిల్లా.

ది మద్రాస్ షేర్ హోల్డర్స్ అసోసియేషన్ సవనీర్

ఈ సవనీర్ (ప్రత్యేక సంచిక) ది మద్రాస్ షేర్‌హోల్డర్స్‌సంఘం ప్రాంతీయ మహాసభ గడచిన ఆగస్టు నెలలో మద్రాసులో జరిగిన సందర్భంలో ప్రచురించబడింది. దీనిలో వ్యాపార వాణిజ్య ఆర్థిక విషయాలను గురించిన వివిధ వ్యాసాలున్నాయి. పుటలు—డబుల్ క్రౌను 156. వెల—5—00. ప్రాప్తిస్థానం—ది మద్రాసు, షేర్ హోల్డర్స్ అసోసియేషన్ రూమ్ నం. 16, బొంబాయి మ్యూచుయల్ బిల్డింగ్ అనెక్స్, 322—333, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

ఎడారిభూములలో సేద్యం

సాగుచేయటానికి తగినంత నేల, నీరు లేని దేశం విధిగా కొన్ని పద్ధతులను అనుసరించవల్సి వుంటుంది. ఈ విషయాన్ని నొక్కి చెబుతూ, "పిల్డ్ ఇన్ స్టిట్యూట్" నేలను సారవంతంగా వుంచటానికి ఒక అంశమును విధించింది. ఇది ఇజ్రాయిల్‌లో నేలతో నిమిత్తం లేకుండా సేద్యంచేయుటం ఎలాగో పరిశోధన సల్పటానికి ప్రోత్సాహం యిస్తున్నది.

బైబిలు ఈవిధంగా చెబుతున్నది:— "ఆరు సంవత్సరాలు నీ నేలలో విత్తనాలు చల్లి పంట పండించుకుని అనుభవించు. దాని ఏడవ సంవత్సరం నేలను విశ్రాంతి తీసుకో నివ్వు. దానిని అలాగే వదిలేసివుంచు."

ప్రాచీనకాలంలో ఎరువులువేసి భూమిని తిరిగి సారవంతం చేస్తున్నారు. కాని అంతకుముందు భూమిని కొన్నాళ్ళపాటు సాగు చేయకుండా వదిలివేసేవారు. ప్రపంచమంతటా ఇదే పద్ధతిని అనుసరిస్తుండేవారు. ఇప్పుడు ఎరువుల సహాయంతో విడువకుండా సాగు చేయవచ్చును.

కాని ఇజ్రాయిల్‌లోని సనాతనులైన యూదులు బైబిలులోని ఈ ఆదేశాన్ని ఇంకా అనుసరిస్తున్నారు. యూదులు సంఖ్యలో తక్కువమందే అయినా రాజకీయంగా వారు ప్రబలమైన శక్తిగా వున్నారు. వారి శక్తి వారి సంఖ్యను అధిగమించింది. యావత్తు దేశానికి వారు నైతికవాణిగా నిలబడివున్నారు. భూమిని సాగు చేయకుండా వదిలిపెట్టి వుంచటం ఆచరణయోగ్యంకాని విషయం అనేది స్పష్టంగానే కనబడుతున్నది. ఐనప్పటికీ ఏడవ సంవత్సరంలో — 1966 వీటిలో ఒకటి. నేలను సాగు చేయకుండా విడిచిపెట్టాలని యూదులు తీవ్రమైన వత్తిడిని తెస్తూ వుంటారు.

సనాతనులైన యూదులు ఏడవ సంవత్సరంలో తమగడ్డపై పండిన ఫలాలు, కూరగాయలను తినరు. ఎంత ఖరీదైనాసరే, విలువైన విదేశీద్రవ్యాన్ని వెచ్చించి విదేశాలనుండి దిగుమతి చేసుకున్నవాటిని వారు తింటారు.

నేలతో నిమిత్తం లేకుండా నీటిలో సేద్యంచేసే 'హైడ్రోపోనిక్' పద్ధతిద్వారా నీటిమళ్లలో పండించే పంటు కూరగాయలను తినటానికి యూదులకు అభ్యంతరంలేదు. ఎందుకంటే వీటిని నేలలో పండించటం లేదు. ఆకారణంగా వీటిని తింటే బైబిల్‌లో ఆజ్ఞను ఉల్లంఘించినట్టుకాదు.

ఇటువంటి మతాచారాలు, కఠోరసత్యాలు చేరి శాస్త్రపరిశోధనకు ప్రోత్సాహాన్ని యిస్తున్నాయి. ఇజ్రాయిల్ ఎదుర్కొంటున్న కఠోర సత్యాలు ఏమిటంటే అక్కడ సాగుకు పనికి వచ్చే నేల బహుపరిమితంగా వున్నది. ఈ దేశంలో అధికభాగం ఎడారి ప్రాంతమే. తాజా నీటి సరఫరాకూడా చాలాతక్కువగా వున్నది. ఇజ్రాయిల్‌లో ఈజలాధారాలలో దాదాపు 85 శాతం పూర్తిగా వినియోగింపబడు తున్నట్టు ఇప్పుడు అంచనా వేశారు.

ఇది యిలావుండగా లభ్యమయ్యే నీరు చాలా వుప్పగా వుంటుంది. ఉప్పుఎక్కువగా వుండటం వల్ల ఒక్కొక్కసారి నీటినుండి కొన్ని లక్షణాలను తొలగించకుండా సేద్యం చేయుటానికి వీలుపడదు. ఇలా లవణాలను తొలగించాలంటే చాలా ఖర్చు అవుతుంది. వసతిలేని పనికి నేలలు, నీరు పరిమితి మైన నాసిరకపు నీటిసరఫరా—ఈసమస్యలు ప్రపంచంలోని ఎడారి ప్రాంతాలన్నిటికీ వున్నవే.

ఇజ్రాయిలీ 'హైడ్రోపోనిక్' పరిశోధన నెగెవ్ ఎడారిలో నిర్వహింపబడుతున్నది. కూరగాయలు, పండ్లు, పుష్పాల తోటలను పండించటానికి వుప్పునీటిని బలవర్ధక ద్రవంగా వుపయోగించి తాజాపోషణనుపరించటం కోవటం ఈపరిశోధనలోని లక్ష్యం. దీని మూలంగా బంజరు భూమిని నీటిమళ్లకు ఆధారంగా నిలబడే 'బల్లలు' గా మార్చవచ్చును. అంతేకాకుండా ఎడారి ప్రాంతంలో వుండే సూర్యరశ్మిని దీర్ఘకాలం వుండే ఎండాకాలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చును. హైడ్రోపోనిక్ వుండే మండలం తాలూకు పరిశోధనకు సంబంధించిన నెగెవ్ సంస్థ ఈ పరిశోధనను సాగిస్తున్నది.

ఇంకా ఎంతో పరిశోధన జరగాల్సివున్నది కానిఇప్పటికి అనేక సంవత్సరాలనుండి ఇజ్రాయిలీలు తమ ప్రయోగాత్మక 'హైడ్రోపోనిక్' క్షేత్రాలలో పండించిన వాటిని అమ్ముతున్నారు.

ఇజ్రాయిలీ పరిశోధనను విశ్వవ్యాప్తంగా వర్తింప చేయగల అవకాశం వున్నట్టు ఇది సూచిస్తున్నది. ఈపద్ధతి ద్వారా ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, ఆఫ్రికా మధ్య ప్రాచ్యంలోని ఇతర దేశాలువిస్తారమైన ఎడారి ప్రాంతాలు, అపార కొంతవున్న పర్వదేశాలు ప్రయోజనాన్ని పొందుతాయి.

బావులు లేక నీటిబుగ్గలనుండి తోడి తీసే వుప్పునీటిలోని పదార్థాల పాళ్ళు, ప్రపంచమంతటాఖరీదైన పంటలనుపండించటానికి హైడ్రోపోనిక్ సేద్యంతో వుపయోగించే బలవర్ధకమైన ప్రావాణికద్రవాలలోని ఈ పదార్థాలవాళ్ళు ఒకేవిధంగా వుంటాయి. తాజా రసాయనిక పదార్థాలను చేర్చితేచాలు, దీని ఒకప్రత్యేక పంటకు తగినదిగా తయారు చేయవచ్చును. ఒక్కొక్కరకం మొక్కకు ఒక్కొక్కటి బలాన్ని యిస్తుంది.

ప్రామాణికం చేయబడిన బలవర్ధకమైన ద్రవాలను వుపయోగించినప్పటికన్నా వుప్పునీటిని వుపయోగించినప్పుడు టొమాటోలు, దోసకాయలు, పుష్పాలు మున్నగునవి తక్కువ ఫలసాయాన్ని యిస్తాయని ఇజ్రాయిలీ పరిశోధనవల్ల తేలింది. కాని వుప్పునీటిని బలవర్ధకం చెయ్యటానికయ్యే ఖర్చు తక్కువ గనుక మొత్తంగా లోటురాకుండా వుంటుంది. హైడ్రోపోనిక్ సేద్యంద్వారా కొన్నిప్రాంతాలలో ఏకాదినోడుగనూ పంటలు పండించవచ్చును. శీతాకాలంలో ఈ పంటలకమంది ధరలు పలుకుతాయి.

ఇందులో ఒక ప్రత్యేకమైన ముఖ్యాంశం వున్నదని నెగెవ్ సంస్థ శాస్త్రజ్ఞులమండలి అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆర్. బోడెన్‌హైమర్. నేలకు పెట్టుబడి పెట్టడం తక్కువ ఖర్చుతో ఈవిధం వుపయోగించు బడుతున్నదని ఆయన అన్నారు.

నీటిలో సేద్యంచేసే ఈపద్ధతిలో ఇంకా అనేక ఇతర ప్రయోజనాలు వున్నాయని ఇజ్రాయిలీ శాస్త్రజ్ఞులుచెప్తున్నారు. దీనిలో శీతాకాలంలో పంటలు పండించటానికిఎడారి భూములను వుపయోగించే అవకాశంవున్నది. అదీగాక ఈపద్ధతి కొంతప్రాంతాలకుఅను వైనది.

ఉష్ణప్రదేశాలు కాని చోట్ల ఎడారులలో అనగా నెగెవ్‌వంటి ఎడారులలో శీతాకాలంలో ఉష్ణోగ్రత సీరు గడ్డకట్టుకునే పాయింటుకు అంతకన్నా దిగువకు పడిపోతుంది. కాని అలాకాదు ప్రకృతిసిద్ధమైన వుష్ణ సోషంగా ఏర్పడి వున్నది. ఇది నెగెవ్‌కు తూర్పు సరిహద్దుగా వున్నది. ఉత్తరంలో ఐలాట్‌నుండి రెళిస్ ప్రాంతంలోని ఇజ్రాయిల్ దక్షిణ కొసన వున్న ఐలట్‌వరకు విస్తరించుకొని వున్నది. ఇక్కడ శీతాకాలంలో కనిష్ట ఉష్ణోగ్రత 50 డిగ్రీల ఫారెన్‌హీట్‌మొదలుకుని 54 డిగ్రీల ఫారెన్‌హీట్ వరకు (10 డిగ్రీల సెంటిగ్రేడు12 డిగ్రీల సెంటిగ్రేడు) వుంటుంది.

1955 నుండి ఈసహజ వుష్ణసోషంలో ప్రయోగాత్మకంగా భారీ స్థాయిలో హైడ్రోపోనిక్ సేద్యాన్ని సాగిస్తున్నారు. ఈపద్ధతిని వుపయోగించక పోతే ఈస్థలం సేద్యానికి ఎందుకూ పనికిరాదు. ఈపద్ధతిని వుపయోగించి పండించిన పంటలను విక్రయించడంకూడా జరిగింది.

సహజమైన వుష్ణసోషాలుగా లేనిచోట్ల కూడా ఎడారులలో శీతాకాలంలో పంటలు పండించవచ్చునని డాక్టర్‌బోడ్స్ సూచించారు. లోనుండి పైకి కప్పించే పల్చని ప్లాస్టిక్ రేకులను వేసి చౌకలో వుష్ణసోషాలవంటివి నిర్మించవచ్చునని ఆయన చెప్పారు.

ఉప్పునీటితో హైడ్రోపోనిక్ సేద్యాన్ని చేయటంలో ఎన్నో ప్రయోజనాలు వున్నప్పటికీ దీనికి ఇంకా ఖర్చు ఎక్కువగా ఉంటున్నది. నీటిమళ్ళు నీటిని నిలువచేసే జలాశయాల కొరకు, గొట్టాలు మున్నగు వాటికి ఎంత పెట్టుబడిని పెట్టాల్సి వున్నది. ఇదే ఇందు లోని ముఖ్యమైన లోపం.

సున్నంగా వుండే నీటిమళ్లను నేలనుండి తీసివేసి వాటికి ఏదిరోపటికి చౌరబడతేనటు వంటి వస్తువులతో పూత పూయవచ్చును. ఈవిధంగా చేస్తే నీరు కారిపోవటం వుండదు. పూత పూయటానికి కాంక్రీటుచాలా పనికొస్తుంది. కాని ఇది ఖరీదైనది. అందువల్ల ఇజ్రాయిలీలు సిమెంటు పూసిన మన్ను, ఒకరకం ఇంక్, ప్లాస్టిక్‌రేకులు, అల్యూమినియం రేకులవంటి చవుకలో దొరికే వస్తువులను పరిశీలిస్తున్నారు.

ఉప్పునీటితో హైడ్రోపోనిక్ సేద్యం చేసేపద్ధతిని పూర్తిస్థాయిలో ఉపయోగించే లోగా అనేక సాంకేతిక సమస్యలను పరిష్కరించాల్సివున్నది. కాని ఇప్పటికే ఇజ్రాయిలీ పరిశోధన తెచ్చిపెట్టిన ఫలితాలు సూర్యరశ్మి పుష్కలంగా, నీరు లేకుండా వుండే ఎడారి బంజరు భూములను కృత్రిమమైన వ్యవసాయ క్షేత్రాలుగా తయారుచేసి ఆహారాన్ని పండించి ప్రపంచ ప్రజల అవసరాలను తీర్చటానికి సాయపడవచ్చునని భావికాలానికి సంబంధించిన కలలు వెక్కువెదరకుండా సాగిపోనిస్తున్నాయి.

శ్రీ బ్రూనో ఫ్రైడ్‌మన్

వారఫలాలు

1966 అక్టోబరు 16 వ తేదీ మొదలు అక్టోబరు 22 తేదీ వరకు

గ్రహస్థితి

బుధుడు 17 మధ్యాహ్నంనుండి శని 22 నుండి శుక్రుడూ (తుల), కుజుడు (సింహం) గురుడు (కర్కాటకం) వక్రశని (మీనం) రాహువు (మేషం), చంద్రుడు చంద్రుడు (తుల, వృశ్చిక, ధనుస్సు, మకరాల్లో.)

గ్రహరాశ్యంతర యోగములు

17 గురు కుజ (ద్విర్ద్వాదశం) శుక్ర—రాహు (షడష్టకం) 18—రవి, శని (షడష్టకం) బుధ రాహు (ప్రతియుతి) 21 బుధ నెప్ట్యూన్ (యుతి) గురు నల్లద (ప్రతియుతి) 22—శని (షడష్టకం.)

వాతావరణము

అక్టోబరు 25 నుండి ఆశ్వజాలితము వరకు దక్షిణదేశమున (మద్రాసునుండి పశ్చిమ తీరమునకు) దక్షిణ సముద్రమున వాయుగుండములు పడి తుపాను వీచును.

ఈవారంలో వ్యాపారభవిష్యం

అన్ని వ్యాపారములు అస్థిరముగానుండి ఇసుసై పై ధరలు పెరుగుచుండును. సరకునిలువకు మంచి సమయం.

మీలగ్న (రాశి) ఫలం

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం.)

ఈవారంలో గ్రహస్థితి అనుకూలంగాలేదు. మీకు గ్రహస్థితి కొంత రక్షణ యిస్తుంది. పురోభివృద్ధిని గురించి చక్కని పథకాలు వేస్తారు. కార్యరూపంలో ఉంచడంలో పొరబాట్లు ఎక్కువగా ఉంటవి. ఫలితం ఆశాభంగం కలిగిస్తుంది. "తానొకటి దలచిన దైవము మరొకటిచేసే" నన్నట్లు జరుగుతుంది. ప్రస్తుతం సాహసంతో కూడిన ఏ ప్రయత్నమూ పనికిరాదు. ప్రయత్నాలూ, పెట్టుబడులూ లాభించవు. ఆరోగ్యం బాగా వుండదు. వారాంతంలో పరిస్థితులు ప్రోత్సాహకంగా ఉంటవి.

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు.)

ఈవారంలో శని బుధులూ 17 నుండి రవి 21 వరకు శుక్రుడూ అనుకూలురు. మీకు గ్రహస్థితి జాగ్రత్తను సూచిస్తుంది. మిత్రులవల్ల ఆశాభంగం కలిగే సూచనలున్నవి. వ్యవహార తొందరలు తగ్గును. సంఘ గౌరవము హెచ్చును. కుటుంబంలో విశ్రాంతి తొందర హెచ్చును. సత్కాలక్షేపము కలుగును. ఉద్యోగవృత్తులు మామూలుగా జరుగును. శుభ కార్యప్రయత్నములు వెనుకబడును. వారాంతంనుండి పరిస్థితులు ఎక్కువ ప్రోత్సాహకరముగా ఉండును. 18సాయంత్రంవరకు చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

మిథునం :

(మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1 2 3 పాదాలు)

ఈవారంలో కుజ—గురు—శుక్రులు అనుకూలురు. ఈరాశి ఆర్ద్రవారి స్థితి ఎక్కువ ప్రోత్సాహంత కూడివుంటుంది. అవుద్యోగ అభివృద్ధి ప్రయత్నములు ప్రోత్సాహకరంగావుండును. ధనాదాయము పెరుగును. రాజకీయ కార్యములందు చొరవ కలుగును. ఉద్యోగవృత్తులు సహోదరుల అభివృద్ధిని గురించిన వార్తలు వింటారు. వ్యవహారంలో విజయము కలుగును. ఈ రాశి రైతులకు శుభయోగం ఎక్కువ, 16 కార్యసిద్ధి. 17, 18 మిత్రులతో ఆనందం.

కర్కాటకం :

(పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో బుధ—శుక్రులూ 16 వరకు రవి అనుకూలురు. ద్వితీయరాశిలో కుజ సంబంధం మిత్రులతో తీవ్రమైన వాదోపవాదములకు దారితీయును. వైరములు సాధించ వలెనను పట్టుదల పెరుగును. చిరాకు కోపము ఎక్కువగా ఉండును. ఉద్యోగము సంతృప్తికరంగా నడుపడు. ఈ రాశి విద్యార్థులు చదువులలో శ్రద్ధ చూపుతారు. ప్రయాణాలోచనలు చేస్తారు. పుష్యమి ఆశ్లేషలవారికి శుభస్థితి ఎక్కువ. కొద్దిశ్రమవల్ల కార్యములు సానుకూలమగును. 19, 20, 21, 22 లో చేయు ప్రయత్నాలు నెరవేరును.

సింహం :

మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం.

ఈవారంలో శుక్రుడూ 17 నుండి రవి అనుకూలురు. ఈరాశి మఖ, పుబ్బవారి స్థితి మేలుగా ఉంటుంది, చేసే ప్రయత్నాలలో స్వల్ప ఫలితమే ఉంటుంది. ఆరోగ్యం సరిగా ఉంటుంది. ప్రయాణాలు అనుకూలించును. పెట్టుబడులు లాభించవు. సంఘమున నూతన పరిచయాలు చేరుదురు. ఖర్చులు విపరీతంగా పెరుగును. పెరుగుతాయి తగ్గును. కుటుంబంలో బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువగా ఉండును. ఈ రాశి విద్యార్థులు చదువులలో శ్రద్ధ చూపుతారు. 21, 22 తేదీలలో చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు).

ఈవారంలో గురు—శుక్రులు అనుకూలురు. మీకు గ్రహస్థితి ఎక్కువ అనుకూలంగాలేదు. కాని ఇరువురి శుభగ్రహములస్థితి వల్లనోపాలనుసరించును.క్షణికఆగ్రహమునకు లోనవుతారు. కాని వెంటనే పొందుదురు. ఆదాయమునకు లోటుండదు. ఉద్యోగవృత్తులు మామూలుగా జరుగును. మిత్రులకు సహాయపడెదరు. ప్రయాణములూ పెట్టుబడులూ లాభించవు. ఆధ్యాత్మిక విషయంలో శ్రద్ధ చూపుతారు. సంతానంవల్ల ఆనందం కలుగును. 17, 18 తేదీలలో చేయు ప్రయత్నా[illegible]

ములు అనుకూలించును.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో కుజ— శుక్ర శనులు అనుకూలురు. మీకు గ్రహస్థితి శుభ వీక్షణ ఫలితాలను తగ్గించును. పలుకుబడి పెరుగును. క్రొత్త ప్రయత్నములలో చొరవ ఎక్కువగును. వృత్తిలో ఎక్కువ శ్రద్ధ చూపుదురు. వ్యవహారాలూ—రంజకయూలలో ప్రవేశమూ, అనుకూలతా కలుగును. వివాహాది శుభకార్యములు కలిసివచ్చును. కాని ఆరోగ్యం తృప్తికరంగా వుండదు. పలువురు శిరోబాధ, వాత, పైత్యబాధలూ పలువూరు కలుగును. 19, 20 తేదీలలో చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

వృశ్చికం :

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో కుజ—గురు—శని కులు అనుకూలురు. మీకు గ్రహస్థితి కూడా యీవారంలో శుభాధిక్యతను సూచిస్తుంది. వ్యవహారానుకూలత కలుగును. ఆస్తి అభివృద్ధి ప్రయత్నాలు నెరవేరును. సత్కార్యరూపంలో ఖర్చు విపరీతంగా చేయుదురు. పతి ప్రయత్నంలోనూ చొరవ, సాహసమూ— పట్టుదల విశేషముగా అగుపడును. మీ తుదొకడు అవదలో వున్నట్లు వింటారు. వృత్తిలో అపవాదు నెదుర్కొనవలసివుంటుంది. సామదాయకంగా శుభయోగ సమయం అని చెప్పవచ్చు. వారాంతంలో ప్రయత్నించి సాధించలేనిదేమీ వుండదు.

ధనుస్సు :

(మూల,పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో రవి, బుధులూ 22 నుండి శుక్రుడూ అనుకూలురు. గ్రహస్థితి శుభాధిక్యతను సూచిస్తుంది. ఉద్యోగవృత్తులలో శ్రద్ధ ఎక్కువగా ఉండును. అధికారము ఆదరాభిమానములూ పెరుగును. రాజకీయాలలో పలుకుబడి హెచ్చును. వ్యవహారతగాదాలు నిశ్చయంగా వుండును. వ్యాపారం—పెట్టుబడులూ లాభించును. కుటుంబంలో వృద్ధుల ఆరోగ్యం సరిగా వుండదు. ఉపన్యాసకులకు—శనికి జపదానములు చేయుట వల్ల శుభఫలితమే జరిగితీరును. ఈరాశి రైతులకు శుభయోగం ఎక్కువ. 19, 20 తేదీలలోచేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో బుధ, గురు, శనులూ 1 నుండి రవి 21 వరకు శుక్రుడూ అనుకూలురు. మీకు గ్రహస్థితి అనుకూలతతక్కువ అందువల్ల అంచనా వేసిన శుభఫలితం మూడింట రెండువంతులు మాత్రమే చేకూరును. వ్యాపారవృత్తులు మామూలుగా జరిగేవి. స్పెక్యులేషన్—పెట్టుబడులూ అనుకూలించే సమయం. సాహసం, చొరవ చూపు కొంటే ఫలితం ఎక్కువగా నుండును. విద్యార్థులు చదువులలో శ్రద్ధ చూపుతారు. కంపెనీ మంటలుగా వుండుట—ఉష్ణాతిశయంవల్ల నివరములూ కలిగే సూచనలున్నవి. 16, 17 18, 21, 22 లలో చేయు ప్రయత్నములు లాభించును.

కుంభం

(ధనిష్ఠ, 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో శుక్రుడు [illegible] లేదు. మీకు గ్రహస్థితి [illegible] ఎక్కువ. మంచి [illegible] తప్పటయినా, ఇతరుల వ్యవహారాలలో [illegible] చూపు [illegible] కలిసి [illegible] అధ్యాత్మిక ప్రయత్నాలకు [illegible] రాలు ఎక్కు[illegible]. [illegible] శుభకార్యాలు కొంత కలిసివచ్చును. వ్యవహారాలలో ప్రవేశం [illegible] కలుగుతుంది. వారాంతంలో [illegible] త్నాలలోనూ అత్యంత [illegible].

మీనం

(పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర రేవతి)

ఈవారంలో కుజ, గురు, బుధులూ 22 నుండి శుక్రుడు అనుకూలురు. మీకు గ్రహస్థితి శుభయోగాన్ని సూచిస్తుంది. రాశ్యాధిపతి శుభ వీక్షణం [illegible]. శుభాధిపతి మిత్రశుభ యోగఫలం యీవారంలో జరుగుతుంది. ఉద్యోగ వృత్తులలో అధికారుల ఆదరాభిమానాలు ఏర్పడును. వైజ్ఞానాభివృద్ధికి విద్యాభివృద్ధికి చేయుకృషి ఫలించును. వ్యవహార తొందరలు తగ్గును. కుటుంబమున అసంతృప్తికరమైన వాగ్వాదములు పెరిగే సూచనలున్నవి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. ఉ. భాద్ర—రేవతి వారికి శుభయోగం ఎక్కువ. వారాంతంలో ప్రయత్నించి సాధించలేనిదేమీవుండదు.

ఆశ్వయుజ ప్రథమచంద్రదర్శనం

16 వ తేదీ ఉత్తర శృంగోన్నతిగల ప్రథమ చంద్రదర్శనం మహోన్నతిని సూచిస్తుంది.

ఆఫ్రికాదేశాలకు సోవియట్ ఆర్థికసహాయ విధానాలు

ఆసియాతో సోవియట్ యూనియన్ ఐక్యం తక్కువేనని పైపరిశీలక పరిస్థితులు నిరూపిస్తున్నవి. కాని, ఆఫ్రికాలోమాత్రం సోవియట్ ఆసక్తి తక్కువ తీవ్రమైనదేమీ కాదు. 1964 డిసెంబరుతో పరిసమాప్తమైన దశాబ్దంలో సోవియట్ యూనియన్ ఇతర దేశాలకు చేసిన ఆర్థిక సహాయం 415 కోట్ల 30 లక్షల డాలర్లలో సుమారు పదోవంతు 75 కోట్ల డాలర్ల మొత్తం ఆఫ్రికాదేశాలకు అందింది.

అల్జీరియా, ఇథియోపియా, ఘనా, గినీ ఎక్కువ సహాయం పొందాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో ఘనాలో జరిగిన సైనిక విప్లవం కారణంగా ఘనాకు సోవియట్ విస్తరణ తగ్గవచ్చునని భావించబడిందిగాని, మొత్తం ఆఫ్రికాకుచేసే ఆర్థికసహాయంలో లోపం వుండదని అభిజ్ఞులు అంటున్నారు.

కాని, ఆఫ్రికావట్ల సోవియట్ వైఖరి నిర్మాత్రం ఇంకా తాత్కాలికమైనదే. దీనికి కారణాలలో ఒకటి ఆఫ్రికాలో రాజకీయంగా సుస్థిరత లేకపోవడమే. మరొక ముఖ్యమైన కారణం ఆఫ్రికా ఆర్థిక సంస్థల విషయంలోను, ఆర్థిక యంత్రాంగం విషయంలోను ఇతర ప్రాంతాలకన్నా వెనుకబడివుండడం. ఆఫ్రికాదేశాలు చాలవరకు, పరిశ్రమీకరణకు, పెద్ద ఉక్కు కర్మాగారాలు, ఇతర యంత్రాగారాలు నెలకొల్పడానికి సోవియట్‌యూనియన్ చేస్తున్న పెద్ద ఆర్థిక సహాయంవల్ల ప్రయోజనం పొందలేకపోతున్నాయి.

ఆఫ్రికా దేశాలు చాలవరకు వ్యవసాయ పంటల అభివృద్ధికి, సాంకేతిక కర్మాగారాల అభివృద్ధికి పాటుపడుతున్నాయి. పరిశ్రమ అభివృద్ధిని అవి గౌణంగా భావిస్తున్నాయి. పరిశ్రమాభివృద్ధి జరుపుటానికి ఎంతగానో నిర్ణయాలు చేసిన దేశాలుగూడా చాల తక్కువ. ప్రమాణంతో పరిశ్రమాభివృద్ధి జరుపుతున్నాయి. చాల దేశాల ద్రవ్యధారాలు పాశ్చాత్య దేశాల సంస్థలకు గనుల లేవాకం మొదలయిన విషయాలలో కట్టుబడిపోయివుండడంవల్ల ఖనిజాలను చక్కబరిచే యంత్రాలను నెలకొల్పడానికి కూడా సోవియట్‌యూనియన్‌కు అవకాశంలేకపోతున్నది.

శిక్షణ కొనుగోలు వస్తువులు

అందువల్ల ఆఫ్రికా దేశాలకు సోవియట్ యూనియన్‌చేసే ఆర్థిక సహాయంలో ఎక్కువ భాగం ఆరోగ్యం విద్యా వ్యాప్తి, వ్యాయామ క్రీడలఆస్పత్రుల నిర్మాణం—డాక్టర్లను ఉపాధ్యాయులను శిక్షణ శిక్షణాలయాల నిర్మాణం స్టేడియం నిర్మాణం మొదలయిన వాటికి వినియోగింపబడుతున్నది. సోవియట్ యూనియన్ వ్యవసాయ యంత్రాలుగూడా ఎక్కువగానే ఆఫ్రికాకు సరఫరా చేస్తున్నది. పెక్కు చిన్నదేశాలకు సిగరెట్లు మొదలైన కొనుగోలు వస్తువులను తయారుచేసే యంత్రాలను కూడా సరఫరా చేస్తున్నది.

కాని ఇటీవల సోవియట్ యూనియన్ ఆఫ్రికాలో మరింత గట్టిగా పరిశ్రమలను పెట్టుబడిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నది. ఈ ప్రయత్నంలో సోవియట్ యూనియన్ టాంజనియావంటి తక్కువ సోషలిస్టు దేశాలకుకూడా సహాయం చేస్తున్నది. దీనినిబట్టి అస్థిరకాల దేశాలకూ సహాయం చేయడమనేది సోవియట్ యూనియన్ సాధారణ విధానమయినట్టు తోస్తుంది. విశ్వాసపాత్రంగాని మిత్రదేశాలకు సహాయం చేయడంవల్ల ప్రయోజనం మేమిటని కమ్యూనిస్టు తదితర విమర్శకులకు సోవియట్ యూనియన్ "ఆఫ్రికాలోని అభ్యుదయపక్షాలకు ఈ సహాయం బలపరుస్తుంది. సోషలిస్టు విధానాలతో వ్యాపించే నిరాధారమైన అతుకయోక్తులను ప్రతిఘటిస్తుంది." అని సమాధానం చెబుతున్నది.

ఆఫ్రికాలో ముఖ్యమైన చెప్పుకోదగినకమ్యూనిస్టుపార్టీలు వివిధ ఆర్థిక రాజకీయ ప్రయోజనాలుగల ఒక పక్షితోనో సైన్యం ద్వారానో పరిపాలనంతా జరిగే దేశాలపైన పెద్దుకునేమీ సోవియట్ యూనియన్ సహాయపద్ధతి అనివార్యం కావచ్చు. కాని ఇకమీద సోవియట్ యూనియన్‌తోపాటు కమ్యూనిస్టుచైనాతోవుండే ఆఫ్రికాలోని సోషలిస్టు దేశాలకు ఆర్థిక సహాయం చేయడంలో తన విధానాలను కేంద్రీకరించవచ్చు. సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ ఇటీవల సుప్రీం సోవియట్‌లో సోషలిస్టు మార్గంవైపు పురోగమిస్తున్న దేశాల విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపబడుతుందన్నారు.

రాజకీయ, విద్యాసమస్యలు


సోవియట్ యూనియన్ కొన్ని మనస్సుక వచ్చిన రాజకీయ సంఘటనలను ఎదుర్కోవలసివచ్చింది. ఘనా నైజీరియా తదితర ఆఫ్రికా దేశాలలో ఇటీవల కలిగినమార్పులు పాశ్చాత్య దేశాలకు చాలవరకు అనుకూలమైన సైనిక ప్రభుత్వాలకు అవకాశమిచ్చాయి. "తగిన మధ్యతరగతి లేనప్పుడు ఆ పరిస్థితిలో సైన్యాన్ని ముఖ్యమైన పరిగణనీయమయిన వర్గంగా గుర్తించాలని ఇటీవల ఇద్దరు సోవియట్ నిపుణులు "ప్రావ్దా" పత్రికలో వ్రాసిన వ్యాసంలో తెలిపారు. ఆఫ్రికాలోని అభ్యుదయ శక్తులకు చెందిన పరిపాలకులు సైన్యాన్ని బాగా అదుపులో పెట్టుకోడం అవసరమని దానివల్ల తర్వాత సైన్యం అధికారం ఆక్రమించుకొనే ప్రమాదాలను నివారించడం సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు.

సోవియట్ యూనియన్‌కు మరొక చిక్కు కూడా ఏర్పడింది. ఆఫ్రికా దేశాల పరిస్థితిని గురించిన అధ్యయనం ఇటీవలే పెద్దఎత్తున సోవియట్ యూనియన్‌లో ఆరంభమయింది. అందువల్ల ఆఫ్రికా దేశాలతో సోవియట్ యూనియన్‌కు స్థిరమైన పాత సంబంధాలు లేవు. అందువల్ల చిక్కులు ఏర్పడి తోగడ అది కొన్ని ఆఫ్రికా దేశాలకు చేసిన సహాయం వ్యర్థమైపోయింది.

మరొక కొత్త పరిణామమేమిటంటే పశ్చిమ దేశాలతో వ్యాపారాభివృద్ధికి సోవియట్ యూనియన్ సంసిద్ధత. సోవియట్ యూనియన్ విశాలమైన అభివృద్ధి పొందుతున్న పరిశ్రమాభివృద్ధి గల దేశం గనుక, స్వయం సాధ్యమయిన వంటి వస్తువులను ఆఫ్రికా నుంచి ఏరాళంగాకొనవచ్చు. దీనివల్ల ఆర్థిక విషయాల అవగాహనకు అవసరమైన సంబంధాలు ఏర్పడుతాయి. తత్ఫలితంగా సహాయ కార్యక్రమం విస్తరించడానికి కూడా అవకాశం కలుగుతుంది.

ఆఫ్రికాతో పాశ్చాత్యదేశాల ప్రాబల్యం వున్న సంగతి సోవియట్ యూనియన్‌కు బాగా తెలుసు. అది తగ్గడం సోవియట్ యూనియన్ ఆర్థిక సహాయ విధానం తదితర విధానాల ఉద్దేశంపై ఆధారపడివుంటుంది. మరొక విషయం ఆఫ్రికాదేశాలలో చైనా ఎత్తులను ఎదుర్కోవడం అవసరం. కాని ఇటీవల జరిగిన సంఘటనలనుబట్టి ఆఫ్రికా దేశాలలో చైనా పలుకుబడి గోరంతలు కొండంతలుగా ప్రచారం చేయబడిందని తేలింది. అందువల్ల రష్యావారు తమ ఆఫ్రికా విధానాన్నిగురించి అంతగా ఆందోళన చెందడంలేదు.

(ఫోరం వరల్డ్ ఫీచర్స్)



నూతన పద్ధతులతో సమృద్ధిగా మాల్టా నారింజవళ్ళు (ఎఫ్.ఐ. యు.)

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrish[illegible] at The Andhra Patrika Press, Gandhinagar, Vijayawada. Editor: S. Sambhu Pras[illegible]
Phone : 2660 & 2667